Sri Chaitanya
NEET-LONG TERM
VAIDYAH
2026
ADMISSIONS OPEN


www.prajapaksham.in
PRAJAPAKSHAM

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

Sri Chaitanya
NEET-LONG TERM
VAIDYAH
2026
ADMISSIONS OPEN

సంపుటి 08, సంచిక: 195 | ఆదివారం | 15 -06-2025 | మహబూబ్‌నగర్ | Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00

NEET 2025 Results

40 Years of Excellence 1986-2025

Infinity Learn

# పిల్లలు డాక్టర్ కావాలని ఎన్నో త్యాగాలు చేసి... అలుపెరుగని శ్రమ చేసిన తల్లిదండ్రులకు తమ పిల్లలకు దేశం గర్వించే ర్యాంకులను అందించిన హైదరాబాద్ శ్రీచైతన్య



Smt. Sushma
Academic Director

## ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 1000 లోపు 98 ర్యాంకులు

| RANK | Name | APPL. NO. |
|---|---|---|
| 108 | R BRAHMANI | 250410053079 |
| 116 | KANDREGULA NITHI | 250411110941 |
| 129 | B V ABHINAY CHOWDARY | 250410061099 |
| 132 | UTKARSH JHA | 250410441511* |
| 133 | S KAMMUGARI MD SOHAEL | 250410233201 |
| 158 | DIVYA | 250410401431 |
| 170 | TANMAY TEJUS | 250411343969* |
| 192 | NAGA MANASVINI SIVA | 250410556842 |
| 206 | PRATEEK SINGH | 250410166703* |
| 208 | ADIVISWAMY MATAM A | 250410017501 |
| 222 | PONTHALA TRIVIKRAM | 250410169349 |
| 225 | PANSHUL SINGH | 250410078657* |
| 228 | CHADA AKSHITH | 250410097993 |
| 233 | NIVEDITA GUPTA | 250410106793* |
| 238 | TATINENI SREENIDHI | 250411598023 |
| 249 | V VALLI DEVASENA | 250410014655 |
| 258 | R JAGANNIVASAM | 250410083597* |
| 265 | SABBANI LALITH VARENYA | 250410057971 |
| 286 | HEM HASITH NATTAVA | 250410009889 |
| 294 | NITESH R DIPALI | 250410268406 |
| 298 | SAUMYE GOYAL | 250410002220* |
| 308 | SHRUTI BOYANI | 250410269921 |
| 311 | YASHITA | 250410303113* |
| 336 | P RACHALA SHAINAND | 250410061602 |
| 341 | MOHAMMED YUSUF | 250410017595* |
| 345 | M VAISHNAVI | 250411403613 |
| 358 | DASARI JAHNAVI | 250410750810 |
| 363 | ANUJ GUPTA | 250410719335* |
| 388 | LALIT SAI KOSARAJU | 250410041557 |
| 401 | ANAS MUZAFFAR | 250410040852 |
| 403 | ASHUTOSH VERMA | 250411080554* |
| 430 | OM ANAND | 250410002649* |
| 432 | AYAN AADEEP | 250410016650* |
| 433 | PAGADPWAR HARSHIT | 250410177804 |
| 443 | RUCHI GOYAL | 250410071325 |
| 443 | GORANTLA SAI RITHVIK | 250410042963 |
| 444 | KRUTHIKA J | 250411497663 |
| 464 | UNNATI GARG | 250411402080 * |
| 469 | K AKHIRANAND REDDY | 250410050112 |
| 473 | JASWATH C S | 250410134137 |
| 510 | PRATYUSH PANDEY | 250410702013* |
| 516 | O AARUSH LAKSHMAN | 250410097734 |
| 519 | SURYANSH SINGH PATEL | 250410056570* |
| 551 | M CHANDAN ABHINAV SAI | 250410600042 |
| 553 | SIDDHARTH SASIKUMAR | 250410002036 |
| 565 | GURU SAI L V | 250410428332 |
| 583 | AGARWAL ANANYA | 250410044730* |
| 601 | NAVEEN JAYAVEL V | 250410202861 |
| 609 | DAVAN BABU | 250410128098 |
| 612 | HEMILA PATEL | 250410052230* |
| 617 | PRITHVI S | 250410169533 |
| 629 | SARTHAK S VALEKAR | 250410228418 |
| 643 | AVANTHIKA SUBASH | 250410442476 |
| 654 | SHAIK NIHAL PARVEZ | 250411053696 |
| 660 | HARISH GOUTHAM | 250410235806 |
| 672 | MARRAPU JAYADEEP | 250410050652 |
| 681 | SYEDA FARIYA ADEEN | 250410017889 |
| 682 | HARDIK KAPOOR | 250410007041 |
| 706 | NALLAM VAMSI KRISHNA | 250410077741 |
| 710 | KOSURI EEKSHITH VARMA | 250410620416 |
| 714 | CHENNAMARAJU PRAKHYA | 250410051947 |
| 718 | BEHARA SAI SAATVIKA | 250410081021 |
| 723 | MADHUMITA JOSHI | 250410112258 |
| 738 | TIRUMANI DEZINY | 250410243206 |
| 764 | NIDHEESH VINAY RAO | 250410058172 |
| 765 | ASHUTHOSH M | 250410079723 |
| 767 | BANDLAMUDI CHANAKYA | 250410579953 |
| 803 | NIHAL SAGAR VISHNU | 250410180924 |
| 817 | ZAHEDA AREEBA | 250410026151 |
| 830 | P RUDRA SRI GANESH | 250410282124 |
| 840 | M AKUL YADAV | 250410530843 |
| 857 | VEDANT PATIL | 250410014255* |
| 861 | KORADALA PRAGNA | 250410383865 |
| 871 | A TANUSHREE | 250410191374 |
| 875 | GIRADA LAKSHMI CHARAN | 250410455787 |
| 879 | CHETAN SAI V | 250410094970 |
| 903 | ATHARVA | 250410588881* |
| 933 | ADVIKA MULLAPUDI | 250410652496 |
| 935 | JAVVAJI RUPESH | 250410422563 |

VAIDYAH-26
NEET LONGTERM PROGRAM
Admissions Open

## WHILE OTHERS TEACH, WE TRANSFORM ASPIRANTS INTO TOPPERS

Sri Chaitanya's revolutionary **VAIDYAH Program** for NEET Long-Term aspirants has delivered unmatched success in NEET . With a focused curriculum, expert mentorship and rigorous training, 2 out of every 3 students have achieved their dream of entering top medical colleges!

- Personalized guidance by senior faculty
- Daily practice & intensive revision
- Stress-free, student-friendly learning environment
- Proven track record of top ranks and high selection ratio

Merit concessions based on NEET-2025 Marks in Telangana

| Marks range | Concession |
|---|---|
| >370 | 90% |
| 360 to 369 | 75% |
| 350 to 359 | 60% |
| 340 to 349 | 50% |
| 330 to 339 | 40% |
| 320 to 329 | 30% |
| 300 to 319 | 20% |

Note: above concessions are applicable upto 20th June 2025

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS

**HYDERABAD: DILSUKHNAGAR ZONE: BOYS RESIDENTIAL:** HERITAGE BUILDING A/C: **9177529351** | PANANIYA SEMI A/C: **8247845513** | **GIRLS RESIDENTIAL:** BANDLAGUDA A/C: **8247008202** | LB NAGAR SEMI A/C: **9177034563** | DSNR DAYS ZONAL: **9100114830** | **NARAYANAGUDA** NEW LTC CAMPUS: **9154137370** | **KUKATPALLY ZONE:** BOYS RESIDENTIAL: AGASTYA SRI BHAVAN-3 A/C: **9100984961** | AGASTYA SRI BHAVAN-2 SEMI A/C: **9949436457** | VYAS BHAVAN MALLAMPET: **9963964188** | GIRLS RESIDENTIAL: SAI SOUDHAM-2 A/C: **9177507382** | LAND MARK NON-A/C: **9701640765** | VIDHATHRI BHAVAN SEMI A/C: **8977002958**, **KPHB RAMAN BHAVAN: 9676990309** | **KUKATPALLY DAY SCHOLAR: 9177111845** | **MADINAGUDA: 9177016306** | **SR NAGAR:** AKSARA BHAVAN: **8099287694**

Sri Chaitanya Educational Committee INDIA

# శ్రీచైతన్య విద్యాసంస్థలు

Scan the QR code for Registration

Sri Chaitanya ACADEMY

India's Most Trusted
Result-Oriented Coaching Center!

ADMISSIONS OPEN
NEET & IIT-JEE
1 & 2 Years Courses



GUKESH DOMMARAJU
World Chess Champion

HYDERABAD: KUKATPALLY - **91778 67087** | KONDAPUR - **95151 11428** | SUCHITRA - **70931 27444** | TRIMULGHERRY - **91774 44837** | DILSUKHNAGAR - **91774 44326** | HIMAYATHNAGAR - **91774 44341** | AMEERPET - **95151 11054** | SHAIKPET - **91774 44350**

## Know Your Place Among Crores of Students

Want to Know Your level for National Success? Discover the Only Way to Find Out...

India's largest scholarship amount

Get UPTO 100% SCHOLARSHIP*

- NASA Trips
- Gadgets
- Cash Prizes

FOR GRADES 7-12
SCORE 2025
INDIA'S LARGEST SCHOLARSHIP EXAM

For students of classes 3 to 11 (CBSE & STATE)

శ్రీచైతన్య స్కూల్
టెక్నో కరిక్యులమ్
ఐఐటీ, మెడికల్, ఒలింపియాడ్ & ఇతర పోటీ పరీక్షలకు సాటిలేని ఎంపిక

Sri Chaitanya Educational Institutions | Infinity Learn

రిజిస్ట్రేషన్లు జరుగుచున్నవి

Scan the QR code for Registration

Exam Dates 》 28 సెప్టెంబర్ & 12 అక్టోబర్ 2025

SCHOOL: 040 7104 5045 | COLLEGE: 040-6606 0606 | SCORE: 1800 121 600 600 | INFINITY LEARN: www.infinitylearn.com/score



అమ్మ
రూ॥ 350/-
పేజీలు: 400
నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★


స్వతంత్రతను కోల్పోతున్న ఎన్నికల కమిషన్

పరీక్షకు సిద్ధమవుతున్న రేవంత్ సర్కార్

మధ్యప్రదేశ్‌లో ఎదురుకాల్పులు

లోపలి పేజీల్లో


సంపుటి 08, సంచిక: 195 | ఆదివారం | 15 -06-2025 | మహబూబ్‌నగర్ | Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00




‘నీట్’లో అర్హత సాధించిన

## 12.36 లక్షల మంది

- తెలంగాణ విద్యార్థి కాకర్ల జీవన్ సాయికుమార్‌కు 18వ ర్యాంక్
- ఎపి విద్యార్థి కార్తీక్‌రామ్‌కు 19వ ర్యాంక్
- ప్రథమ స్థానంలో రాజస్థాన్ విద్యార్థి మహేశ్ కుమార్

**న్యూఢిల్లీ :** లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న నీట్ (యుజి) ఫలితాలు వచ్చాయి. దేశవ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యుజి ఫలితాలను ఎన్‌టిఎ అధికారులు శనివారం విడుదల చేశారు. మే 4న జరిగిన నీట్ యుజి పరీక్ష ప్రాథమిక ‘కీ’ని ఇటీవల విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించిన అధికారులు.. తాజాగా ఫలితాలను ప్రకటించారు. రాజస్థాన్‌కు చెందిన మహేశ్ కుమార్ అగ్రస్థానంలో నిలవగా, మధ్యప్రదేశ్‌కు చెందిన ఉత్కర్ష్ అవధియా రెండవ ర్యాంకు సాధించారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) ప్రకటించింది. మహారాష్ట్రకు చెందిన కృషాంగ్ జోషి మూడవ, ఢిల్లీకి చెందిన మృణాల్ కిషోర్ ఝా నాల్గవ ర్యాంకు సాధించారు. మహిళలలో ఢిల్లీకి చెందిన అవికా అగర్వాల్ జాతీయ స్థాయిలో ఐదవ ర్యాంకును సాధించి అగ్రస్థానంలో నిలిచారు. ఈ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారు. తెలంగాణ నుంచి 41,584 మంది, ఆంధ్రప్రదేశ్ నుంచి 36,776 మంది నీట్‌లో అర్హత సాధించారు. తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్ సాయికుమార్ 18వ ర్యాంక్, షణ్ముఖ నిషాంత్ 37వ ర్యాంక్, మంగరి వరుణ్ 46వ ర్యాంక్, యంద్రపాటి షణ్ముఖ్ 48వ ర్యాంక్ సాధించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి దర్బా కార్తీక్‌రామ్‌కు 19వ ర్యాంక్, కొడవటి మోహిత్ శ్రీరామ్ 56వ ర్యాంక్ దక్కించుకున్నారు. 22.09 లక్షల మంది పరీక్షకు అర్హత సాధించగా, 12.36 లక్షల మందికి పైగా అభ్యర్థులు అర్హత సాధించారు. గత సంవత్సరం 13.15 లక్షల మంది అర్హత సాధించిన అభ్యర్థులతో పోలిస్తే ఈ సంఖ్య తగ్గింది. అయితే, గత సంవత్సరం పరీక్షకు హాజరైన వారి సంఖ్య తరువాయి 6లో

సినీ పరిశ్రమ అభివృద్ధికి

# ఏం కావాలో అడగండి



- ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుంది
- హాలీవుడ్, బాలీవుడ్‌ను హైదరాబాద్ గడ్డపైకి తేవాలి
- రాష్ట్ర ప్రభుత్వం కొంత కఠినంగా ఉన్నా అది అభివృద్ధిలో భాగమే
- తెలంగాణ రైజింగ్ – 2047లో సినీ పరిశ్రమకు చాప్టర్‌ను కేటాయిస్తాం
- తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డుల ప్రదానోత్సవంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటన







### గద్దర్ ఫౌండేషన్‌కు రూ.3 కోట్లు

ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆలోచనలు, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకుగానూ గద్దర్ ఫౌండేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసింది. ఫౌండేషన్‌కు అవసరమైన నిధులు కేటాయిస్తామని గతంలో జరిగిన గద్దర్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రజాపక్షం/హైదరాబాద్

హాలీవుడ్, బాలీవుడ్‌ను హైదరాబాద్ గడ్డమీదకు తీసుకురావాలని, రాష్ట్ర ప్రభుత్వం తరపున సినీ పరిశ్రమకు పూర్తి సహకారం, ప్రోత్సాహాన్ని కల్పిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సూచించారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, అందరూ కలిసికట్టుగా అభివృద్ధి పథంవైపు నడవాలని సినీ పరిశ్రమను సిఎం కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కొంత కఠినంగా కనిపిస్తున్నప్పటికీ, అది అభివృద్ధిలో భాగమేనని, సినీ పరిశ్రమను ఎంతో అభిమానంగా చూసుకుంటామని, తోడ్పాటునందిస్తూ, సముచిత స్థానాన్ని కల్పిస్తామని హామీనిచ్చారు. సినీ పరిశ్రమను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం తరపున ఏం కావాలో అడగాలని, అందుకు పూర్తి సహకారాన్ని అందిస్తామని, పూర్తి అండగా ఉంటామని రేవంత్ రెడ్డి భరోసానిచ్చారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ‘తెలంగాణ గద్దర్ ఫిలీం’ తరువాయి 6లో




విమాన ప్రమాదం పరిశోధనకు

## ఉన్నతస్థాయి ప్యానెల్

- దర్యాప్తు సజావుగా సాగుతోంది
- విమానం కూలిపోవడానికి ముందు ఏం జరిగిందో తెలుసుకోవడానికి అతృతతో చూస్తున్నా
- ప్రమాదాన్ని అన్ని కోణాల్లోనూ విశ్లేశిస్తున్నాం
- పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ :** గుజరాత్ అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదానికి గల కారణాలను పరిశోధించడానికి ఉన్నత స్థాయి ప్యానెల్‌ను ఏర్పాటు చేశామని, దర్యాప్తు సజావుగా సాగుతోందని ప్రభుత్వం శనివారం తెలిపింది. గురువారం కూలిపోయిన ఎయిర్ ఇండియా బోయింగ్ 787–8 డ్రీమ్‌లైనర్ విమానం బ్లాక్ బాక్స్‌ను శుక్రవారం సాయంత్రం సంఘటనా స్థలం నుండి స్వాధీనం చేసుకున్నారు. బ్లాక్ బాక్స్ డీకోడింగ్ ద్వారా విమాన ప్రమాదానికి కొన్ని క్షణాల ముందు ఏమి జరిగిందో తెలుస్తుందని పౌర విమానయాన మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. దేశంలో చాలా కఠినమైన విమానయాన భద్రతా ప్రమాణాలు, బలమైన ప్రోటోకాల్‌లు ఉన్నాయని, భద్రతను మరింత మెరుగుపరచడానికి చేయాల్సినవి అన్నీ చేస్తామన్నారు. విమాన ప్రమాదం చుట్టూ ఉన్న అన్ని కోణాలను విశ్లేషిస్తామన్నారు. హోం కార్యదర్శి అధ్యక్షతన ఉన్నత స్థాయి బహుళ క్రమశిక్షణా కమిటీ వేశామని, ఈ కమిటీ సోమవారం సమావేశమవుతందని, మూడు నెలల్లో నివేదికను సమర్పిస్తుందని భావిస్తున్నామన్నారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై దర్యాప్తు సజావుగా జరుగుతుందని పౌర విమానయాన కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా అన్నారు. ఎయిర్‌కాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఎఎఐబి) ఈ ప్రమాదంపై దర్యాప్తు చేస్తోంది. కాగా, విలేకరుల సమావేశానికి ముందు, ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించిన వారికి నివాళులర్పించడానికి ఒక నిమిషం మౌనం పాటించారు. బాధితులను గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించడానికి డిఎన్‌ఎ పరీక్షలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. డిఎన్‌ఎ ప్రక్రియలో గుజరాత్ ప్రభుత్వం తరువాయి 6లో

# బనకచర్లను అడ్డుకోండి

- ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లను నిలువరించండి
- పిఎఫ్ఆర్‌ను తక్షణమే తిరస్కరించాలి
- కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్
- కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌కు రాసిన లేఖ విడుదల



ప్రజాపక్షం/హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్ (పిఎఫ్ఆర్)ను తక్షణమే తిరస్కరించాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్‌ను(డిపిఆర్) అడ్డుకోవడంతో పాటు ఆ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లను నిలువరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఉత్తమ్‌కుమార్ రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు శుక్రవారం రాసిన లేఖను శనివారం విడుదల చేశారు. నీటి కేటాయింపులు లేకుండా ప్రాజెక్టులు నిర్మించే నైతికత ఆంధ్రప్రదేశ్‌కు తరువాయి 6లో

గోదావరిలోనూ

# జలదోపిడీ

- ఎపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలి
- పూర్తిగా నష్టం జరగకముందే ప్రాజెక్టును నిలువరించాలి
- రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ఎలాంటి పోరాటాలకైనా బిఆర్ఎస్ కలిసివస్తుంది
- మాజీమంత్రి హరీశ్‌రావు

ప్రజాపక్షం/హైదరాబాద్

కృష్ణా జలాల్లో జలదోపిడీ జరిగినట్టుగా గోదావరి జలాలను కూడా ‘బనకచర్ల’ ద్వారా ఎపి ప్రభుత్వం దోపిడీ చేస్తోందని బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు దుయ్యబట్టారు. బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు మౌనం వీడి, ఎపి సిఎం చంద్రబాబు చేస్తున్న జల దోపిడిని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరచి, పూర్తిగా నష్టం తరువాయి 6లో




ఇండ్ల స్థలాల కోసం పేదల నిరీక్షణ ఇంకెన్నాళ్లు?
గుడిసెవాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి
05





12

ప్రతిసారీ అంతర్జాతీయ క్రికెట్ టోర్నమెంట్స్ చివరిలో తడబడి, ఓటమిపాలై వెనుదిరిగే చేదు అనుభవాల నుంచి దక్షిణాఫ్రికా బయటపడింది. 27 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత, మొట్టమొదటిసారి అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) ట్రోఫీని టెస్టు చాంపియన్‌షిప్ రూపంలో కైవసం చేసుకుంది. ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్ తొలి ఇన్నింగ్స్‌లో 74 పరుగులు వెనుకంజలో ఉన్నప్పటికీ, ప్రత్యర్థిని రెండో ఇన్నింగ్స్‌లో 207 పరుగులకు కట్టడి చేసింది. విజయానికి అవసరమైన 282 పరుగుల లక్ష్యాన్ని ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించి, ఐదు వికెట్ల తేడాతో విజయభేరి మోగించింది. ప్రపంచ టెస్టు చాంపియన్‌గా నిలిచింది.

తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే

# అన్ని జిల్లాలకూ నీరందేది

- కాళేశ్వరం బ్యారేజీలు పునర్‌నిర్మించొద్దు
- వాటి నిర్వహణ కోసం ఏటా వేలకోట్ల రూపాయలు ఖర్చుచేయొద్దు
- కాళేశ్వరం అంటేనే కెసిఆర్ అన్నవాళ్లు నేడు నోరుమూసుకుంటున్నారు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి

గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని, ప్రజలపై భారం మోపే ప్రాజెక్టులోని బ్యారేజీలను పునర్‌నిర్మించకుండా రద్దుచేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కాళేశ్వరం నిర్వహణ కోసం ఏటా వేల కోట్ల రూపాయల ప్రజల సొమ్మును ఖర్చు చేయొద్దు అని ప్రభుత్వానికి సూచించారు. శనివారం హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. కెసిఆర్ అంటే కాళేశ్వరం... కాళేశ్వరం అంటే కెసిఆర్ అన్నోళ్లు నేడు నోరు మూసుకున్నారని, తన మెదడును కరిగించి డిజైన్ చేశానని, కాళేశ్వరానికి అన్నీ నేనే అన్న కెసిఆర్ ఇప్పుడు నాకు సంబంధం లేదంటున్నారని తరువాయి 6లో

మానేరు రివర్ ఫ్రంట్ అవినీతిపై

# విజిలెన్స్ విచారణ

- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్
- తీగల వంతెన నిర్మాణ పనుల్లోనూ అవినీతి
- పర్యాటకరంగ అభివృద్ధికి చేపట్టిన పనులు మధ్యలోనే ఆగిపోయాయి
- మాజీమంత్రి గంగుల కమలాకర్ అనుచరులకే కాంట్రాక్ట్ ఇచ్చారు
- అన్ని పనులూ లోపభూయిష్టంగా మారాయి
- మాజీ ఎమ్మెల్యే ఆరోపణ




ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి

పర్యాటరంగ అభివృద్ధి కోసం కరీంనగర్ జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన మానేరు రివర్‌ఫ్రంట్, తీగల వంతెన నిర్మాణ పనుల్లో పూర్తిగా అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని విజిలెన్స్ ద్వారా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి తరువాయి 6లో

## ఆహార కేంద్రంవద్ద ఐడిఎఫ్ కాల్పులు

16 మంది పాలస్తీనియన్ల మృతి



**గాజా :** గాజాలో శనివారంనాడు ఇజ్రాయెల్ సైన్యం చేసిన దాడుల్లో 16 మంది పాలస్తినా పౌరులు మరణించారు. మరో 125 మంది గాయపడ్డారు. నెట్‌జారిమ్ కారిడార్ సమీపంలో ఇజ్రాయెల్, అమెరికా మద్దతుతో నడుపుతున్న మానవ ఆహార సహాయ ఫౌండేషన్ కేంద్రానికి భారీసంఖ్యలో ప్రజలు ఆహారంకోసం వెళుతున్నప్పుడు ఇజ్రాయెల్ సైనికులు కాల్పులు జరిపారని, ఈ కాల్పుల్లో 11 మంది మరోచోట కాల్పుల్లో ఐదుగురు మరణించారనీ ప్రజలు మరణించారని అల్ అవ్దా, అల్ అక్సా ఆసుపత్రుల వైద్యులు శనివారంనాడు చెప్పారు. ఐతే ఈ విమర్శలపై ఇజ్రాయెల్ రక్షణ బలగాలు ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. గాజాలో ప్రస్తుతం ఇజ్రాయెల్–అమెరికా సహాయంతో తరువాయి 6లో

ప్రభుత్వ పెద్దలు చెబితేనే

# ఫోన్ ట్యాప్ చేశా



‘సిట్’ విచారణలో ప్రభాకర్ రావు వెల్లడి?

ప్రజాపక్షం/ హైదరాబాద్

అవును ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డాము.. ఇందు కోసం ఎస్‌ఐబిలో ప్రత్యేక ఆపరేషన్స్ టీమ్ (ఎస్‌ఒటి)ని ఏర్పాటు చేశామని ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ 1 నిందితుడు ఎస్‌ఐబి మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావు సిట్ విచారణలో శనివారం వెల్లడించినట్లు తెలిసింది. వెస్ట్‌జోన్ డిసిపి విజయ్ కుమార్‌తో పాటు జూబ్లీహిల్స్ ఏసిపి వెంకటగిరి మరో ఐదుగురు సభ్యులు గల సిట్ బృందం ప్రభాకర్ రావును లోతుగా తరువాయి 6లో




## ఆకాశంలో షికార్లు



గుజరాత్‌లో చోటు చేసుకున్న విమాన ప్రమాదం దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసింది. విమాన ప్రయాణం అంటేనే భయపడే పరిస్థితిని నెలకొంది. అయితే, కొంత మంది విమానంలో ప్రయాణించడానికి ఉత్సాహం చూపిస్తారు. అలాంటి వారిలో జపాన్‌కు చెందిన టాకుయా ఇవామోటో నెంబర్ వన్. అతను విమాన ప్రయాణాలు చేయడమేకాదు.. ఆకాశంలో షికార్లు కొట్టడంలో రికార్డు కూడా సృష్టించాడు. ఇవామోటో 2021 నవంబర్ 1 నుండి 30 వరకు 228 షెడ్యూల్డ్ విమాన ప్రయాణాలు చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించాడు. అంతేకాదు, ఒక సంవత్సరంలో అత్యధిక షెడ్యూల్డ్ విమాన ప్రయాణాలు చేసిన రికార్డు కూడా అతని పేరుమీదే ఉంది. 2021 అక్టోబర్ 1 నుండి 2022 సెప్టెంబర్ 29 వరకు 2,475 షెడ్యూల్డ్ విమాన ప్రయాణాలు చేసి మరో గిన్నిస్ రికార్డు సాధించాడు. విమానాలకు సంబంధించిన ఇతర రికార్డుల విషయానికి వస్తే, ఎఎన్ఎ బేస్ మెయింటెనెన్స్ టెక్నిక్ కంపెనీ లిమిటెడ్ సాంకేతిక బృందం కేవలం 4 గంటలు 4 నిమిషాలు 17 సెకన్లలో వాణిజ్య విమాన ఇంజిన్‌ను మార్చి గిన్నిస్ రికార్డు నెలకొల్పింది. జపాన్‌కు చెందిన విమానయాన ఫొటోగ్రాఫర్ చార్లీ పురుషో 156 విమాన సంస్థల విమానాల్లో ప్రయాణించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సొంతం చేసుకున్నాడు. జున్ టకాహాషి (జపాన్, జననం: 1922 అక్టోబర్ 8) ఫుజికావా ఎయిర్‌ఫీల్డ్ గ్లైడర్‌లను టోవ్ చేస్తూ వృద్ధ వాణిజ్య పైలట్‌గా గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించాడు. న్యూ ఇషిగాకి ఎయిర్‌పోర్ట్ నిర్మాణ సమయంలో, 1,700 మంది స్థానికులు, పర్యాటకులు కలిసి 107.6 మీటర్ల పొడవైన కబాబ్‌ను తయారు చేసి గిన్నిస్ పుస్తకంలో చోటు సంపాదించారు. న్యూ ఇషిగాకి ఎయిర్‌పోర్ట్ నిర్మాణ సమయంలో, 1,700 మంది స్థానికులు, పర్యాటకులు కలిసి 107.6 మీటర్ల పొడవైన కబాబ్‌ను తయారు చేసి గిన్నిస్ పుస్తకంలో చోటు సంపాదించారు.

## ఎఐ మాయాజాలం!



కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా ఎఐ) అన్ని రంగాల్లోనూ ప్రకంపనలు సృష్టిస్తున్నది. సోషల్ మీడియాలో ఎఐని విస్తృతంగా ఉపయోగిస్తున్న తరుణంలో, ఏది నిజమో, ఏది అబద్ధమో తెలుసుకోవడం అసాధ్యమవుతున్నది. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయిన 'ఎమోషనల్ సపోర్ట్ కంగారూ' వీడియో అలాంటిదే. ఇది నిజమైనది కాదని, ఎఐ సాయంతో సృష్టించిందని నిర్ధారణ కావడంతో అంతా ఆశ్చర్యపోతున్నారు. అంతగా వైరలైన ఆ వీడియోలో, ఒక మహిళ తన 'ఎమోషనల్ సపోర్ట్' కంగారూను విమానంలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా, విమాన సిబ్బంది అడ్డుకుంటున్న వైనం ఉంది. వారితో ఆమె వాగ్వాదానికి కూడా దిగినట్టు ఉంది. కాగా, కంగారూ తన చేతిలో బోర్డింగ్ పాస్ పట్టుకొని, శాంతంగా నిలబడి ఉండడం కూడా వీడియోలో కనిపిస్తున్నది. ఇది నిజమేనని చాలా మంది నమ్మారు. కానీ, అంతా ఎఐ మాయాజాలమేనని తేలడంతో నివ్వెరపోయారు. ఈ వీడియోను 'ఇన్ఫినిట్ అన్‌రియాలిటీ' అనే ఇన్‌స్టాగ్రామ్ పేజీ ఎఐ సాయంతో రూపొందించింది. ఈ పేజీ, హిప్పో, జిరాఫ్, పంది వంటి జంతువులను విమానాల్లో ప్రయాణిస్తున్నట్లు చూపించే అనేక ఎఐ వీడియోలను పోస్ట్ చేస్తుంది. కాగా, తాజా వీడియో ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్), ఫేస్‌బుక్ వంటి ప్లాట్‌ఫామ్స్‌లో లక్షలాది వ్యూస్‌ను సంపాదించింది. విచిత్రం ఏమిటంటే, దీనిని పోస్ట్ చేసిన వ్యక్తి, ఎఐ అని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, అత్యధిక శాతం మంది దానిని గమనించకపోవడం. ఎఐ సాయంతో సృష్టించిన కంటెంట్ ఎంత నిజమైనదిగా కనిపిస్తుందో, అది ప్రజలను ఎలా మోసం చేయగలదో ఈ ఘటన నిరూపిస్తున్నది. కాబట్టి, సోషల్ మీడియాలో కనిపించే అసాధారణ వీడియోలను చూసేటప్పుడు, అవి నిజమైనవో కృత్రిమంగా సృష్టించబడినవో అనే విషయంలో జాగ్రత్తగా పరిశీలించాలి.

## పిచ్చికి పరాకాష్ట..




'ఎవరి పిచ్చి వారికి ఆనందం' అంటారు. నిజమే... కానీ, ఆ పిచ్చి ప్రాణాలు తీసేదిగానో, తీసుకునేదిగానో మారకూడదు. సోషల్ మీడియాలో హఠాత్తుగా సెలబ్రిటీగా మారిపోవాలన్న తపన... రీల్స్‌కు ఎక్కువ వ్యూస్ రావాలన్న కోరిక ఎంతో మందిని ప్రమాదాల్లోకి నెడుతున్నది. కొన్ని సందర్భాల్లో ప్రాణాలు తీస్తున్నది. అమెరికాలో 19 సంవత్సరాల రెన్నా ఒరూర్కీ అనే అమ్మాయి మృతి సోషల్ మీడియా వేలం వెర్రికి అద్దం పడుతున్నది. అమెరికాలో ఇప్పుడు వైరల్‌గా మారిన 'డస్టింగ్ చాలెంజ్'లో పాల్గొనడమే ఆమె మరణానికి కారణమని వైద్యులు ప్రకటించారు. ఇంతకీ 'డస్టింగ్ చాలెంజ్' అంటే ఏమిటి? ఇళ్లలో వస్తువులు, ముఖ్యంగా కంప్యూటర్ స్క్రీన్, కీబోర్డులను శుభ్రం చేయడానికి ఉపయోగించి 'స్ప్రే'లను పీల్చడం. గతంలో బ్లూవేల్, బ్లాకౌట్ వంటి ప్రమాదకర సవాళ్ల జాబితాలోకి 'డస్టింగ్ చాలెంజ్' కూడా చేరుతుంది. ఈ చాలెంజ్‌ని సీరియస్‌గా తీసుకున్న కొంత మంది క్లీనింగ్ స్ప్రేను గట్టిగా పీల్చి అనారోగ్యానికి గురవుతున్నారు. చాలా మంది గుండెపోటుకు గురవుతున్నారు. అయినప్పటికీ, సోషల్ మీడియాలో పాపులర్ అవడం కోసం రెన్నా వంటి వాళ్లు ఈ ఛాలెంజ్ స్వీకరించి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఏరోసోల్ ప్రొపెల్లెంట్‌లను పీల్చుకుంటున్న వైనాన్ని వీడియో తీసి, సోషల్ మీడియాలో పెట్టే వెర్రి పెరిగిపోవడం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. క్లీనింగ్ స్ప్రేల ఉత్పత్తుల్లోని రసాయనాలు తల తిరగడం, వికారం, అస్పష్టమైన మాటలు, మన్వయ లోపానికి కారణమవుతాయి. అంతులేని ఆనందం లేదా తీవ్రమైన భావోద్వేగం వంటి లక్షణాలు కనిపిస్తాయి. డస్టింగ్ ఛాలెంజ్‌తో ముడిపడి ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాలలో ఒకటి సడన్ స్నిఫింగ్ డెత్ సిండ్రోమ్ (ఎస్ఎస్‌డిఎస్). రూర్కీ మృతికి ఇదే కారణమని వైద్యులు తేల్చారు. గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస సరిగ్గా తీసుకోలేకపోవడం వంటి కారణాలతో మరణం సంభవిస్తుంది. ఇలాంటి ప్రమాదకరమైన చాలెంజ్‌కి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

## ఏకాంత జీవితం



యాంత్రిక జీవితంతో విసుగు చెందినప్పుడు, ఎక్కడికైనా దూరంగా వెళ్లి, కొన్ని గంటలు లేదా కొన్ని రోజులు ప్రశాంతంగా ఉండాలని జీవితంలో ఒకసారైనా అనుకోని వారు దాదాపు ఉండరు. అయితే, చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌కు చెందిన 35 ఏళ్ల మిన్ హెంగ్‌కై మాత్రం శాశ్వతంగా ఏకాంతవాసాన్ని ఎంచుకొని అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాడు. కుటుంబ భారం మోయడానికి అతను రోజుకు పది గంటలు రైడ్‌హెయిలింగ్ డ్రైవర్‌గా పనిచేస్తూ, నెలకు 1,400 డాలర్లు సంపాదించేవాడు. కానీ, ఖర్చులతోపాటు అప్పులు కూడా పెరగడంతో, ఎంత కష్టపడ్డా ఫలితం ఉండదన్న నిర్ణయానికి వచ్చాడు. ఉద్యోగం, వివాహం అనేవి అర్థరహితమని భావించి, ఏకాంతంగా ఒక గుహలో నివాసం ఉండాలని తీర్మానించుకున్నాడు. అనుకున్న వెంటనే ఆ ఆలోచనను ఆచరణలో పెట్టాడు. అప్పటికి అతను వివిధ బ్యాంకులకు 42,000 డాలర్లు బాకీ పడ్డాడు. బంధువులు తన ఆస్తులను అమ్మేయడంతో, బ్యాంకు రుణాన్ని చెల్లించే ప్రయత్నాన్ని మానుకున్నాడు. 50 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఒక చిన్న గుహకు నివాసాన్ని మార్చుకున్నాడు. దానిని ఒక ఇల్లుగా మార్చడానికి 6,000 డాలర్లు ఖర్చు చేశాడు. రోజూ ఉదయం 8 గంటలకు దినచర్య మొదలుపెడతాడు. పొలంలో పని చేస్తాడు. రాత్రి పది గంటలకు నిద్రపోతాడు. ఆరుబయట పండించిన కూరగాయలే తింటాడు. అత్యవసరమైనప్పుడు మాత్రమే డబ్బు ఖర్చు చేస్తాడు. తన ఆర్థిక పరిస్థితిని నిత్యం గుర్తు చేసుకోవడానికి, నివాసం ఉంటున్న గుహకు 'బ్లాక్ హోల్' అని పేరు పెట్టుకున్నాడు. ఏకాంత జీవితమే మేలనుకుంటున్నప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం హెంగ్‌కై పాపులయ్యాడు. అతనికి సుమారు 40000 మంది ఫాలోయర్లు ఉన్నారు. తన దినచర్యను సోషల్ మీడియాలో పెడుతూ విపరీతమైన పాపులారిటీ సంపాదించాడు. ఏకాంత జీవితాన్ని కోరుకోవడం, గుహలో నివాసం ఉండడం వంటి చర్యలతో హెంగ్‌కై అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాడు. అతని నిర్ణయంపై పెద్దస్థాయిలో చర్చ కూడా జరుగుతున్నది. అతని చర్యను సమర్థిస్తున్న వారు ఉన్నట్టే, విమర్శిస్తున్న వారు కూడా ఉన్నారు. అయితే, ఎవరినీ పట్టించుకోకుండా, హెంగ్‌కై ఏకాంత జీవితం గడిపేస్తున్నాడు.

**బిఎస్ఎస్ మైత్రేయి**

# ఇజ్రాయెల్ దురాగతం

ఇజ్రాయెల్ దురహంకారానికి అంతం లేదా? ఒకవైపు పాలస్తీనా వెస్ట్ బాంక్‌ను దురాక్రమించి, రెండో వైపున గాజాను సర్వనాశనం చేస్తున్న ఇజ్రాయెల్ తాజాగా ఇరాన్‌పై ఎటువంటి కవ్వింపు లేకుండా ఎందుకు బాంబుల వర్షం కురిపించినట్లు? ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు ఇంత ధైర్యం ఎక్కడి నుండి వచ్చింది? పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు రగిలించే అవకాశమున్న ఈ చర్యకు ఒడికట్టడంలో ఇజ్రాయెల్ ఉద్దేశమేమిటి? ఇరాన్ అణు కార్యక్రమం తమ అస్థిత్వానికి ముప్పు అయినందున ఆ శక్తిని నిర్వీర్యం చేయడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ పాలకులు చెబుతున్నప్పటికీ అది ఈ సమయాన్నే ఎందుకు ఎంచుకుంది? తమ రక్షకుడు అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనుమతి లేకుండా టెల్ అవీవ్ ఇంతటి దుస్సాహసానికి పాల్పడగలదా?

ఈ 15వ తేదీన ఒమన్‌లో జరిగే అమెరికా—ఇరాన్ చర్చల్లో అమెరికాతో అణు ఒప్పందంపై ఇరాన్ సంతకం చేసేటట్లు ఒత్తిడి చేయడం ఇజ్రాయెల్ దాడుల ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తున్నది. ఇజ్రాయెల్ బాంబుదాడులకు తమకు సంబంధం లేదని అమెరికన్ అధికారులు చెప్పినప్పటికీ, ట్రంప్ మాటలు గమనించదగినవి. 'అణు ఒప్పందానికి నేను ఇరాన్‌కు రెండు నెలల క్రితం 60 రోజుల సమయమిచ్చాను. గడువు ముగిసింది. నేడు 61వ రోజు' అని అన్నారాయన. ఆర్థిక, సైనిక రంగాల్లో ప్రత్యర్థులను బెదిరించి లొంగదీసుకునే ట్రంప్ బ్లాక్‌మెయిల్ ఎత్తుగడలకు ఇరాన్ తలొగ్గలేదు. లొంగదీయటానికి ఇజ్రాయెల్ పెద్ద ఎత్తున దాదాపు 100 ప్రదేశాలపై బాంబులు వేసి ఇరాన్ అణు శక్తి శుద్ధి వసతులకు, ఇతర వ్యవస్థలకు తీవ్రమైన నష్టం కలుగజేసింది. అరడజను మంది సైనికాధికారులు, పలువురు అణు శాస్త్రవేత్తలు హతులైనారు. ఇరాన్ ప్రతీకారంగా 100 డ్రోన్లతో జెరూసలెం, టెల్‌అవీవ్‌పై దాడులు చేసింది. తమ 'ఆపరేషన్ రైజింగ్ లయన్' ఒక్క రోజుకే పరిమితం కాదని ఇజ్రాయెల్ ప్రకటించగా, ఇజ్రాయెల్‌కు చావు దెబ్బ తప్పదని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖొమ్‌నీ సమాధానమిచ్చారు. యుద్ధం విస్తరిస్తే ఇజ్రాయెల్‌కు అండగా ఉండేందుకు గాను అమెరికా తమ నౌకలు, ఇతర మిలటరీ వనరులను అటుగా పంపుతున్నది.

ప్రజాపక్షం
15-06-2025, ఆదివారం

పశ్చిమాసియాలో ఇజ్రాయెల్‌కు బద్ధశత్రువు ఇరాన్. అది హిజ్బుల్లా, హమాస్ తదితర 'టెర్రరిస్టు' గ్రూపులకు ఆయుధ, ఆర్థిక సహాయం చేస్తున్నదని ఇజ్రాయెల్ ఆరోపణ. ఇరాన్ అణుబాంబులు తయారుచేస్తున్నదని, అది తమ యూదు రాజ్యానికి పెనుముప్పు అంటున్నది. గాజాలో హమాస్‌పై దాడులు కొనసాగిస్తూనే ఇజ్రాయెల్ లెబనాన్‌లో హిజ్బుల్లా స్థావరాలపై కూడా దాడులు చేస్తున్నది. ఒక్కసారి వెనక్కు వెళ్లి చూస్తే ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2015లో ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిరోధించేందుకు అమెరికా సహా భద్రత మండలిలోని ఐదు శాశ్వత సభ్య దేశాలు—ఇరాన్ మధ్య అంతర్జాతీయ ఒప్పందం జరిగింది. చైనా, ఫ్రాన్స్, యుకె, రష్యా, అమెరికాలతో పాటు జర్మనీ కూడా (పి5+1) సంతకం చేసిన ఆ ఒప్పందం పేరు జాయింట్ కాంప్రహెన్సివ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ (జెసిపిఒఎ). అయితే ట్రంప్ తొలి పర్యాయం అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత అమెరికాను ఆ ఒప్పందం నుంచి ఉపసంహరించారు. రెండవసారి పదవీకాలానికి ట్రంప్ జనవరిలో అధికారం చేపట్టాక ఇరాన్ ఒప్పందాన్ని ఉల్లంఘించి అణు కార్యక్రమం సాగిస్తోందని ఆరోపిస్తూ తమతో నేరుగా ఒప్పందానికి పట్టుబట్టారు. గాజాలో ఇప్పటికే 50వేల మందికిపైగా పౌరులను హతమార్చిన జాత్యాహంకార యూదు రాజ్యం ఇరాన్‌ను లక్ష్యంగా చేసుకుంది. ఇప్పుడు యుద్ధ మేఘాలు అలుముకున్నాయి. ఇరాన్ డ్రోన్‌లు, క్షిపణులతో ఎదురుదాడి చేస్తోంది. ఆ ప్రాంతంలోని రాజ్యాలు ఇజ్రాయెల్ దాడులను ఖండించాయి. కాగా అంతర్జాతీయంగా అనేక దేశాలు, భారత సహా ఉద్రిక్తోపశమనకు విజ్ఞప్తి చేస్తూ సంభాషణల ద్వారా పరిష్కార సాధనకు విజ్ఞప్తి చేశాయి. 200 విమానాలతో ఒకేసారి ఎంచుకున్న 100 లక్ష్యాలపై బాంబులు కురిపించిన ఇరాన్‌కు అపారనష్టం కలగజేసిన ఇజ్రాయెల్ మూల్యం చెల్లించుకోక తప్పదు. 1979లో అమెరికా అండతో ఇరాన్‌ను పాలిస్తున్న నియంత షాపై ఇరానీయన్‌లు తిరుగుబాటు చేసి జనవరి 16న ఇస్లామిక్ రిపబ్లిక్ ఏర్పాటు చేసుకున్న రోజు నుంచి అమెరికా ఇరాన్‌పై కత్తి గట్టింది. అమెరికన్ సామ్రాజ్యవాదం ఇజ్రాయెల్‌ను అరబ్ రాజ్యాలపై ఎగదోస్తూ పశ్చిమాసియాలో రావణ కాష్టం రగుల్చుతున్నది. ఇజ్రాయెల్ శక్తిమంతమైంది. తమ రాజ్య అస్థిత్వం పేరుతో ఆగడాలు చేస్తున్నది. ఆ కొనసాగింపే తాజా ఏకపక్ష దాడులు. ఐరాస జోక్యం చేసుకోవాలి.

# స్వతంత్రతను కోల్పోతున్న ఎన్నికల కమిషన్

డాక్టర్ జ్ఞాన్‌పాఠక్

భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఎన్నికల కమిషన్ దేశవ్యాప్తంగా ప్రజలకు విశ్వాసం కలిగించే విధంగా ఎన్నికలు నిర్వహిస్తూ వచ్చింది. స్వాతంత్ర్యం పొందిన ఏడు దశాబ్దాల తరువాత ఎన్నికల కమిషన్‌పై ఇప్పుడు ప్రజల్లో అపనమ్మకం పెరిగింది. బీజేపీ నాయకుడు ప్రధాని నరేంద్రమోదీ పాలనా కాలంలో ఎన్నికల కమిషన్‌పై గతంలో ఏనాడు లేనంతగా అవిశ్వాసం ఏర్పడింది. ప్రజలు స్వేచ్ఛగా ఎన్నికల కమిషన్‌పై అవిశ్వాసాన్ని ప్రకటిస్తున్నారు. ఎన్నికల పోరాటంలో తటస్థంగా ఉండే అంపైర్ (మధ్యవర్తి) మాదిరిగా వ్యవహరించాలి. అయితే మోదీ అధికారంలోకి వచ్చిన పదకొండేళ్లలో ప్రజల్లో అవిశ్వాసం క్రమంగా పెరుగుతూ వచ్చింది. అత్యంత విచారకరమైన అంశం ఏమంటే అనేక సందర్భాలలో ఎన్నికల కమిషన్ ప్రధాన మంత్రి కార్యాలయం మాదిరిగా పనిచేస్తున్నది. ఈ విషయంపై ప్రజల్లో బహిరంగంగా చర్చ సాగుతోంది. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల కమిషన్ స్వయం ప్రతిపత్తి హరించుకుపోతోంది. ఎన్నికల సమయంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి అనుకూలంగా పనిచేస్తున్నట్టు ప్రజలు విశ్వసిస్తున్నారు. కమిషన్‌కు ఉన్నటువంటి న్యాయమైన సాధనాలను కత్తిరించి వేస్తున్నారు. ఎన్నికల సమయంలో మోదీకి అనుకూలంగా కమిషన్ పనిచేస్తున్నదనే భావన సర్వత్రా వ్యాపించింది. మోదీ విద్వేష ప్రసంగాలను కూడా ప్రజలు ఇటీవల తిరస్కరిస్తున్నారు. ఎన్నికల తరువాత ఓట్ల సమాచారాన్ని కూడా స్వేచ్ఛగా ప్రకటించటం లేదు. ఓట్లు వేసే సమయం ముగిసిన తర్వాత వెల్లడించిన ఓట్ల సమాచారం మరుసటి రోజుకు మారిపోతోంది. ఇలాంటి విషయాలు ఎన్నికల కమిషన్‌పై అపనమ్మకం పెరగడానికి దోహదం చేస్తోంది.

2024 అక్టోబరు 5 వ తేదీన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అలాగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2024 నవంబరులో జరిగాయి. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ఈ రెండు రాష్ట్రాల ఓటర్ల సమాచారాన్ని ఖచ్చితమైన తేదీని ఓటు వేసిన ఓటర్ల సంఖ్యను కోరుతున్నారు. ఓటర్ల సమాచారాన్ని ఎన్నికల కమిషన్ ఇవ్వడం మంచి చర్య అవుతుంది. డిజిటల్ రూపంలో, మిషన్ మీద చూసి చదువుకునేందుకు వీలు కల్పించే విధానంలో అందజేయాలి. అయితే ఎన్నికల క్రమంలో ప్రభుత్వం ఎలా జోక్యం చేసుకుంటుంది? ఇది ఎన్నికల కమిషన్ బాధ్యత. అయితే ప్రధాన మంత్రి కార్యాలయం కోరిన విధంగా ఎన్నికల కమిషన్ ప్రవర్తిస్తోందని ప్రజలు విశ్వసిస్తున్నారు. 2025 డిసెంబరులో ప్రధానమంత్రి కార్యాలయం కోరిన విధంగా ఎన్నికల కమిషన్ సమాచారం అందించింది. 1961 నియమ నిబంధనల ప్రకారం కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ నియమం (రూల్) 93(2)ను సవరించింది. ఓటర్ల సమాచారాన్ని పేపర్లు లేదా డాక్యుమెంట్ల రూపంలో ప్రజలు చూసేందుకు అనుమతివ్వాలి. ఓటర్ల సమాచారానికి సంబంధించిన అంశం సుప్రీంకోర్టుకు చేరింది. సుప్రీంకోర్టుకు దాఖలు చేసిన పిటిషన్‌దారులు ఎన్నికల (రెండవ సవరణ) నియమ నిబంధనలు (రూల్స్) 2024 రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 19, 21 ప్రకారం ఎన్నికలకు సంబంధించిన కీలకమైన పత్రాలను పౌరులకు అందించరాదని నిర్దేశించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఓటర్ల సమాచారం రహస్యమైందని దానిని పరిరక్షించాలని తెలిపింది.




ఎన్నికల సమాచారాన్ని ప్రజలకు అందించకూడదని ప్రభుత్వం నిబంధన విధించింది. ఎందుకంటే ప్రభుత్వానికి ప్రయోజనం ఉంటుంది కనుక. ఆర్టికల్స్ సవరించిన నాటి నుంచి ఎన్నికల కమిషన్ ఓటర్ల సమాచారాన్ని ఇవ్వడం నిలిపివేసింది. పోలింగ్ అనంతరం ఓటర్ల సమాచారాన్ని మోదీ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ఎందుకు దాచివేస్తున్నాయి. ఎన్నికల నిర్వహణ క్రమంలో పారదర్శకత ఎక్కడ ఉంది? ఎన్నికల నిర్వహణలో తటస్థత ఉందని నమ్మడం ఎలాగ? ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ఖచ్చితంగా ఓటర్ల సమాచారాన్ని ఇవ్వడం లేదు. ఎన్నికల కమిషన్ మోదీ ప్రభుత్వ ప్రయోజనాలను కాపాడుతోందని ఈ ఒక్క సమాచారమే మనకు రుజువు చేస్తోంది. అలాగే ఎన్నికల బాండ్ల పథకం విషయాన్ని మనం గుర్తు తెచ్చుకుందాం. 2024 లోక్‌సభ ఎన్నికలు జరగడానికి కొన్ని నెలల ముందు ఎన్నికల బాండ్ల పథకం అక్రమమని మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం పూర్తిగా చెల్లుబాటు కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతేకాదు ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసిన వారి పేర్లు, ప్రయోజనం పొందిన రాజకీయ పార్టీల పేర్లు ప్రచురించాలని ఎన్నికల కమిషన్‌కి సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. అయినప్పటికీ ఎన్నికల కమిషన్ ఈ సమాచారాన్ని వెల్లడించకుండా ఉండేందుకే శాయశక్తులా ప్రయత్నిస్తోంది. సుప్రీంకోర్టు ఒత్తిడి చేసిన తరువాత కూడా ఎన్నికల కమిషన్ సమాచారాన్ని ప్రచురించలేదు. నరేంద్ర మోదీ ప్రభుత్వంతో ఎన్నికల కమిషన్ కలిసిపోయిందని స్పష్టంగా తెలుస్తోంది. 2018 ఎన్నికల బాండ్ల పథకం ప్రకారం బాండ్లను కొనుగోలు చేసిన వారి పేర్లను రహస్యంగా పరిరక్షించాలని ఎన్నికల కమిషన్ వాదించడం ద్వారా సమాచారాన్ని రహస్యంగా దాచివేస్తుంది. నరేంద్రమోదీ ఆదేశాలను పాటిస్తున్న ముగ్గురు సభ్యుల ఎన్నికల కమిషన్ అత్యంత బలహీనంగా ఉంది. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్లు (నియమించటం, సర్వీసు నియమాలు నియమిత కాలం) చట్టం 2023 ప్రకారం ఇద్దరు కమిషనర్లను రాజ్యాంగం ప్రకారం రక్షించవలసిన అవసరం లేదు. కేవలం ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను రాజ్యాంగం ప్రకారం తొలగించకుండా రక్షించాలి. తక్కిన కమిషనర్లు పనిచేసే కాలం కమిషన్ తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఉంటుంది. నూతన చట్టం ప్రకారం తక్కిన ఇద్దరు కమిషనర్లను ప్రధానమంత్రే నియమిస్తారు. ఎన్నికల కమిషనర్ల నియామకంలో కూడా పారదర్శకత లేదు.

2021 నవంబరులో ఎన్నికల కమిషనర్ ప్రధానమంత్రితో సమావేశానికి రావాలని కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ ఎన్నికల కమిషన్‌కు తెలియజేసింది. ప్రధాని ఆదేశం ప్రకారం కమిషన్ సమావేశానికి హాజరు కావడంతో ఎన్నికల కమిషన్ ప్రధానమంత్రి కార్యాలయానికి లొంగి పనిచేస్తున్నదని స్పష్టం అయింది. వివాదం తలెత్తినప్పుడు న్యాయశాఖ మంత్రి వివరణ ఇచ్చారు. కమిషన్ నోడల్ ఏజెన్సీ అని 2011 నుంచి ఎన్నికల సంస్కరణల విషయంలో అనేక అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాగే సమాచారం ఇవ్వడానికి మాత్రమే సమావేశం జరిగిందని ప్రధానమంత్రి కార్యాలయం వివరణ ఇచ్చింది. ఎన్నికల కమిషన్‌ను ఒక పద్ధతి ప్రకారం బలహీనం చేస్తున్నది. 2019 ఎన్నికల సందర్భంగా జరిగిన సంఘటన ఈ అంశాన్ని స్పష్టం చేస్తోంది. ప్రధాని నరేంద్రమోదీ, హోం మంత్రి అమిత్‌షా ఎన్నికల నిర్వహణ మోడల్ కోడ్‌ను ఉల్లంఘించారని, విద్వేష ప్రసంగాలు చేయడం ద్వారా మోడల్ కోడ్‌ను ఉల్లంఘించినట్టుగా ఫిర్యాదు అందింది. అయినప్పటికీ ఎన్నికల కమిషన్ వారిపై ఎటువంటి చర్యా తీసుకోకుండా వదిలేసింది. కమిషన్‌లో ఒక సభ్యుడు నిరసన నోట్ రాశారు. ఇది జరిగాక నిరసన తెలియజేసిన సభ్యుడి భార్యకు ఆదాయం పన్నును శాఖ నోటీసులు జారీచేసింది. అనంతరం నిరసన తెలిపిన కమిషనర్‌ను సమావేశానికి కూడా పిలవకుండా మైనారిటీ నిర్ణయాలను ప్రకటిస్తున్నారు. బహుళ సభ్యుల చట్టబద్ధమైన సంస్థలు పాటించిన మంచి సంప్రదాయాలను అణచివేస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఒక ఎన్నికల కమిషనర్ రాజీనామా చేశారు. కోల్‌కత్తాలో జరిగిన సమావేశంలో ప్రధాన కమిషనర్‌కి, మరో కమిషనర్‌కి మధ్య వివాదం ఏర్పడింది. ఢిల్లీ చేరిన తర్వాత మామూలు కమిషనర్ రాజీనామా చేశారు. సాధారణ కమిషనర్‌కు రాజ్యాంగ రక్షణ లేదు. ఎన్నికల కమిషన్ రాజ్యాంగ స్వయం ప్రతిపత్తి క్రమంగా దిగజారిపోతున్నదని స్పష్టమైంది. ఈ నేపథ్యంలో రాహుల్‌గాంధీ ఎన్నికల కమిషన్‌పై ఫిర్యాదు చేశారు. 2024 నవంబరులో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని అన్ని వివరాలు వెల్లడించారు. రిగ్గింగ్ ఎలా జరిగిందనేందుకు రుజువుగా అయిదు దశలను వివరించారు. వీటికి సమాధానం చెప్పాలని రాహుల్‌తో పాటు అనేక మంది ప్రతిపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ నుంచి సమాధానం కావాలని ప్రజలు కోరుతున్నారు. అయితే ఎన్నికల కమిషన్‌కు బదులుగా ప్రయోజనం పొందిన బీజేపీ, ఆ పార్టీ నాయకులు జవాబు చెబుతున్నారు.

# పరీక్షకు సిద్ధమవుతున్న రేవంత్ సర్కార్

తెలంగాణలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావొస్తుంది. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై నిర్దిష్ట ప్రజాభిప్రాయం వెలువడలేదు. శాసనసభ ఎన్నికల తరువాత ఆరు నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరిగినప్పటికీ, కాంగ్రెస్ తన బలాన్ని నిలుపుకొని 8 స్థానాలను గెలుచుకుంది. అయితే, ఆ ఎన్నికలలో ప్రతిపక్ష బిఆర్ఎస్ ఒక్క చోట కూడా గెలవకపోగా, రెండవ స్థానంలోకి బిజెపి రాగలిగింది. నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎంఎల్‌సి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ సిట్టింగ్ స్థానాలను కైవసం చేసుకుంది కాంగ్రెస్. ప్రభుత్వం వచ్చిన తొలినాళ్ళలోనే ఆ రెండు ఎన్నికలు జరగడంతో అధికార పార్టీపై ప్రజలు విశ్వాసాన్ని కొనసాగించారు. అవి జరిగి ఏడాది పూర్తయింది. ఇటీవల కరీంనగర్ పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానంలో 5వేల స్వల్ప ఓట్ల తేడాతో కాంగ్రెస్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోవాల్సి వచ్చింది. దీనికి కారణాలు అనేకం. మొత్తమ్మీద లోక్‌సభ ఎన్నికలు మినహా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వంతో పాటు, ఇతర పార్టీలపై ప్రజాభిప్రాయం వ్యక్తీకరణకు అవకాశం రాలేదు. స్థానిక సంస్థల ఎన్నికల దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయి. వచ్చే జూలై మాసంలో వాటిని నిర్వహించాలని ప్రభుత్వ పెద్దలు గత నెలలోనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఈ ఎన్నికలే రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని ఆవిష్కరించడంతో పాటు పరిపాలన తీరుపై ప్రజల మనోగతం తెలియజేసేందుకు వేదిక కానున్నాయి. ఏడాదిన్నర కాలంలో కాంగ్రెస్ అగ్రస్థానంలోనే ప్రస్థానాన్ని కొనసాగిస్తుంది. పాలనలో ఆరంభంలో తప్పటడుగులు, ఆటంకాలు, ఆర్థిక ఇబ్బందులు, సమన్వయ లోపాలు ఎదురైనప్పటికీ, క్రమంగా సర్దుకుంటూ పట్టాలు ఎక్కుతున్న భావన నెలకొంది. ప్రశ్నల్లా ద్వితీయ స్థానమెవరిదనే? దీనికి బిఆర్ఎస్, బిజెపిల మధ్య తీవ్రపోటీ ఉండొచ్చు.

### త్రిముఖ వ్యూహం

వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేయడం ద్వారా తన సత్తాను చాటుకునేందుకు అధికార కాంగ్రెస్ పావులు కదుపుతున్నది. ఇందుకు ప్రభుత్వపరంగా, పార్టీపరంగా, రాజకీయంగా త్రిముఖ వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటుంది. ప్రభుత్వపరంగా ఏడాదిన్నరగా పెండింగ్‌లో ఉన్న మంత్రివర్గ విస్తరణను వారం క్రితం పూర్తి చేయడంతో పాటు, భారీగా ఐఎఎస్ అధికారులు, జిల్లా కలెక్టర్ల స్థానచలనం చేసారు. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయ కోణాన్ని ప్రస్ఫుటం చేశారు ముఖ్యమంత్రి. సీనియర్‌ల నుంచి తీవ్రమైన ఒత్తిడి ఉన్నప్పటికీ ఇద్దరు దళితులు, ఒక బిసిని మంత్రివర్గంలో తీసుకోవడం ద్వారా మంత్రులలో ఎస్‌సి,ఎస్‌టి, బిసిల సంఖ్యను 57 శాతానికి చేర్చారు. తద్వారా కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానమైన సామాజిక న్యాయాన్ని పాటించామనే సంకేతాలు వెలువడ్డాయి. ఇప్పటికే బిసిల రిజర్వేషన్‌లను 42 శాతానికి పెంచుతూ శాసనసభలో ఏకగ్రీవంగా చట్టాన్ని తీసుకువచ్చినప్పటికీ, కేంద్రం వద్ద పెండింగ్‌లో పడింది. తాజాగా, జనగణనతో పాటు కులగణన చేస్తామనే కేంద్ర ప్రకటనలతో ప్రస్తుత స్థానిక సంస్థలకు ఆ రిజర్వేషన్‌లకు గ్రీన్ సిగ్నల్ వచ్చే అవకాశం లేదని ప్రభుత్వం నిర్ధారణకు వచ్చింది. సర్పంచ్‌ల కాలపరిమితి గత ఏడాది జనవరిలో, జిల్లాపరిషత్, మండలపరిషత్‌ల కాలపరిమిత జూలైలో ముగియడంతో ఏటా ఆర్థిక సంఘం నిధులను రూ.1500 కోట్లకు పైగా కోల్పోతున్నందున, ఇప్పటికే నిధుల కటకటను ఎదుర్కొంటున్న తరుణంలో వాటి

**రాజధాని సందడి**
— బొమ్మగాని కిరణ్‌కుమార్

ఎన్నికల నిర్వహణకు ఇక ఏమాత్రం ఆలస్యం చేయరాదనే నిర్ణయానికి వచ్చింది అధికార కాంగ్రెస్. చట్టబద్ధంగా బిసి రిజర్వేషన్‌లు పెంపు అమలు కాకున్నా, పార్టీ పరంగా 42 శాతం ఇవ్వాలనే అభిప్రాయానికి వచ్చింది. కిందిస్థాయిలో ఇంకా అధికార సాధికారత సాధించలేదని అభిప్రాయంలో ఉన్న క్యాడర్‌ను ఉత్సాహపరిచేందుకు స్థానిక సంస్థల ఎన్నికలు ఉపయోగపడతాయని కాంగ్రెస్ పెద్దల అంచనా. ఎన్నికల కోసమే సంస్థాగత ఏర్పాట్లలో భాగంగా సామాజికన్యాయం పాటిస్తూ ఇటీవలే టిపిసిసి జంబో కార్యవర్గాన్ని కూడా ప్రకటించారు. త్వరలోనే డిసిసి అధ్యక్షుల ఎంపిక ప్రక్రియను కూడా పూర్తి చేయనున్నారు. ఇలా పార్టీని ఎన్నికలకు సన్నద్ధం చేసుకుంటున్నారు.

ఒకవైపు ప్రభుత్వం, పార్టీపరంగా స్థానిక సంస్థలకు కాంగ్రెస్ ఏర్పాట్లు పూర్తి చేసుకోగా, రాజకీయంగా కూడా సానుకూల వాతావరణం కల్పించుకునేందుకు చకచకా చర్యలు తీసుకుంటున్నది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తన మంత్రివర్గ సహచరులతో విస్తృతంగా జిల్లా పర్యటనలు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాలలో వందల కోట్ల అభివృద్ధి, సంక్షేమ పనులకు సిఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ, భారీ సభల ద్వారా ప్రజల్లో సానుకూల వాతావరణాన్ని తీసుకువచ్చేందుకు మమ్మురు కృషి జరుగుతున్నది. ఉగాది నాడు ప్రారంభమైన సన్నబియ్యం పథకం విజయవంతమవడంతో పాటు, ఈ నెలలో ముందస్తుగానే మూడు నెలలకు సరిపడ సన్నబియ్యాన్ని ఇవ్వడం జూలైలో స్థానిక ఎన్నికలు జరుగుతాయనేందుకు బలమైన సంకేతాలు. అలాగే జూన్ 16న ఒకేసారి అందరికీ వానాకాలం రైతు బంధును కూడా ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వ ఉద్యోగులలో అసంతృప్తిని తగ్గించేందుకు రెండు డిఏలను ప్రకటించి జూలైలో వారి ఖాతాలో పడేలా చర్యలు తీసుకుంది. ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులను ఎంపిక చేసి, ఎంపిక పత్రాలను అందజేసే ప్రక్రియనూ పూర్తి చేసింది.

### రాజకీయంగా అనువైన పరిస్థితులు

గ్రామ స్థాయిలో ఇప్పటికీ బలమైన పోటీ ఇచ్చే పార్టీగా ఉన్న బిఆర్ఎస్‌లో ఎంఎల్‌సి కవిత రూపంలో అంతర్గత విభేధాలు రచ్చకెక్కాయి. ఆ పార్టీ క్యాడర్‌లో రజతోత్సవ ఉత్సాహాన్ని నీరుగార్చి, అయోమయానికి నెట్టేసింది. మరోవైపు ఒకేసారి కాళేశ్వరం కమిషన్, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేసు అంశాలలో విచారణలు గులాబీ పార్టీ అగ్రనేతలు కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ సందర్భంగా గత ప్రభుత్వ తప్పులను వారే ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అంగీకరిస్తున్న వైనం ప్రజల్లోకి బలంగానే వెళ్ళింది. మూడు విచారణలకు సంబంధించి, నెలాఖరులోగా నివేదిక వచ్చి, ఆ పార్టీ నేతలపై చర్యలు ఉండవచ్చనే వార్తలూ వెలువడుతున్నాయి. ఈ పరిణామాలు ఒక విధంగా బిఆర్ఎస్‌ను స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ఆత్మరక్షణస్థితిలోకి నెట్టేస్తున్నాయి. మరో పార్టీ బిజెపి విషయానికి వస్తే, ఆ పార్టీ అధ్యక్షుని ఎన్నికలో జరుగుతున్న అంతులేని జాప్యం, నాయకుల మధ్య ముసురుకున్న విభేధాలతో క్యాడర్ గందరగోళంలోనే ఉంది. సహజంగా పట్టణ ప్రాంత పార్టీగా పేరున్న బిజెపికి గ్రామాల్లో అంతగా పట్టులేకపోవడం స్థానిక సంస్థల్లో కలిసిరాకపోవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. పైగా, కేంద్రం నుంచి రాష్ట్రానికి ప్రత్యేక నిధులు, పథకాలు, ప్రాజెక్టులను తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపిలు తీసుకురాలేకపోయారనే బలమైన అభిప్రాయం ప్రజల్లో నెలకొని ఉంది. ఎన్నికల హామీల విషయంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో పూర్తి స్థాయిలో సంతృప్తి లేనప్పటికీ, కఠిన ఆర్థిక పరిస్థితుల్లో కూడా కొన్ని ముఖ్య హామీలు నెరవేరుస్తున్నారనే అభిప్రాయం ఉంది. అందులో ఉద్యోగాల భర్తీ, రైతు భరోసా పెంపు, సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటివి ఉన్నాయి. ప్రత్యర్థి పార్టీలు గతంలో కంటే బలహీన పరిస్థితుల్లో ఉండగా, కాంగ్రెస్ తమ పథకాలను, సామాజిక న్యాయం అంశాలను ప్రజల్లో బలంగా తీసుకెళ్ళడం ద్వారా లబ్ధి పొందేందుకు స్థానిక సంస్థల ఎన్నికలకు ఇదే సరైన అదును అని అడుగులు ముందుకేస్తుంది.



# జనరల్
STATE & REGIONAL NEWS

## ముగ్గురు మంత్రులకు చాంబర్ల కేటాయింపు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర మంత్రులుగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురు మంత్రులకు హైదరాబాద్‌లోని సచివాలయంలో వారికి ప్రభుత్వం చాంబర్లను కేటాయించారు. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ (జిఎడి) ఉత్తర్వులు జారీ చేసింది. కార్మిక, ఉపాధి కల్పన శిక్షణ, ఫ్యాక్టరీ, మైనింగ్, జియాలజీ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సచివాలయం లోని రెండవ అంతస్తులో 20, 21, 22 నంబర్ రూములను, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ సంక్షేమ,దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్,ట్రాన్స్ జెండర్ సాధికా రత శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మొదటి అంతస్తులోని 13, 14, 15, 16 నంబర్ రూములను, పశుసంవర్ధక , క్రీడలు,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి సచివాలయంలో రెండవ అంతస్తులోని 26, 27, 28 నంబర్ రూములను కేటాయించారు. దీంతో ఆ ముగ్గురు మంత్రులు శాఖల బాధ్యతలను స్వీకరించనున్నారు.

## ఇండ్ల స్థలాల కోసం పేదల నిరీక్షణ ఇంకెన్నాళ్లు?

గుడిసె వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు






**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** పేదలు ఇండ్ల స్థలాల కోసం ఇంకెన్నాళ్లు నిరీక్షించాలని, పేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం హనుమకొండ మండలంలోని గుండ్ల సింగారంలో సిపిఐ ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసెలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివా సరావు సందర్శించారు. అనంతరం గుడిసె వాసుల సమావేశ సభ సిపిఐ జిల్లా సహాయ కార్య దర్శి తోట భిక్షపతి అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడు తూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక, దుర్భర జీవితం గడుపుతు న్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే లేని పరిస్థితి దాపురించిందని అన్నారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసి స్తున్న వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

**గుడిసెవాసుల కాలనీకి సురవరం పేరు**

ఈ సందర్భంగా ఎంతో పోరాట చరిత్ర కలిగిన గుండ్ల సింగారం గుడిసెవాసుల కాలనీకి సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి పేరును సభలో ప్రకటించారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, ఎన్ ఎ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మంచాల రమా దేవి, మునిగాల భిక్షపతి, బి. సంతోష్, కొట్టెపాక రవి, మాలోత్ శంకర్, మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని జన్మదినాన్ని పురస్కరించుకుని సభలో కేక్ కట్ చేయించి పూలబొకేలు అందించి శుభా కాంక్షలు తెలిపారు.

**మున్సిపల్ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తుతా**

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్, సఫాయి కార్మికుల వేతనాల పెంపు, ఇతర సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో లేవనెత్తుతానని సిపిఐ రాష్ట్ర కార్య దర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు హామీ ఇచ్చారు. శనివారం హరిత కాకతీయ హోటల్లో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న సఫాయి కార్మికుల వేతనాలు ఉంటాలని, ప్రైవేట్ కార్మికుల రిక్రూట్‌మెంట్ చేసుకోవాలని, రోడ్డు ప్రమాదంలో మరణించిన కుంబాలకు 25లక్షల రూపాయిలు చెల్లిస్తూ ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు మున్సిపల్ కార్మి కుల సమస్యలతో కూడిన వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచే విధంగా, ఇతర సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యలతో పాటు ఈ సమస్య లను అసెంబ్లీలో కూడా లేవనెత్తి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎఐటియుసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, టిఎమ్ ఆర్ పిఎస్, రాష్ట్ర అధ్యక్షులు బొట్ల బిక్షపతి మాదిగ, బొక్క ఏలియా, మున్నంగి రఘు, యం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కూనంనేనికి సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

సిఎం రేవంత్ రెడ్డికి

ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావుకి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి శని వారం జన్మదిన శుభాకాంక్షలు తెలియజే శారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు కూనంనేనికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షిం చారు. ఈమేరకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు సందేశాన్ని తెలంగాణ సిఎంఒ అధికార ట్విట్టర్ (ఎక్స్)లో పోస్ట్ చేశారు. అలాగే పుష్ప గుచ్ఛాన్ని కూడా పంపించారు. ఈ సంద ర్భంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూనంనేని సాంబశివరావు ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజాసేవలో మరింత నిమగ్నమయ్యేందుకు ఈ సందేశం మరింత స్ఫూర్తి కలిగిస్తుందన్నారు. వరంగల్ జిల్లా పర్యటనలో ఉన్న సాంబశివరావుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు శుభాకాం క్షలు తెలియజేశారు. వారందరికీ కూనంనేని సాంబశివ రావు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్మికులకు రూ.26వేల వేతనం ఇవ్వాలి



మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్

ఎం.డి. యూసుఫ్, ఎం.నరసింహా

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న పారిశుధ్య, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షుడు ఎండి. యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహా డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న పారిశుధ్య, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికుల టెండర్ల కాలపరిమితి ముగిసినా రాష్ట్ర ప్రభుత్వం నూతన టెండర్లను ఆహ్వానించకుండా కార్మికుల వేతనాలు పెంచకుండా కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు. హైద రాబాద్ హిమాయత్‌నగర్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో యూనియన్ రాష్ట్ర సమితి సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా యూసుఫ్, నరసింహా మాట్లాడుతూ గత మూడు సంవత్స రాల క్రితం టిఎస్ఎంఎస్ఐ డిసి టెండర్లను ఆహ్వా నించే సమయంలో కార్మికుల జీతాలను సక్రమంగా లెక్కించకుండా గందరగోళానికి గురి చేయటం జరిగిందని తెలిపారు. తద్వారా మూడు సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికులకు రూ.13600 రావాల్సిన ఉండగా, కేవలం రూ.11000 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. గత టెండర్ షెడ్యూల్‌లో జిఒ నెంబర్ 60 అని ప్రతిపా దించి, ఆ జిఒను కూడా అమలు చేయకుండా తక్కువ జీతాలకు పనిచేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వాధికారులపైన, సంబంధిత కాంట్రాక్టర్ల పైన లేబర్ అధికారులు తగిన చర్యలు తీసుకోవా లని యూసుఫ్, నరసింహా డిమాండ్ చేశారు. 2022 సంవత్సరంలో పిలిచిన టెండర్లు ఈ సంవ త్సరం ఏప్రిల్‌తో కాలపరిమితి ముగిసిందన్నారు. వెంటనే నూతన టెండర్లను ఆహ్వానించి, కార్మికు లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మిక చట్టం ప్రకారం కార్మి కులకు పండగ సెలవులు, జాతీయ, ఆర్జిత సెలవులు అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఏ ఒక్క ఆస్పత్రిలో కూడా ఈ చట్టాలను అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ వైద్య విధానపరిషత్ ఆస్ప త్రుల్లో పనిచేస్తున్న కార్మికులకు గత ఆరు నెల లుగా జీతాలు లేక అల్లాడిపోతున్న అధికారులు, కాంట్రాక్టర్లు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తు న్నారని విమర్శించారు. కనీస వేతనం రూ.26 వేలు, కార్మిక హక్కుల అమలు కోసం పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామన్నారు. యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.లక్ష్మి బాయి, ఉప ప్రధాన కార్యదర్శి హసీనా బేగం, యూనియన్ కార్యద ర్శులు పి.సురేష్, జయలక్ష్మి ,ఎస్.కిష్టమ్మ, వినోద్, షహీన్, కవిత, రేణుక, తులసి పాల్గొన్నారు.



## చేగువేరా పోరాటం స్ఫూర్తిదాయకం

సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జీవితాంతం పోరాటం నిర్వహించిన విప్లవకారుడు చేగువేరా అని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. చేగువేరా 87వ జయంతి సందర్భంగా శనివారం హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్‌లో చేగువేరా చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రపంచ విప్లవకారులకు చేగువేరా మార్గదర్శకులన్నారు. ఆయన పోరాటం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రపంచంలోనే అనేక దేశాలలో ముఖ్యంగా అమెరికాలోని సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా క్యూబా దేశంలో ఫెడరల్ క్యాస్ట్రో నాయకత్వంలో ప్రముఖ పాత్ర పోషించి, ఆ దేశంలో విప్లవం సాధించారని తెలిపారు. లాటిన్ అమెరికా దేశా లలో జరుగుతున్న సామ్రాజ్యవాదంపై పోరాటం నిర్వహించారన్నారు. ప్రపంచ యువతరానికి, విప్లవకారులకు, కమ్యూనిస్టులకు ఆయన స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యాలయ కార్యదర్శి ఎ.గోవిందరావు, కార్యాలయ ఇన్‌చార్జి బోయ శ్రీరాములు, ఒయు విద్యార్థి నాయకులు రహమాన్, విద్యార్థి నాయకులు ఆంజనేయులు, దశరథ, విజయ్‌కుమార్, సందీప్, శివకుమార్, అశోక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అంగన్‌వాడీలకు డిఎ వర్తింపజేయాలి

ప్రభుత్వం ఇచ్చిన హామీలను

వెంటనే అమలు చేయాలి

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు

చాడ వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అంగన్‌వాడి టీచర్లు, ఆయాలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యిందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి విమర్శించారు. రూ.18వేల వేతనం పెంచుతా మని, సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తా మని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా డీఏ పెంచుతామని ఇచ్చిన హామీలపై ఎదురుచూ పులే మిగిలాయన్నారు. శనివారం ఏఐటియుసి జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ కరీం నగర్‌లో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా సమావేశం ఎ.రజిత అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చాడ వెంకట రెడ్డి హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వంలో 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా 70 వేల మంది అంగ న్‌వాడీ టీచర్లు సమ్మె చేయడం జరిగిందని, సమ్మెకాలంలో గతంలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో పాటు అంగన్‌వాడీ టీచ ర్లకు రూ.18 వేల వేతనం పెంచుతామని, 3 శాతం ప్రతి సంవత్సరం డీఏ ఇస్తామని, ఇతర సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పారన్నారు. ఆ సమ్మెకాలంలో కాంగ్రెస్ పార్టీ అంగన్‌వాడీలకు అనేక హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక సాక్షాత్తు అసెంబ్లీలోనూ మంత్రి స్పష్టం చేశారన్నారు. ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవే ర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమ వుతుందని, ప్రభుత్వం సమస్యలు పరిష్కరించ కుంటే రాష్ట్రవ్యాప్తంగా ఏఐటియుసి ఆధ్వ ర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని హెచ్చరించారు. ప్రీ ప్రైమరీ స్కూళ్ల పేరుతో అంగన్‌వాడీలను అనేక వేదింపులకు గురిచేస్తూ జిల్లా అధికారులు ఆర్థిక ఇబ్బందుల పాలు చేస్తున్నారని, వీటిని వెంటనే అరిట్టాలన్నారు. అంగన్ వాడీ యూనియన్ నాయకులతో చర్చించి భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకో కుండా అధికారులు ఇష్టారీతిన చేయడం సరి కాదన్నారు. ఆచరణాత్మకంగా మార్పులు తీసు కురావాలని ప్రభుత్వానికి సూచించారు. ఇప్ప టికైనా ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వ ఉద్యోగులతో పాటు వారికి వేతనాలు, ఐఆర్‌ఏ పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు అధ్యక్షుడు సమ్మయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎ.రజిత, డి.రజిత, జిల్లా నాయకులు అనురాధ, రాజా దేవి, భారతి, విజయ, ధన, ఇందిర, రాజమణి, శారద, భూలక్ష్మి తదితరులున్నారు.

## ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి.. కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నేతలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అహ్మదాబాద్‌లో విషాదకరమైన విమాన ప్రమా దంలో విలువైన ప్రాణాలను కోల్పోవడం ఎయిర్ ఇండియా తప్పిదమే అని, కొన్ని సాంకేతిక సమస్యల దృష్ట్యా, చైనా ఇప్పటికే బోయింగ్‌కు వీడ్కోలు చెప్పిందని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నేతలు విజయ్ మల్లంగి, బుర్ర రాము గౌడ్, డాక్టర్ అన్సారీ, ఆఫస సలాం, డాక్టర్ సోలొమన్ రాజ్ అన్నారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఎయిర్ ఇండియా విమాన ప్రమాద మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆమ్ ఆద్మీ పార్టీ శ్రేణులు కొవ్వొత్తులు వెలిగించి వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రమాదంలో మరణించిన, వినాశకరంగా ప్రభావితమైన అన్ని కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆప్ నేతలు మాట్లాడుతూ విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదు ష్టకరమన్నారు. ఈ ప్రమాదానికి ఎవరు జవాబుదారి అని ప్రశ్నించారు. డిజిసిఏనా?, ఎయిర్ ఇండియానా?, భారత ప్రభుత్వమా? అని ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలతో చేయించిన పనులు, అటల్ సేతు ప్రారంభించిన తర్వాత పగుళ్లు, కొత్త రైల్వే స్టేషన్లు పైకప్పులు కూలిపోతున్నాయి, విమానాశ్రయాలు నీటి ఫౌంటెన్ లూమ్ మారుతున్నాయ న్నారు. మనదేశంలో జీవనం విలువ రోజురోజుకూ దిగజారిపోతోందన్నారు. ప్రస్తుత ప్రధాని మోదీ ప్రభుత్వం ఏ ప్రమాదం జరిగినా తమ తప్పును వేరే వారిమీద రుద్దడం పరిపాటి అయిందని విమర్శించారు. విమాన ప్రమాదానికి బాధ్యత వహించి కేంద్ర విమానాయన శాఖమంత్రి ఎర్రం రామ్మోహన్ నాయుడు రాజీనామా చేయాలని, విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు లక్ష్య నాయుడు, టి. రాకేష్ సింగ్, రాకేష్ రెడ్డి, రహమాన్ షరీఫ్ పాల్గొన్నారు.



## అలుపెరుగని పోరాటాలు...

ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గెరిల్లా పోరాట యోధుడు, ధైర్యశాలి, మూర్తీభ వించిన మానవత్వ విలువలు కలిగిన మహనీయుడు ఎర్నస్టో చేగువేరా అని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర అన్నారు. 'చేగువేరా 97వ జయంతి' సంద ర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్‌లోని సత్యనారా యణ రెడ్డి భవన్‌లోని ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో చేగువేరా చిత్రపటానికి శనివారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ క్యూబాలో జన్మించిన చేగువేరా కేవలం తన దేశానికే కాక అనేక దేశాలలో పర్యటించి పెట్టుబడిదారీ వ్యవస్థపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన గొప్ప యోధుడు అని వారు ఉద్ఘాటిం చారు. విప్లవం అనేది పక్వానికొచ్చినప్పుడు కిందపడే ఆపిల్ పండుకా దని,మనమే దానిని పోరాడి సాధించుకోవాలని అన్నారని, ముఖ్యంగా స్థానిక ప్రజలను చైతన్యవంతులను చేసి, వారిని విప్లవోద్యమం వైపు మళ్ళించకుండా విప్లవాన్ని విజయవంతం చేయడం అసాధ్యమని చేగువేరా చెప్పిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఎన్ని రాజకీయ అభిప్రాయాలు ఉన్నప్పటికీ, సైద్ధాంతిక విభేదాలు ఉన్నప్పటికీ అంతిమంగా ప్రజల విముక్తే విప్లవకారుని ధ్యేయం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్ల కంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ వెంకటేశ్వర్లు, నానబాల రామకృష్ణ, బిజ్జ శ్రీనివాసులు, టి.సత్యప్రసాద్, పేరబోయిన మహేందర్, శ్రీమాన్, కొండల్, రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లంకి మహేష్, ఉపేంద్ర, సల్మాన్ బేగ్, శివ కుమార్, రాజేష్, మహమూద్, మాజీద్, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనాకు సంఘీభావంగా.. 19న రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు

వామపక్ష పార్టీల నాయకుల సమావేశం నిర్ణయం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పాలస్తీనాకు సంఘీభావంగా ఈనెల19న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్ర మాలను నిర్వహించాలని వామపక్ష పార్టీల రాష్ట్ర సమావేశం నిర్ణ యించింది. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాతంత్రవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పాలస్తీనాకు మద్దతు తెలియజేయాలని వామపక్ష పార్టీల నాయకులు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ఎంబి భవన్‌లో తెలంగాణ రాష్ట్ర వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావే శానికి సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అధ్యక్షత వహించగా వామపక్ష పార్టీల నాయకులు పశ్యపద్మ(సిపిఐ), జూలకంటిరంగా రెడ్డి, (సిపిఐ(ఎం)), వేములపల్లి వెంకట్రామయ్య, కె.గోవర్ధన్(సిపి ఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ), రమేష్‌రాజా(సిపిఐ(ఎంఎల్) లిబరే షన్), మురహరి (ఎస్‌యుసిఐ(సి)) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దురహంకార మారణహోమ యుద్ధాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని, భారత ప్రభుత్వం పాలస్తీనా ప్రజలకు అండగా నిలువాలని, ఇజ్రాయిల్‌తో అన్ని సైనిక, భద్రతా సహకారాన్ని వెంటనే నిలిపివేయాలని సమావేశం డిమాండ్ చేసింది. అఖిల భారత వామపక్ష పార్టీలు, ప్రపంచ శాంతిని కోరు కునే ప్రజాస్వామ్య, లౌకిక శక్తుల పిలుపు మేరకు ఈ నెల 19న దేశ వ్యాపితంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించాలన్న పిలుపులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్ర మాలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. గత 20 నెల లుగా గాజాలో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ నిరంతర బాంబు, వైమానిక దాడులకు పాల్పడుతూ, మారణహోమాన్ని సృష్టిస్తూ, యుద్ధానికి పూనుకున్నదని వామపక్ష నాయకులు దుయ్యబట్టారు. యుద్ధంలో ఇప్పటికే దాదాపు 50వేల మంది మరణించారని, మౌలిక సదుపాయాలు,ఆసుపత్రులు, పాఠశాలలు, మహిళలు, పిల్లలు, శర ణార్థుల ఆశ్రయాలను లక్ష్యంగా చేసుకుని వేలాది మందిని పొట్టన పెట్టుకుంటున్నదని వామపక్షపార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఆహారాన్ని అందించేందుకు కూడా ఆటంకాలు కల్పి స్తున్నదన్నారు. అంతర్జాతీయ చట్టం, మానవహక్కులను కాలరాస్తు న్నదని వామపక్ష నాయకులు మండిపడ్డారు.

## హక్కుల సాధనకు బిసిలు ఉద్యమించాలి



కేంద్రం బిసి బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ / ఖైరతాబాద్ :** బిసిలంతా కులాలు పక్కన పెట్టి, హక్కుల సాధనకు సంఘటితమై ఉద్యమించాలని టిపిసిసి అధ్య క్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కులగణన శాస్త్రీయబద్ధంగా జరిగిందన్నారు. బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయరంగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్ట సభల్లో బిల్లులను ఆమోదించామని గుర్తుచేశారు. ఈ బిల్లులను కేంద్రప్ర భుత్వం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరారు. శనివారం హైదరాబాద్ నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐఎఎస్ పరికిపండ్ల నరహరి, హైకోర్టు న్యాయవాది పృథ్వీరాజ్ సింగ్ రచించిన 'ఒబిసిల పోరుబాట' పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్యతిథులుగా మహేశ్‌కుమార్‌గౌడ్‌తోపాటు ఎంపి ఈటెల రాజేందర్, ఎంఎల్‌సిలు అద్దంకి దయాకర్, దాసోజు శ్రవణ్ తదితరులు హాజరై, 'ఒబిసిల పోరు బాట' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తమ పార్టీ అధినేత రాహుల్ గాంధీ బిసి నినాదాన్ని భుజా నికెత్తుకొని జోడోయాత్ర చేపట్టారని, దీంతో దేశవ్యాప్తంగా చర్చ మొద లైందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బిసిలకిచ్చిన హామీని నిలబె ట్టుకొన్నామన్నారు. యువత పుస్తకాలు చదివి గత చరిత్ర తెలుసుకోవా లని, అప్పుడే భవిష్యత్తుకు ముందడుగు వేస్కోవచ్చని సూచించారు. ఎంపి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ సమాజహితం కోరుతూ ఐఎఎస్ అధికారి నరహరి 'ఒబిసిల పోరుబాట' పుస్తకం రాయడం అభినందనీ యమన్నారు. తెలంగాణ సమాజానికి ఈ పుస్తకం స్ఫూర్తిదాయకమ న్నారు. పుస్తక రచయిత ఐఎఎస్ నరహరి మాట్లాడుతూ ఒబిసిలంతా సంఘటితమై అధికారాన్ని చేజిక్కించుకోవాలని, అప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. దేశంలో 80 కోట్ల ఒబిసిల ఆశ యాలు, ఆశలు, సమస్యలు, వాటి పరిష్కారాలపై 'ఒబిసిల పోరుబాట' పుస్తకాన్ని రాశానని తెలిపారు. కేంద్రం జనగణలో కులగణన పై నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు, బడ్జెట్లో నిధులు, సంక్షేమ పథకాలు ఎవరికి ఏ వర్గానికి ఎంత అందుతున్నాయో తెలియాలంటే అది కులగణనతోనే సాధ్యమన్నారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో టిఎస్ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, తెలంగాణ వాటర్ రిసోర్సెస్ డెవల ప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వి. ప్రకాష్, రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు, రిటైర్డ్ ఐపిఎస్ పూర్ణచంద్రరావు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీని వాస్ గౌడ్‌లు పాల్గొన్నారు.


**శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం, భద్రాచలం**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణా రాష్ట్రం. ఫోన్ నం.08743-232428

ఆర్.సి.నం.ఎ4/316/2025 | ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన | తేది: 06.06.2025

ది.01.07.2025 నుండి ది.30.06.2026 వరకు ఒక సం॥ర కాలమునకు ఈ దేవస్థానమునకు అవసరమైన **(1)** స్టేషనరీ, **(2)** మనీవాలీడ్, **(3)** బ్లేడులు & డెటాల్, **(4)** సి.సి. కెమెరా మెటీరియల్, **(5)** ఎలక్ట్రికల్ మెటీరియల్ మరియు **(6)** వాటర్ వర్క్స్ మెటీరియల్ మరియు **(7)** ది.16.07.2025 నుండి ది. 15.07.2026 వరకు 1 సం॥ర కాలమునకు నిత్యకళ్యాణ వస్త్రములు సరఫరా చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. **ఇ-టెండరు డాక్యుమెంట్స్ డౌన్‌లోడ్ తేది:** 16.06.2025 ఉదయం గం. 11.00ల నుండి, **టెండరు దాఖలు చేయు చివరి తేది:** 30.06.2025 ఉదయం గం. 11.00 వరకు, **టెక్నికల్ బిడ్ తెరచు తేది:** 30.06.2025 ఉదయం గం.11.30లకు, **ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది:** 30.06.2025 మధ్యాహ్నం గం. 12.00లకు.
ఇతర వివరములకు https://tender.telangana.gov.in మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును. లేదా ఈ కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.

సం/- ఎల్. రమాదేవి
కార్యనిర్వహణాధికారి

DIPR R.O. No. : 3520-PP/CL/ADVT/1/2025-26, Date: 13-06-2025



**తెలంగాణ ప్రభుత్వం,**
**ఉద్యోగులు మరియు శిక్షణ విభాగం**

JOB NOTIFICATION

| Sl.No. | Name of the Post | Number required | Qualification required for the post |
|---|---|---|---|
| 1 | PGT Commerce | 01 | Mcom,Bed |
| 2 | PGT Economics | 01 | MA, Bed |
| 3 | TGT Hindi | 02 | MA.Bed |
| 4 | TGT Maths | 01 | Msc, Bed |
| 5 | TGT Science | 02 | Msc, Bed |
| 6 | TGT Art | 01 | Msc, Bed |
| 7 | TGT English | 01 | MA, Bed |
| 8 | Counsellor | 01 | MA or Msc Psycology |
| 9 | Lab Assistant | 01 | MLT |
| 10 | ANM | 01 | BSc Nursing |
| 11 | Cook | 01 | Cooking Experience & SSC |
| 12 | Mess Helper | 01 | Cooking Experience & SSC |

పైన పేర్కొన్న ఉద్యోగాలు అవుట్సోర్సింగ్ ద్వారా ఏకలవ్య మోడెల్ స్కూల్ రాజన్న సిరిసిల్ల నందు ఉన్నవి. కావున అర్హులైన అభ్యర్థులు 14.06.2025 నుండి 18.06.2025 వరకు జిల్లా ఉపాధి కార్యాలయం నందు ధరకాస్తు చేసుకోగలరు.

సంతకం /- జిల్లా కలెక్టర్ గారి తరపున
జిల్లా ఉపాధి అధికారి, రాజన్న సిరిసిల్ల.

DIPR R.O. No. : 3603-PP/CL/ADVT/1/2025-26, Date: 14-06-2025



# ప్రపంచం
WORLD NEWS

## 24 గంటల్లో 220 మంది ఉక్రేన్ సైనికులు మృతి



**మాస్కో :** గడచిన ఇరవైనాలుగు గంటల్లో జరిగిన యుద్ధంలో 220 మంది ఉక్రేన్ సైనికులు మరణించారని రష్యా రక్షణమంత్రిత్వశాఖ ప్రకటించింది. కాగా 1200 మంది ఉక్రేన్ సైనికుల మృత దేహాలను ఆ దేశానికి అప్పగించింది శనివారంనాడు టాస్ వార్తాసంస్థ ఈ విషయం వెల్లడించింది. రష్యా తూర్పు విభాగం యూనిట్‌కు చెందిన ప్రతినిధి గోర్డెయేవ్ మాట్లాడుతూ, తాము నిర్ణయాత్మకంగా వ్యవహరించామని, తూర్పు ప్రాంతంలో కొమార్ గ్రామీన్ని విముక్తి చేశామని చెప్పారు. మలినోవ్‌కా, పొడుబ్నోవ్, గుల్యైపోలీ, షెవ్చెంకోలలో ప్రాదేశిక రక్షణ బలగాలు మూడు విభాగాలకు చెందిన బలగాలను, వాటి యాంత్రిక సామాగ్రిని ధ్వంసం చేశాయనీ, మానవ వనరులకు తీవ్రనష్టం కలిగించాయని చెప్పారు.

## అమెరికాతో చర్చలపై నిర్ణయం తీసుకోలేదు

### ఇరాన్ విదేశాంగశాఖ



టెహ్రాన్: అమెరికాతో ఆరో విడత అణు ఒప్పందంపై చర్చలకు వెళ్ళాలా? వద్దా? అనే విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ విదేశీమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి ఎస్మాయిల్ బకాయ్ చెప్పారు. అమెరికా అండదండలు లేకుండా ఇజ్రాయెల్‌అంతపెద్ద నిర్ణయం తీసుకుని తమ దేశంపై దాడులు చేసిందంటే తమకు నమ్మశక్యం కావడంలేదని ఆయన అన్నారు. మస్కట్‌లో చర్చలకు ఇరాన్ హాజరవుతుందా? లేదా? అనే విషయంపై అస్పష్టత ఉందన్నారు. నిర్ణీత ప్రకారం ఆదివారంనాడు (జూన్ 15) ఈ చర్చలకు ముహూర్తం నిర్ణయించారు. ఐనాగానీ, ఇజ్రాయెల్ తమపై దాడులు చేసిన తర్వాత ఇక అమెరికాతో చర్చలు ఏముంటాయని ప్రశ్నించారు. ఇజ్రాయెల్ దాడులు చేయడం ద్వారా ఇక ఇరాన్‌తో అణు ఒప్పంద చర్చలకు అర్థం లేకుండా పోయిందని, ఇందుకు అమెరికా పాలకులే కారణమని విమర్శించారు. ఈ చర్చలు అర్థరహితంగా మారాయన్నారు. ఎదుటిపక్షం ఇంత దారుణంగా ప్రవర్తించినప్పుడు ఇక ఈ చర్చలకు అర్థంలేదన్నారు.

ఓమన్ రాజధాని మస్కట్‌లో అమెరికా–ఇరాన్ మధ్య ఆరో విడత అణు ఒప్పంద పరోక్ష సంభాషణలు జరుగుతాయని ఓమన్ విదేశాంగమంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇందుకు రెండు దేశాలు అంగీకరించినట్లు పేర్కొంది. తర్వాత కొద్ది గంటల్లోనే ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులతో విరుచుకుపడింది. ఇప్పటివరకూ జరిగిన చర్చల్లో ఎలాంటి పురోగతీ లేకపోగా, ఇరాన్ సార్వభౌమాధికారానికి భంగం వాటిల్లే ఒప్పందాలకు తలొగ్గేది లేదని ఆ దేశ విదేశాంగమంత్రి అబ్బాస్ అఘూర్చి చెప్పారు. ఐతే శుక్రవారంనాడు ఇరాన్‌పై దాడులు చేసిన తర్వాత కూడా ట్రంప్ మాట్లాడుతూ, ఆరో విడత చర్చలు జరుగుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చర్చలకు లొంగిరాకపోతే ఇజ్రాయెల్ మరింత క్రూరమైన దాడులు చేస్తుందని కూడా ఆయన ఇరాన్‌కు హెచ్చరించారు.

# నీ మిత్రదేశ స్థావరాలపై దాడిచేస్తాం

టెహ్రాన్‌ను బూడిదచేస్తాం
ఇరాన్– ఇజ్రాయెల్ పరస్పర హెచ్చరికలు



**టెల్‌అవీవ్ :** ఇజ్రాయెల్‌ను రక్షించేందుకు సహకరిస్తే మధ్యప్రాచ్యంలో దాని మిత్రదేశాలకు ఉన్న సైనిక స్థావరాలపై దాడులు చేస్తామని ఇరాన్ శనివారంనాడు తీవ్ర హెచ్చరిక చేసింది. బ్రిటన్, అమెరికా,ఫ్రాన్స్ దేశాలకు తమ ప్రాంతంలో స్థావరాలపై దాడిచేస్తామని ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ బఘూరీ హెచ్చరించారు. అదేసమయంలో ఇజ్రాయెల్ కూడా ఇరాన్‌కు హెచ్చరిక చేసింది. ఇరాన్ గనుక ప్రతీకార దాడులు ఆపకపోతే ఆ దేశ రాజధాని టెహ్రాన్‌ను బూడిద చేస్తామని ఇజ్రాయెల్ రక్షణమంత్రి ఇజ్రాయెల్ కట్జ్ శనివారంనాడు హెచ్చరించారు. యుద్ధాన్ని కొనసాగిస్తామని రెండు దేశాలు తాజా ప్రకటన చేశాయి. శుక్రవారంనాడు ఇరాన్ 200 క్షిపణులను ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించిందనీ, వీటిల్లో చాలా వాటిని కూల్చివేశామని మంత్రి కట్జ్ చెప్పారు.

కాగా, శనివారం ఇరాన్ చేసిన క్షిపణి దాడుల్లో నలుగురు ఇజ్రాయెలీ పౌరులు మరణించారు. మరో 70 మంది గాయపడ్డారు. ఇరాన్ క్షిపణి దాడులతో టెల్‌అవీవ్ సహా ఇజ్రాయెల్ నగరాల్లో సైరన్లు మోగాయి. పలుచోట్ల భారీ ప్రేలుడు శబ్దాలు వినిపించాయి. ఉత్తర ప్రాంతంలో 11 చోట్ల పేలుడు శబ్దాలు వినిపించాయి. ఇరాన్‌తో సుదీర్ఘమైన యుద్ధానికి ఇజ్రాయెల్ ప్రజలు, సైన్యం సిద్ధంగా ఉండాలని కూడా ఆయన అన్నారు. కట్జ్ హెచ్చరికకు ఇరాన్ కూడా ప్రతిహెచ్చరిక చేసింది. మరణించిన ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఉన్నతాధికారుల స్థానంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన సైనిక అధికారులు ఇరాన్ లక్ష్యాలను ముందుకు తీసుకువెళతారని, ఇజ్రాయెల్ చేస్తున్న దాడులకు వారే ఒక ముగింపు పలుకుతారని సాయుధ దళాల ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ అబోల్ఫాజల్ షెకార్చీ చెప్పారు. నివాసిత ప్రాంతాలపై దాడులు చేశారన్న ఇజ్రాయెల్ ఆరోపణలను ఆయన తిరస్కరించారు. ఇజ్రాయెల్ ప్రారంభించిన యుద్ధంలో మొదటిరోజు ఇరాన్‌లో 78 మంది పౌరులు మరణించారు. మరో 320 మంది గాయపడ్డారు. దాడుల్లో బెన్‌గురియన్ విమానాశ్రయం ధ్వంసమైంది. ఇంతపెద్ద నేరం చేసిన ఇజ్రాయెల్ ఇక తప్పించుకోలేదని ఇరాన్ సర్వాధినేత ఆయెతుల్లా అలీ ఖొమైనీ హెచ్చరించారు.

ఇరాన్‌పై శుక్రవారం తెల్లారకముందుగానే చేసిన దాడుల్లో తొమ్మిదిమంది ఇరాన్ అణుశాస్త్రవేత్తలను హతమార్చామని ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడిఎఫ్) శనివారంనాడు ప్రకటించింది. ఈ తొమ్మిది మంది భౌతిక,రసాయనిక,అణుఇంజనీరింగ్ శాస్త్రవేత్తలకు దశాబ్దాల అనుభవం ఉందని, వారు పరిశోధనల్లో రాటు దేలారని పేర్కొంది. ఈ దాడుల్లో మరణించిన శాఏవేత్తలలో ఎక్కువమంది 2020లో ఇజ్రాయెల్ హత్యచేసిన ఇరాన్ అణు పితామహుడు మొహ్సేన్ ఫక్రిజాదే వారసులేనని ఐడిఎఫ్ ప్రకటించింది.

ఈ దాడుల్లో ముగ్గురు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఉన్నతస్థాయీ కమాండర్లు, ఆరుగురు అణుశాస్త్రవేత్తలు మరణించిన విషయాన్ని ఇరాన్ శుక్రవారంనాడే ధృవీకరించింది. కానీ ఐడిఎఫ్ మాత్రం కొత్త ప్రకటన చేస్తూ దాడుల్లో మరణించిన తొమ్మిదిమంది శాస్త్రవేత్తల పేర్లు కూడా విడుదల చేసింది. ఫరేదూన్ అబ్బాసీ (అణు ఇంజనీరు), మహ్మద్ మెహ్దీ తెహ్రాంచీ (భౌతికశాస్త్ర నిపుణుడు), సయీద్ బార్జీ (మెటీరియల్ ఇంజనీరింగ్), అమిర్ హస్సన్ ఫకాహీ (భౌతికశాస్త్ర ఇంజనీరు), అక్బర్ మొటలెబీ జదేహ్ (రసాయనిక ఇంజనీరింగ్ నిపుణుడు), అమిర్ హస్సన్ ఫకాహీ (భౌతిక శాస్త్ర నిపుణుడు), అబ్ద్ అల్ హమీద్ మినౌషెహర్ (రియాక్టర్ ఫిజిక్స్ ఇంజనీరు), మన్సూర్ అస్గారీ( భౌతికశాస్త్ర నిపుణుడు), అహ్మద్ రెఘా జోల్ఫాఘరీ దర్యానీ (అణు ఇంజనీరింగ్ నిపుణుడు), అలీ బఖౌయ్ ఖతిరిమి (మెకానిక్స్ నిపుణుడు) మరణించినవారిలో ఉన్నారు.

## ఈ దురాగతాన్ని ఉదాసీనంగా వదిలేయొద్దు : రష్యా

**మాస్కో :** ఇరాన్‌కు వ్యతిరేకంగా చేస్తున్న ఉద్దేశపూర్వక బలవంతపు ప్రచారాన్ని, ఇజ్రాయెల్ దాడులను రష్యా తీవ్రంగా ఖండించింది. ఈ దాడులవల్ల మధ్యప్రాచ్యంలో పరిస్థితులు మరింత దారుణస్థాయికి దిగజారిపోతాయనీ, ఇరాన్‌పై దాడి చేయడం ద్వారా ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందనీ, ఐక్యరాజ్యసమితి హక్కుల తీర్మానాన్ని ఉల్లంఘించిందని రష్యా విదేశీమంత్రిత్వశాఖ ప్రకటించింది. రాత్రివేళ ప్రశాంతంగా నిద్రపోతున్న ప్రజలపై ఎలాంటి రెచ్చగొట్టే చర్యలు లేకపోయినాగానీ, ఇజ్రాయెల్ చీకటి దాడులు చేసి అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందని, ఇదెంతమాత్రం సమ్మతించే విషయం కాదని విమర్శించింది. ప్రపంచాన్ని నాశనంచేసే ఇలాంటి దురాగతాలను అంతర్జాతీయ సమాజం ఊరికే చూస్తూ కూర్చోకూడదని ఆందోళన వ్యక్తం చేసింది. ఇలాంటి చర్యలు అంతర్జాతీయ భద్రతను ప్రమాదంలో పడేస్తాయని పేర్కొంది. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ గవర్నర్స్‌బోర్డులో ఇరాన్ వ్యతిరేక ఉన్మాదాన్ని సృష్టించి తీర్మానం చేయించిన పాశ్చాత్యదేశాలు ఈ దాడుల ద్వారా ఆ హానికరమైన విధానాల ఫలితాలను చవిచూస్తాయని హెచ్చరించింది. పశ్చిమ జెరూసలెంలో ఆధిపత్యం సాధించడానికి ఉద్దేశపూర్వకంగా ఈ మార్గం ఎంచుకున్నట్లుందని విమర్శించింది. ఐఎఇఎ అనుసరిస్తున్న కీలకపాత్ర, ఈ దాడుల ద్వారా వస్తున్న రేడియేషన్ ప్రభావం వంటి పరిణామాలను రష్యా నిశితంగా గమనిస్తోందని ఆ దేశ విదేశాంగమంత్రిత్వశాఖ పేర్కొంది. ఇరాన్‌లో రష్యా పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.ఇరాన్‌పై ఇజ్రాయెల్ భారీస్థాయిలో దాడులు చేయడంపట్ల చైనా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విధంగా ఇజ్రాయెల్‌దాడులు చేయడం వల్ల తీవ్ర పరిణామాలు సంభవిస్తాయని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ అన్నారు. ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, ఇరాన్ భద్రతను, ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘిస్తే తీవ్ర పర్యవసానాలు సంభవిస్తాయని, ఇలాంటి ఉల్లంఘన చర్యలను చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఇలాంటి ఉల్లంఘన చర్యలను చైనా ఎప్పటికీ సమర్థించబోదన్నారు.

## ఏం కావాలో అడగండి

(మూడవ పేజీ తరువాయి)

అవార్డ్‌ల ప్రదానోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. అవార్డుల ప్రదానోత్సవానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవ్వగా, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎఫ్‌డిసి ఎం.డి హరీశ్‌తో పాటు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, ఇతర అతిథులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తొలుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్ డిసి ఛైర్మన్ దిల్ రాజ్ , జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డుల పేరుతో అవార్డులను ఇవ్వగా, 2014 నుంచి ఆ ప్రక్రియ ఆగిపోయింది. మళ్లీ పదేళ్ల తర్వాత ప్రస్తుతం గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. కాగా 2014 సంవత్సరం నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటులు, దర్శకులు, టెక్నిషియన్లకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులను అందజేసింది. ఈ అవార్డ్ అనేక మంది ఆర్టిస్ట్‌లు ఆటపాటలతో అలరించారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం,ఎం కీరవాణి తన బృందంతో 'జయజయహే తెలంగాణ' గీతాన్ని ఆలపించారు. సినీనటులతో హైటెక్స్ ప్రాంగణం అంతా కోలాహలంగా మారింది. అవార్డుల అందజేసిన అనంతరం సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సినీ పరిశ్రమలను గౌరవిస్తూ, అందుకు అవసమైన వసతులను ఏర్పాటు చేస్తుందన్నారు. సినీ పరిశ్రమను ప్రొత్సహించాలనే ఉద్దేశంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 1964లోనే సినీ నటులకు, దర్శకులను, ఇతర కళాకారులకు నంది అవార్డుల పేరుతో ప్రొత్సహించిందని గుర్తు చేశారు. వివిధ కారణాల కారణంగా 14 ఏళ్ల క్రితం నుంచి అవార్డులను ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలనే ఉద్దేశంతోనే నంది అవార్డులను తెలంగాణ గద్దర్ పేరుతో ప్రారంభించామన్నారు. తెలుగు సినీ పరిశ్రమకు హైదరాబాద్ వేదిక అని మరోసారి సినీ ప్రముకులు నిరూపించారన్నారు.

**తెలంగాణ రేజింగ్‌లో సినీ పరిశ్రమలకు ఒక చాప్టర్ కేటాయిస్తాం**

'తెలంగాణ రేజింగ్ 2047'లో సినీ పరిశ్రమకు చాప్టర్‌ను కేటాయిస్తామని, అందులో సినీ పరిశ్రమ అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలను రూపొందించాలని సిఎం రేవంత్ రెడ్డి సినీ ప్రముఖులను కోరారు, 2047 సంవత్సరం నాటికి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి వంద సంవత్సరాలు పూర్తవుతాయని, అప్పటి వరకు భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను శాసించే స్థాయికి చేరుకోవాలని సిఎం ఆకాంక్షించారు. ఇందులో తెలంగాణ రాష్ట్రం త్రిట్రిలియన్ స్థాయికి చేరుకోవాలని, 2031 వరకు వన్ ట్రిలియన్‌కు చేరుకోవాలని అన్నారు. ఇందులో సినీ పరిశ్రమ గొప్ప పరిశ్రమగా రాణించాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని సిఎం అన్నారు. తాను మరో 22 సంవత్సరాలకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని,అప్పటి వరకు సినీ పరిశ్రమ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని, సినీ పరిశ్రమల అంతర్జాతీయంగా అభివృద్ధి చెందే విధంగా వసతులను కల్పిస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వంద శాతం ట్రిలియన్‌కు చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలలోని 85 కంపెనీలు కేవం ఒక హైదరాబాద్‌లోనే ఉన్నాయని తెలిపారు.

**గద్దర్ అంటే ఒక విప్లవం..:** గద్దరన్న అంటే ఒక విప్లవం,ఒక వేగు చుక్క, చైతన్యం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందెశ్రీ , గద్దర్ అందరికీ స్ఫూర్తి అని,ఆ స్ఫూర్తితో ప్రజలకు సంక్షేమ ఫలితాలను అందజేస్తామన్నారు. హైదరాబాద్ నగరంలోనే ఉన్నాయన్నారు. న్యూయార్క్, టోకియో, సౌత్ కోరియా, చైనా లాంటి దేశాలతో హైదరాబాద్ నగరం పోటీపడుతామని, అదే తమ విజన్ అని అన్నారు.

**ప్రముఖుల పేర్లతో అవార్డులు** : నందమూరి బాలకృష్ణకు ఎన్‌టిఆర్ నేషనల్ ఫిలీం అవార్డును,నటుడు విజయ దేవరకొండకు కాంతారావు ఫిలీం అవార్డును, మణిరత్నంకు పైడి జయరాజ్ అవార్డు, సుకుమార్‌కు బి.ఎన్.రెడ్డి అవార్డు, అట్లూరి పూర్ణచంద్రరావుకు నాగిరెడ్డి ,చక్రపాణి అవార్డు, యండమూరి వీరేంద్రనాథ్‌కు రఘుపతి వెంకయ్య,అవార్డు ప్రజాకవి కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డును అందజేశారు.గద్దర్ కుమారుడు సూర్యకిరణ్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరపున గద్దర్ ఫౌండేషన్‌కు రూ.3 కోట్లను మంజూరు చేస్తూ లేఖను సిఎం రేవంత్ రెడ్డి అందేజేశారు.

## ఐడిఎఫ్ కాల్పులు (మూడవ పేజీ తరువాయి)

400 ఆహార, సహాయ పంపిణీ కేంద్రాలు సుదూరంగా పనిచేస్తున్నాయి. వేలాది మంది ప్రజలు రేషన్ కోసం అనేక కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి వెళుతున్నారు. ఈ ప్రయాణమార్గంలో జరిగే కాల్పుల్లో వారు మరణిస్తున్నారు. మానవతా సహాయాన్ని కూడా ఇజ్రాయెల్–అమెరికాలు పాలస్తీనియన్లను నిరాశ్రయులను చేసి గెంటేసేందుకు ఒక ఆయుధంగా మార్చుకున్నాయి. ఈ ఏడాది మార్చి రెండో తేదీ నుండి గాజాలోకి మానవతా సహాయాన్ని వెళ్ళనీయకుండా ఇజ్రాయెల్ అడ్డుకుంది. ప్రపంచదేశాలు గగ్గోలు పెట్టడంతో అరకొర సరఫరాలు ఇటీవల నుండీ చేయడం ప్రారంభించింది. 21 నెలలుగా ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధంలో 55 వేలమంది పాలస్తినా ప్రజలు మరణించారు. మరో 15 వేల మంది శిథిలాల్లో ఉండిపోయారు. గడచిన మార్చి 18 నుండి ఇప్పటివరకూ దాదాపు ఐదు వేలమంది పాలస్తీనియన్లు మరణించారు. దాదాపు 20 లక్షల మంది పాలస్తినా ప్రజలు బయటనుండి వచ్చే అంతర్జాతీయ ఆహార సరఫరా మీదే ఆధారపడి జీవిస్తున్నారు.

## ఫోన్ ట్యాప్ చేశా

(మూడవ పేజీ తరువాయి)

విచారించింది. సంచలనం రేపిన ఈ కేసులో కొత్తగా రాజకీయ నేతల పేర్లు అధికారుల పేర్లు వెలుగులోకి వచ్చాయి. విచారణలో ప్రభాకర్ రావు కీలకమైన కొన్ని విషయాలను వెల్లడించినట్లు సమాచారం. ఫోన్ టాపింగ్ ఒపరేషన్ కోసం ఒక ఎస్ఒటిని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ టీమ్ రాజకీయ ప్రాధాన్యత వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని, ఫోన్ ట్యాపింగ్ చేశారని చెప్పారు. రాజకీయ నేతలు, వారి సన్నిహితులు, ఇతరులపై ట్యాపింగ్ జరుపుకున్నట్టు ఆయన ఒప్పుకున్నారు. తాము చేసిన ఫోన్ ట్యాపింగ్‌ను రివ్యూ కమిటీ ఆమోదించింది అని స్పష్టం చేశారు. ఆయనే కాదు రివ్యూ కమిటీ దగ్గర నుంచి వచ్చిన ఆదేశాల మేరకే పాల్పడినట్లు స్పష్టం చేశారు. ఈ కమిటీలో చీఫ్ సెక్రటరీ, ఇద్దరు సెక్రటరీ స్థాయి అధికారులు ఉన్నట్టు ఆయన చెప్పారు. ప్రభుత్వం మారిన తర్వాత హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేశామని అంగీకరించారు. డిసెంబర్ 2024లో ఎస్ఐబి కార్యాలయంలోని ఫోన్ ట్యాపింగ్ డేటాను నిల్వ చేసిన హార్డ్‌డిస్క్‌లను నాశనం చేశామని అంగీకరించినట్లు సమాచారం.

## జలదోపిడీ (మూడవ పేజీ తరువాయి)

జరగకముందే గోదావరి బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకావాలని డిమాండ్ చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ఎటువంటి పోరాటానికైనా బిఆర్ఎస్ కలిసి వస్తుందన్నారు. 'బనకచర్ల ప్రాజెక్ట్ పేరుతో ఎపి చేస్తున్న జల దోపిడి కుట్రలు' అనే అంశంపైన మాజీ మంత్రి హరీష్ రావు హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో శనివారం 'పవర్‌పాయింట్ ప్రజెంటేషన్' ఇచ్చారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ ఎపి ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా జల దోపిడీకి పాల్పడుతున్నప్పటికీ సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మౌనంగా ఉంటున్నారని ఆరోపించారు కెటిఆర్, బిఆర్ఎస్ నాయకులపైన అక్రమ కేసులు పెట్టడంలోనే సిఎం, మంత్రి బిజిగా ఉన్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రధానితో మాట్లాడి అక్రమ ప్రాజెక్ట్‌ను అడ్డుకోవాలని హరీశ్‌రావు సూచించారు. ఎపి జల దోపిడీపైన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని, ఈ అక్రమ ప్రాజెక్ట్ నిర్మాణంపైన సుప్రీం కోర్ట్‌లో న్యాయపోరాటం చేయాలని డిమాండ్ చేశారు. కేవలం రెండు టిఎంసిల బాబ్లీ ప్రాజెక్టు కోసం మహారాష్ట్రపైన చంద్రబాబు పెద్ద పోరాటాన్ని చేశారని, ప్రస్తుతం రెండు వందల టిఎంసిల బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలని? ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం కంటే పది రెట్ల నిధులను ఆంధ్రప్రదేశ్‌కే ఎక్కువగా ఇచ్చామని స్వయంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆంధ్రాలో చెప్పారన్నారు. కేంద్రంలో తనకు ఉన్న పరపతితో చంద్రబాబు పోలవరం నుండి నీళ్ళు మళ్లించి, కేంద్రం నుండి నదుల అనుసంధానం పేరుతో నిధులు తెచ్చుకుంటున్నారని, అయినప్పటికీ సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు కదలిక లేదని మండిపడ్డారు. బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు అసెంబ్లీలో తీర్మానం చేద్దామంటే అందుకు తాము సహకరిస్తామని, ఒక వేళ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే బిఆర్ఎస్ తరపున ప్రజా, న్యాయ పోరాటానికి సన్నద్ధమవుతామని హరీశ్‌రావు హెచ్చరించారు. గోదావరి బనకచర్లకు టెండర్లు ఆహ్వానిస్తుంటే ఎందుకు నోరు మెదపడం లేదని, కృష్ణా నీళ్ళు తాత్కాలిక ఒప్పందానికి మించి ఎపి తీసుకుపోతుంటే ఎందుకు మాట్లాడబోరని మండిపడ్డారు.

## బనకచర్లను అడ్డుకోండి

(మూడవ పేజీ తరువాయి)

ఎక్కడిదని నిలదీశారు. వాస్తవానికి గోదావరి నది జలాల వివాద పరిష్కార ట్రిబ్యునల్ ప్రకారం వరద నీరు అనే ప్రస్తావన లేనేలేదని, నది సరిహద్దుల్లో ఉండే రాష్ట్రాలకు సరి సమాన హక్కు ఉంటాయని ఉత్తమ్ స్పష్టం చేశారు. కేంద్రం తీసుకునే నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రాన్ని గందరగోళంలో నెట్టి వేస్తున్నాయని, నిబంధనల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ అంశంపై జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ అమలవుతుంటే, తెలంగాణ రాష్ట్రంలో నీటి కొరతతో బాధపడుతున్న ప్రాంతాలకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉన్నదని, ఈ ప్రాజెక్టును అనుమతించడమంటే అంతరాష్ట్ర నదీజలాల న్యాయమైన పంపకానికి విఘాతం కలిగించడమేనని ఉత్తమ్ ఆ లేఖలో పేర్కొన్నారు. 1980లో గోదావరి జలాల ఒప్పందాన్ని ఉల్లంఘించినట్టుగా అవుతుందని, గోదావరి జల వివాద ట్రిబ్యునల్‌ను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి దక్కాల్సిన గోదావరి నది వాటా హక్కును ప్రత్యక్షంగా ధిక్కరించడమేనని ఉత్తమ్ తన లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సిఎం ఈ ప్రాజెక్టు కోసం 2024, నవంబర్ 15న, డిసెంబర్ 29న కేంద్రప్రభుత్వాన్ని ఆశ్రయించారని వివరించారు. మొత్తం ఈ ప్రాజెక్టుకు అయ్యే వ్యయం రూ 80,113 కోట్లు కాగా గోదావరి నుండి కృష్ణా వరకు రూ 13,511 కోట్లు అవుతుందని,క్రిష్ణా నుండి బొల్లపల్లి రిజర్వారాయర్ కు రూ 28,560 కోట్లు ఖర్చు అవుతుందని ఉత్తమ్ తన లేఖలో వివరించారు. అలాగే బోళ్లపల్లి నుండి బనకచర్ల హెడ్ రెగ్యులెటరీకీ రూ 38,041 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. కేంద్ర జలవనరుల కమిషన్‌తో పాటు గోదావరికృష్ణా నది బోర్డులు 9 ఆపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుండానే ఈ ప్రాజెక్టు ప్రక్రియ ముందుకు సాగిందని ఆయన మండిపడ్డారు. జి.డబ్ల్యూ.డి.టి అవార్డు ప్రకారం చూసినా 1,486 టి.ఎం.సిలలో 968 టి.ఎం.సిలు తెలంగాణ రాష్ట్రానికి కేటాయించారని, ఈ నీటి వాటలలో తెలంగాణ కేటాయింపులకు కేంద్ర జల వనరుల సంఘం, గోదావరి నది మేనేజ్‌మెంట్ బోర్డు ఆమోదం కోసం వేచి చూస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులను ఎలా ప్రతి పాదిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్ వెనుకబాటు తనాన్ని అడ్డు పెట్టుకుని ప్రాజెక్ట్ కోసం కేంద్రాన్ని నిధుల కోసం వత్తిడి చేసిన అంశాన్ని జనవరి 22,2025న కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్‌తో పాటు ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌కు లేఖ రాసిన సందర్భన్ని ఉత్తమ్ ఆ లేఖలో ప్రస్తావించారు.

## నీరందేది

(మూడవ పేజీ తరువాయి)

చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ బాధ్యత ఇంజనీర్‌లదే అని నేడు తప్పించుకుంటున్నారని, ఇది అన్యాయమని అన్నారు. తుమ్మిడిహట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును మహారాష్ట్ర అనుమతి ఇవ్వలేదని, అందుకే కాళేశ్వరంకు మార్చామని, హరీష్ రావు అంటున్నారని, అలా అని జనాలను ముంచే ప్రాజెక్టు కడతారా అని ప్రశ్నించారు. 140మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టాలని మేము డిమాండ్ చేశామని, అక్కడ ప్రాజెక్టు నిర్మిస్తే అన్ని జిల్లాలకు సాగునీరు అందేదని చెప్పారు. కాళేశ్వరం నిర్మించాక ఒక చుక్కనీరు అదనంగా ఇవ్వలేదని, నేడు పంటలకు వచ్చేవి ఎల్లంపల్లి నీళ్లేనని చెప్పారు. భారతదేశం ఆర్థికంగా జపాన్‌ను దాటి నాల్గవ స్థానం ఆక్రమిం చిందని కేంద్ర సర్కార్ అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతుందని, కృత్రిమంగా పేదలు లేని దేశంగా చూపాలని ప్రయత్నిస్తున్నదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. అర్థికంగా దేశం అభివృద్ధి చెందితే అసమానతలు ఎందుకు పోలేదని, ప్రజలు పేదరికంలో ఎందుకు మగ్గుతున్నారని ప్రశ్నించారు.

**కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కగార్ ఆపరేషన్**

కేంద్ర ప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని, ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూనిస్టులను లేకుండా చేయాలని కలలు కంటున్నదని విమర్శించారు. కమ్యూనిస్టుల మృతదేహాలను చూసి కేంద్రం భయపడుతోందని, పోలీసుల కాల్పుల్లో చనిపోయిన నంబాల కేశవరావు మృతదేహాన్ని ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. మావోయిస్టులు తప్పు చేస్తే చట్టప్రకారం కేసులు పెట్టాలని, 2026 మార్చి నాటికి మావోయిస్టులను అంతం చేస్తామని చెప్పడం ఒక ఫ్యూడల్, గూండా, ఫాసిస్ట్ పాలనకు నిదర్శనం అని అన్నారు. మావోయిస్టులు లొంగిపోతామన్నా, చర్చలకు సిద్ధం అని ప్రకటించినా హతమార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, కానీ ఒక్క నంబాల కేశవరావును చంపితే దేశంలో కోట్లాది మంది స్పందించారని, అదీ కమ్యూనిస్టులకు ఉన్న మానవతావాదానికి నిదర్శనం అని అన్నారు. ఈ మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి , జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతస్థాయి ప్యానెల్ (మూడవపేజీ తరువాయి)

సమన్వయం చేస్తోందని, ప్రమాదం జరిగినప్పటి నుండి అధికార యంత్రాంగం అక్కడే ఉండి అవసరమైన అన్ని ప్రయత్నాలు, చర్యలను చేపడుతున్నారని, అందువల్ల డిఎన్ఎ పరీక్ష పూర్తయిన తర్వాత మృతదేహాలను సంబంధిత కుటుంబాలకు అందజేస్తారని మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ ప్రక్రియ కూడా వీలైనంత త్వరగా పూర్తవుతుందని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు. బోయింగ్ 787 సిరీస్‌పై విస్తృత నిఘా చేయాల్సిన అవసరం ఉందని తాము భావించామని నాయుడు అన్నారు. ఈ నేపథ్యంలో డిజిసిఎ ద్వారా 787 విమానాల్లో విస్తృత నిఘా చేపట్టాలని ఆదేశించామన్నారు.

**నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ**

విమాన ప్రమాదానికి గల కారణాలన విశ్లేషించేందుకు ప్రత్యేక అధికారులతో పాటు, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ వేశామని నాయుడు తెలిపారు. ఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేస్తారని మంత్రి అన్నారు. వారు సమావేశమై వివిధ వాటాదారులతో మాట్లాడటానికి, దర్యాప్తులో భాగంగా అవసరమైన ఇతర ముఖ్యమైన నిపుణులతో పాల్గొనడానికి, చర్చించడానికి మూడు నెలల కాలపరిమితిని విధించామని ఆయన పేర్కొన్నారు. బ్లాక్ బాక్స్ డీకోడింగ్ ద్వారా విమానం ప్రమాదానికి గురయ్యేటప్పుడు, అంతకు కొన్ని క్షణాల ముందు వాస్తవానికి ఏమి జరిగి ఉంటుందో లోతుగా తెలుస్తుందని ఎఎఐబి బృందం విశ్వసిస్తుందని ఆయన అన్నారు. తాము కూడా దాని కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని నాయుడు అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన అన్ని కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు. బాధిత కుటుంబ సభ్యులు అనుభవిస్తున్న బాధ, వేదనను నేను అర్థం చేసుకోగలనని చెప్పారు. 'ఇది చాలా విషాదకరమైన సంఘటన, అందరికీ చాలా భయంకరమైన ఘటన అని నేను పునరుద్ఘాటించాలనుకుంటున్నాను' అని ఆయన అన్నారు.

## లక్షల మంది (మూడవ పేజీ తరువాయి)

కూడా 23.33 లక్షలకు పైగా ఉంది. ఈ సంవత్సరం అర్హత సాధించిన అభ్యర్థులలో 7.2 లక్షలకు పైగా మహిళలు కాగా, 5.14 లక్షలకు పైగా పురుషులు ఉన్నారు. 529 మంది అర్హత సాధించిన అభ్యర్థులు విదేశీ పౌరులు కాగా, 405 మంది ఎన్ఆర్ఐలు, 606 మంది ఒసిఐ కార్డుదారులు ఉన్నారు. మొత్తం 720 మార్కులకు 73 మంది అభ్యర్థులు 651 నుండి 686 మార్కులు సాధించగా, 1,259 మంది అభ్యర్థులు 601 నుండి 650 మధ్య మార్కులు సాధించారు. ఉత్తర ప్రదేశ్‌లో 1.70 లక్షలకు పైగా, మహారాష్ట్రలో 1.25 లక్షలకు పైగా, రాజస్థాన్‌లో 1.19 లక్షలకు పైగా మంది విద్యార్థులు గరిష్ఠంగా అర్హత సాధించారు. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్అండర్ గ్రాడ్యుయేట్ (నీట్ యుజి) దేశంలోనే అతిపెద్ద ప్రవేశ పరీక్ష. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సంఖ్యా పరంగా ఎక్కువగా ఉంటారు. వైద్య కళాశాలల్లో ప్రవేశం కోసం ఎన్‌టిఎ ప్రతి సంవత్సరం నీట్ పరీక్ష నిర్వహిస్తుంది. ఎంబిబిఎస్ కోర్సుకు మొత్తం 1,08,000 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులలో సుమా రు 56,000, ప్రైవేట్ కళాశాలలలో సుమారు 52,000 సీట్లు ఉన్నాయి. దంతవైద్యం, ఆయుర్వేదం, యునాని, సిద్ధ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశా లు కూడా నీట్ ఫలితాలను ప్రవేశానికి ఉపయోగించుకుంటాయి. కాగా, స్కోర్ కార్డు కోసం అభ్యర్థులు తమ ఇ మెయిళ్లను చెక్ చేసుకోవాలని ఎన్‌టిఎ వెల్లడించింది. లేదంటే.. అభ్యర్థులు తమ వ్యక్తిగత లాగిన్ ద్వారా అప్లికేషన్ నంబర్ ఎంటర్ చేసి ఫలితాలను తెలుసుకోవచ్చు.

## విజిలెన్స్ విచారణ

(మూడవ పేజీ తరువాయి)

ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ కరీంనగర్ నగర సమితి ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని మానేరు రివర్ ఫ్రంట్, తీగల వంతెనను సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణం కోసం రూ.500 కోట్ల నిధులు మంజూరు చేయగా అందులో రూ.100 కోట్లు టూరిజం శాఖ, మరో రూ.100 కోట్లు నీటిపారుదల శాఖ నిధులు మంజూరు చేసిందని తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధి కోసం చేపట్టిన పనులు మధ్యలోనే ఆగిపోయాయని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో కరీంనగర్‌కు చెందిన ఎమ్మెల్యే, ఆనాటి బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ నేతృత్వంలో జరిగిన ఈ పనులు పూర్తిగా అవినీతిమయమై లోపబూయిష్టంగా జరిగాయన్నారు. తన అనుచరులైన వారిని, వారి కుటుంబానికి చెందిన వారిని కాంట్రాక్టర్లుగా, బినామీలుగా ఉపయోగించుకుని పనుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా పనులను అసంపూర్తిగా చేశారన్నారు. అప్పటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆగమేఘాలపై కరీంనగర్‌కు వచ్చి మానేరు రివర్ ఫ్రంట్ పనులను ప్రారంభించారని, కానీ నేటికీ పనులకు అతీగతీ లేదన్నారు. రివర్ ఫ్రంట్ ప్రాంతంలో నిర్మించిన చెక్ డ్యాములు పూర్తిగా నాణ్యత లోపంతో నిర్మించడం వల్ల వర్షాలకు ఎక్కడికక్కడ చెక్ డ్యాములు కొట్టుకుపోయాయని, నిర్మాణ లోపాలు ఉన్నటువంటి మానేరు రివర్‌ఫ్రంట్‌కు రెండు వందల కోట్లు రూపాయల నిధులను ఏ ప్రాతిపదికన విడుదల చేశారో నేటి ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. నిర్మాణ పనుల్లో జరిగిన అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే విజిలెన్స్ విచారణ చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. తీగల వంతెనను ఆనాటి రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు హడావుడిగా ప్రారంభించారని, 208 కోట్ల నిధులు వెచ్చించి కనీసం విద్యుత్ దీపాలు, రోడ్లు సరిగా వేయకపోవడం, వేసిన వీధి దీపాలు వెలగకపోవడం దారుణమన్నారు. నాడు ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో జిల్లా ఇంచార్జి మంత్రిగా నియామకమైనందున తక్షణమే జిల్లా అధికారులతో కేబుల్ బ్రిడ్జి మానేరు ఫ్రంట్‌పై సమీక్ష సమావేశం జరిపి అవినీతి అక్రమాలకు పాల్పడి నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతి ఎక్కడ జరిగితే అక్కడ సిపిఐ ప్రత్యక్షమవుతుందని, అవినీతి అంతమే సిపిఐ పంతమని, ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ చేపట్టకుంటే సిపిఐ చూస్తూ ఊరుకోదని, ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులో రూ.200 కోట్ల ప్రజాధనాన్ని మొక్కుబడిగా ఖర్చు చేసి నీటిపాలు చేసిందన్నారు. ప్రజాధనాన్ని సంక్షేమం కోసం కాకుండా కాంట్రాక్టర్ లబ్ది కోసం అప్పగించిన నాటి ప్రభుత్వంలో మంత్రి గంగుల కమలాకర్ కోట్లాది రూపాయల నిధులను దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఏ మేరకు అభివృద్ధి పనులు జరిగాయని, ఎంత అవినీతి జరిగిందని, ఎందుకు పనులు నిలిచిపోయాయనే విషయాలపై నిష్పక్షపాతంగా కాంగ్రెస్ ప్రభుత్వం తగిన విచారణ చేపట్టి బాధ్యులైన కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసు నమోదు చేసి ప్రజాధనాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. అవినీతిపై సిపిఐ పోరాటం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు కిన్నెర మల్లవ్వ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, కసిరెడ్డి మణికంఠరెడ్డి, బండ రాజిరెడ్డి, కంది రవీందర్ రెడ్డి, మచ్చ రమేష్, బామండ్లపల్లి యుగేందర్, నాయకులు గామినేని సత్తయ్య, నగునూరి రమేష్, కూన రవి, చెంచల మురళి, మామిడిపల్లి హేమంత్ కుమార్, సందీప్ రెడ్డి తదితరులున్నారు.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగించిన ఉడాయ్

**న్యూఢిల్లీ :** దేశంలోని కోట్లాది మంది ఆధార్ కార్డ్ యూజర్లకు ఉడాయ్ మరోసారి భారీ ఉపశమనం కలిగించింది. ఆధార్ కార్డులోని వివరాలను అప్‌డేట్ చేసుకునేందుకు గడువును మరోసారి పొడిగించింది. గతంలో జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆధార్ అప్‌డేట్‌కు చివరి తేదీ జూన్ 14 వరకు ఉండేది. కానీ, దాన్ని జూన్ 14, 2026 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఉడాయ్ ఈ విషయాన్ని వెల్లడించింది. దాంతో యూజర్లు మరో సంవత్సరం పాటు ఆధార్ తమ వివరాలను అప్‌డేట్ చేసుకునే సదుపాయం లభించనున్నది. ఈ నిర్ణయంతో లక్షలాది మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఉడాయ్ పేర్కొంది. ఆ ధార్‌ను ఎవరైనా యూజర్లు తమ తాజా సమాచారంతో అప్‌డే ట్ చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్లను 'మై ఆధార్' పోర్టల్ ద్వారా ఉచితంగా అ ప్‌లోడ్ చేసుకునేందు కు వీలుంది. ప్రస్తుతం ఉన్న డేటాలో ఏవైనా మా ర్పులుంటే చేసుకునేందుకు ఉడాయ్ అవకాశం కల్పిస్తున్నది. ఇం దులో భాగంగా యూజర్లు అడ్రస్‌ను ఉచితంగా మార్చుకోవచ్చు. వాస్తవానికి వివాహం జరిగినవారు.. వలస వెళ్లేవారు.. చిరునామా మారుతూ వస్తుంటుంది. ఈ క్రమం లో వీరికి ఉడాయ్ నిర్ణయం వీరందరికీ ఎంతో ఉపయోకరంగా ఉండనున్నది.

# బోయింగ్ 787 భద్రతా తనిఖీలు

### ప్రయాణాలు ఆలస్యం: ఎయిర్ ఇండియా



**న్యూఢిల్లీ :** బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాలను ఒక సారి పూర్తిగా భద్రతా తనిఖీలు పూర్తి చేసే ప్రక్రియలో ఉన్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) ఆదేశాలు మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు శనివారం పేర్కొంది. 'డిజిసిఎ నిర్దేశించిన వన్ టైమ్ భద్రతా తనిఖీలను పూర్తి చేసే ప్రక్రియలో ఎయిర్ ఇండియా నిమగ్నమైంది. ఎయిర్ ఇండియా బోయింగ్ 787 విమానాల్లో తొమ్మిదిపై అలాంటి తనిఖీలు పూర్తయ్యాయి. రెగ్యులేటర్ పేర్కొన్న గడువులోగా మిగిలిన 24 విమానాల భద్రతా తనిఖీల ప్రక్రియను పూర్తి చేసే పనిలో ఉన్నాం' అని ఎక్స్‌లో పేర్కొంది. కాగా, బోయింగ్ 787 విమానాల అదనపు భద్రతా తనిఖీల వల్ల, ముఖ్యంగా సుదూర అంతర్జాతీయ మార్గాల్లోని విమాన ప్రయాణాలు ఆలస్యం కావచ్చని ఎయిర్ ఇండియా తెలిపింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు ప్రయాణీకులు తమ విమాన షెడ్యూల్‌ను చెక్ చేసుకోవాలని సూచించింది. ఈ భద్రతా తనిఖీల వల్ల కలిగే ఆలస్యం లేదా రద్దు వల్ల ప్రభావితమైన కస్టమర్లకు డబ్బు వాపసు లేదా ఉచిత రీషెడ్యూలింగ్‌ను ఎయిర్‌లైన్ అందిస్తుందని వెల్లడించింది. మరోవైపు గురువారం అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై డిజిసిఎ స్పందించింది. జెనెక్స్ ఇంజిన్‌లతో కూడిన ఎయిర్ ఇండియాలోని బోయింగ్ 7878, 7879 విమానాల భద్రతను పూర్తిగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఇంధన వ్యవస్థలు, క్యాబిన్ ఎయిర్ కంప్రెషర్‌లు, హైడ్రాలిక్ సిస్టమ్‌లు, ఫ్లైట్ కంట్రోల్ సిస్టమ్‌ల తనిఖీలు, ఇంజిన్ సంబంధిత పరీక్షలు వంటి ప్రమాద నివారణ నిర్వాహణ చర్యలు చేపట్టాలని పేర్కొంది. జూన్ 15 నుంచి ఈ తనిఖీలు చేపట్టి ఆ నివేదికలను డిజిసిఎకు సమర్పించాలని ఆదేశించింది. అహ్మదాబాద్‌లో కూలిన ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి దారి తీసిన కారణాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు వెల్లడించింది.

### 274కు చేరిన విమాన మృతులు

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం ఘోర ప్రమాదానికి గురైన ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతోంది. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 274కు చేరినట్లు తాజాగా అధికారులు వెల్లడించారు. వీరిలో 241 మంది విమాన ప్రయాణికులు, సిబ్బంది కాగా.. నివాస సముదాయంలోని ప్రజలు కొంతమంది మరణించినట్లు తెలిపారు. గురువారం మధ్యాహ్నం 1.38 గంటలకు అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787–8 డ్రీమ్ లైనర్ విమానం ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే.అయిన క్షణాల్లోనే విమానాశ్రయానికి సమీపంలోని వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నివాస ప్రాంతం వద్ద కూలిపోయింది. దుర్ఘటన జరిగినప్పుడు విమానంలో 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు సహా 12 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో ఒక్క ప్రయాణికుడు గాయాలతో బయటపడగా మిగిలిన 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక, విమానం కూలిన ప్రాంతంలోని బిజె వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయం బాగా ధ్వంసమైంది. ఇందులో తొలుత 24 మంది మృతిచెందినట్లు సమాచారం రాగా.. ఇప్పుడా సంఖ్య 33కు పెరిగింది. దీంతో దుర్ఘటనలో మొత్తం మృతుల సంఖ్య 274కు చేరినట్లు అధికారులు వెల్లడించారు.

### విమాన ప్రమాద కారణాలు కనుగొన్నాక...

# భవిష్యత్తులో రక్షణకు చర్యలు

### వయనాడ్ ఎంపి ప్రియాంకగాంధీ విజ్ఞప్తి



వయనాడ్ / మలప్పురం (కేరళ) : అహ్మదాబాద్ విమాన ప్రమాదం సంభవించడానికిగల కారణాలు కనుగొన్న తర్వాత భవిష్యత్తులో ప్రయాణికుల ప్రాణాలను రక్షించేందుకు దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నదని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. ఆమె శనివారం తన లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడానికి రెండు రోజుల పర్యటన కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ విలేకరులతో మాట్లాడారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కోసం యావత్ భారతజాతి రోదిస్తోందన్నారు. మన దు:ఖంలో మనం అందరం ఐక్యంగా ఉండాలి. ప్రయాణికులు, వైద్య విద్యార్థులు సహా ఈ సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఇతరుల కుటుంబాలకు మనం అందరం సాధ్యమైనంత మేరకు మద్దతుగా నిలవాలి. అందరం కలిసికట్టుగా వారికి అండగా నిలవాలి అని ఆమె చెప్పారు. తప్పు ఎక్క డ జరుగుతోందనే విషయాన్ని కనుగొనడం కూడా చాలా ముఖ్యమైనదని కాంగ్రెస్ ఎంపి అన్నారు. ఆ తర్వాత వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్ట వద్ద ఎంసిఎఫ్ పబ్లిక్ స్కూల్ వద్ద నూతనంగా నిర్మించిన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ బిల్డింగ్‌ను ప్రారంభించిన వయనాడ్ ఎంపి ప్రియాంకగాంధీవాద్రా మాట్లాడుతూ ఈ సంఘటన మన ప్రాణాలకు సంబంధించి ప్రతీ క్షణం కూడా అత్యంత విలువైనదనే విషయాన్ని మనకు బోధిస్తున్నదన్నారు. ఆ విమాన ప్రమాదంలో నూతన భవిష్యత్తును ఆకాంక్షిస్తున్న పిల్లలు, తల్లిదండ్రులు, వారి తాతలు, మొత్తం కుటుంబసభ్యులు ఉన్నారన్నారు. వారి జీవితంలోని ప్రతీ అడుగులోనూ ఎవరో ఒకరు ఉన్నారని, అందులో తన జీవితాన్ని పూర్తిగా రాజకీయాలకే అంకితం చేసిన మాజీ ముఖ్యమంత్రి కూడా ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. టీవీలలో విమాన ప్రమాద దృశ్యాలను చూస్తున్న ప్రజల గుండెలు తల్లడిల్లాయని ప్రియాంకగాంధీ వాద్రా చెప్పారు.

# ఒడిశాలో పేలిన ఐఇడి..

### సిఆర్‌పిఎఫ్ అధికారి మృతి



**భువనేశ్వర్ :** ఒడిశాలోని సుందర్‌గఢ్ జిల్లాలో శనివారం ఉదయం ఘోరం జరిగింది. మావోయిస్టుల కోసం కూంబింగ్ నిర్వహిస్తుండగా ఐఇడి పేలింది. ఈ పేలుడు ధాటికి సిఆర్‌పిఎఫ్ అధికారి ప్రాణాలు కోల్పోయాడు. అప్రమత్తమైన ఒడిశా పోలీసులు.. ఐఇడి పేలిన పరిసర ప్రాంతాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. మృతి చెందిన సిఆర్‌పిఎఫ్ ఆఫీసర్‌ను ఎఎస్‌ఐ సత్యబాన్ కుమార్ సింగ్(34)గా గుర్తించారు. తీవ్ర గాయాలపాలైన కుమార్ సింగ్‌ను రూర్కేలాలోని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. కుమార్ సింగ్ స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని ఖుషినగర్ జిల్లా. రూర్కేలాలోని కే బాలంగ్ గ్రామ సమీపంలోని అడవుల్లో సిఆర్‌పిఎఫ్ జవాన్లు, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ పోలీసులు కలిసి కూంబింగ్ నిర్వహిస్తుండగా ఐఇడి పేలింది. ఈ ఘటన శనివారం ఉదయం 6 గంటలకు జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు.

### 7,400కు పెరిగిన

# కరోనా యాక్టివ్ కేసులు

### 87కు చేరిన మరణాలు

**న్యూఢిల్లీ :** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. నిత్యం వందలాది కేసులు వెలుగు చూస్తున్నాయి. గత 24 గంటల్లో 200కి పైగా కొత్త కేసులు నమోదయ్యాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి శనివారం ఉదయం 8 గంటల వరకూ దేశంలో 269 కొత్త కేసులు బయటపడ్డాయి. అత్యధికంగా కర్ణాటకలో 132 కేసులు వెలుగు చూశాయి. దీంతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 7,400కి పెరిగింది. అత్యధికంగా కేరళ రాష్ట్రంలో 2,109 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 1,437, పశ్చిమ బెంగాల్‌లో 747, ఢిల్లీలో 672, మహారాష్ట్రలో 613, కర్ణాటకలో 527 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఇక నిన్న ఒక్కరోజే తొమ్మిది మరణాలు సంభవించాయి. మహారాష్ట్రలో నలుగురు, కేరళలో ముగ్గురు, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున మొత్తం తొమ్మిది మంది మరణించారు. దీంతో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ కరోనాతో మరణించిన వారి సంఖ్య 87కు పెరిగింది. ఇక కరోనా వైరస్ నుంచి కోలుకున్న వారి సంఖ్య 11 వేలు దాటింది. ఇప్పటి వరకూ 11,967 మంది వైరస్ నుంచి కోలుకున్నారు.

### 13సార్లు ట్రంప్ బాకా ఊదినా...

# ప్రధాని ఇంకెప్పుడు పెదవి విప్పేది?

### కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జైరామ్‌రమేష్



**న్యూఢిల్లీ :** భారత్‌పాకిస్థాన్‌ల మధ్య తానే కాల్పుల విరమణను తీసుకువచ్చానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 13 సందర్భాలలో బహిరంగంగా బాకా ఊదారని, అయినప్పటికీ ప్రధాని నరేంద్రమోదీ ఆ వాదనలపై ట్రంప్‌ను నిలదీసేందుకు ఇంకెప్పుడు పెదవి విప్పుతారని శనివారం కాంగ్రెస్ ప్రశ్నించింది. ఈ రోజు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన 79 ఏళ్ల వయసును పూర్తి చేసుకున్నాడు. 2025 మే 10, 2025 జూన్ 13మధ్య ఆయన బహిరంగంగా 13వేర్వేరు సందర్భాలలో ఈ ప్రస్తావన తీసుకొచ్చారు. 3 వేర్వేరు దేశాలలో భారత్ పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణను నేనే తీసుకువచ్చానని బాకా ఊదారు. అందుకు అమెరికాతో వాణిజ్యాన్ని క్యారట్, కర్రలా ఉపయోగించి భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణను తీసుకురావడం జరిగింది అని కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి, ఇన్‌చార్జి కమ్యునికేషన్స్ జైరామ్ రమేష్ 'ఎక్స్'లో చెప్పారు. ఆయన (ట్రంప్) అయితే కావచ్చు. భారత్‌పాకిస్థాన్ రెండు దేశాలను సమానంగా చూస్తూ ప్రేమను కురిపించడం శోచనీయం అన్నారు. '@నరేంద్రమోదీ ఇంకెప్పుడు దీనిపై మాట్లాడతారో' అని కాంగ్రెస్ నేత జైరామ్ రమేష్ తన 'పోస్ట్'లో తెలిపారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోట్స్‌తో ఆ వాదనలను వినిపిస్తూ ఆయా సందర్భాల జాబితా, వివరాలను మీడియా రిపోర్ట్స్‌కు సంబంధాలకు అనుగుణంగా వ్యవహరించారు' అని జైరామ్ రమేష్ మీడియాకు 'ఎక్స్'లో పోస్ట్ చేశా రు. కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జైరామ్ రమేష్ శుక్రవారం మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన వాదనలను లెక్కలేనన్ని సార్లు వినిపించినా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎందు కు నిశ్శబ్దంగా ఉన్నారని ప్రశ్నించిన విషయం తెలిసిందే. భారతదేశం అహ్మదాబాద్‌లో కుప్పకూలిన విమాన ప్రమాద విషాద ఘటన బాధలో ఉన్నప్పటికీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కాల్పుల విరమణ వాదనలను మళ్లీ వినిపిస్తూనే ఉన్నారని రమేష్ చెప్పారు.

### ఈనెల 19న శుక్లా

# ఐఎస్ఎస్ యాత్ర ఖరారు



**న్యూఢిల్లీ :** రాకెట్‌లో సాంకేతిక లోపాలకారణంగా నాలుగుసార్లు వాయిదా పడిన భారత వ్యోమగామి శుభాంషు శుక్లా మొదటిసారి ఐఎస్ఎస్‌కు వెళ్ళే రోదసీయాత్రకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. సాంకేతిక లోపాలన్నింటినీ సరిదిద్దుకున్న ఫాల్కన్–9 వాహకనౌక ఈనెల 19వ తేదీన యాక్సియమ్–4 వ్యోమగాముల బృందాన్ని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానకి తీసుకువెళ్ళేందుకు సిద్ధమైంది. భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ (ఇస్రో) శనివారం నాడు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీశాఖసహాయ మంత్రి డా.జితేంద్రసింగ్ కూడా ఒక ప్రకటనలో, ఈనెల 19న శుక్లా ఐఎస్ఎస్ ప్రయాణం ఖరారైందని చెప్పారు. అమెరికా నాసా కేంద్రం కూడా ఈ వార్తలను ధృవీకరించింది. రష్యా అంతరిక్ష సంస్థ రాస్‌కాస్మోస్‌లోని ఇంజనీర్లతో కలిసి ఫాల్కన్–9లో లోపాన్ని సరిదిద్దారు. వ్యోమగాములు లోపలికి వెళ్ళి లీకేజీలను పరీక్షించారు. ఇంకా అదనపు రక్షణలు ఏమైనా అవసరమవుతాయా? అనే విషయాన్ని రాస్ కాస్మోస్ సంస్థ ఇంజనీర్లు కూడా పరిశీలించి దిద్దుబాట్లు చేశారు. ఇస్రో, యాక్సియమ్ స్పేస్, స్పేస్‌ఎక్స్‌లు సంయుక్తంగా ఒక సమావేశం నిర్వహించి ఫాల్కన్–9 రాకెట్‌లో లిక్విడ్ ఆక్సిజన్ లీకేజీ సమస్య విజయవంతంగా పరిష్కారమైందని తీర్మానించాయి. ఇక ఆ తర్వాత వచ్చే గురువారాన్ని తుది ముహూర్తం నిర్ణయించారు. నిర్ణీత ప్రకారం మే 29వ తేదీన భారత్,అమెరికా, హంగేరీ, పోలెండ్ దేశాలకు చెందిన నలుగురు వ్యోమగాములు ఐఎస్ఎస్‌కు బయలుదేరాల్సి ఉండగా ప్రయాణం సాంకేతిక లోపంవల్ల వాయిదా పడింది. తర్వాత జూన్ 8,10,11 తేదీలలో కూడా చివరి నిమిషాల్లో ప్రయాణాలు వాయిదా పడ్డాయి. స్పేస్‌ఎక్స్‌కు చెందిన వాహకనౌక ఫాల్కన్–9 రాకెట్‌లో లిక్విడ్ ఆక్సిజన్ లీకేజీ బయట పడటంతో 11వ తేదీన ప్రయాణం ఆగిపోయింది. రాకెట్‌ను నింగిలోకి పంపడానికి క్లీన్ చిట్ ఇచ్చేముందుగా యాక్సియమ్, స్పేస్‌ఎక్స్ నిపుణులు ఇస్రో బృందంతో చర్చలు జరిపి ఈ నిర్ణయం తీసుకున్నారు. నాసా మాజీ వ్యోమగామి, ఆక్సియమ్ హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ డైరెక్టర్ పెగ్గీ విట్సన్ సారథ్యంలో కమర్షియల్ మిషన్ కార్యకలాపాలలో భారత వ్యోమగామి శుక్లా కూడా పైలట్‌గా ఉన్నారు. రెండుసార్లు అంతరిక్షంలోకి వెళ్ళిన యూరోపియన్ స్పేస్ ఏజన్సీ ప్రాజెక్టు వ్యోమగామి, పోలెండ్ దేశీయుడైన స్లావోజ్ ఉజ్నాన్స్కీ విస్నియెవ్స్కీ , హంగెరీ దేశానికి చెందిన వ్యోమగామి టిబోర్ కపు 20వ తేదీన అంతర్జాతీయ అంతరిక్ష పరిశోధనా కేంద్రానికి చేరుకుంటారు. అక్కడే 14 రోజులు ఉండి వివిధ రకాల పరిశోధనలు చేస్తారు.

# జి-7 సదస్సుకు..ప్రధాని మోదీ

### ఆదివారం మూడు రోజుల పర్యటన షురూ
### కననాస్కిస్‌లో 16, 17న జరుగనున్న జి-7 సదస్సుకు మోదీకి ఆహ్వానం
### జి-7 మీటింగ్‌కు ముందే సైప్రస్, క్రొయేషియా సందర్శన



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం తన మూడు దేశాల పర్యటనను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మోదీ కెనడాలో జరుగనున్న జి7దేశాల సదస్సులో పాల్గొంటారు. సైప్రస్, క్రొయేషియా దేశాలను సందర్శించనున్న భారత ప్రధాని నరేంద్రమోదీ ఆ రెండు దేశాలతో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసే దిశగా కృషిచేయనున్నారు. 'భారత ప్రధానమంత్రి మోదీ క్రొయేషియాను సందర్శించడం ఇదే మొదటిసారి. ఈ సందర్శన ద్వైపాక్షిక సంబంధంలో ఒకగొప్ప మైలురాయి' అని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఇఎ) శనివారం ప్రకటించింది. మోదీని సైప్రస్ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్తోడౌలిడెస్ ఆహ్వానం మేరకు జూన్ 1516వ తేదీలలో మొదట సైప్రస్‌ను సందర్శించనున్నారు. రెండు దశాబ్దాలపైగా కాలంలో సైప్రస్‌ను భారత ప్రధానమంత్రి సందర్శించడం ఇది మొదటిసారి అని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.సైప్రస్ రాజధాని నికోషియాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆ దేశ ప్రెసిడెంట్ క్రిస్టోడౌలిడెస్‌తో చర్చలు జరుపుతారని, ఆ తర్వాత లిమస్సోల్‌లో బిజినెస్ లీడర్లను ఉద్దేశించి భారత ప్రధాని మాట్లాడతారని ఆ ప్రకటన తెలిపింది. తన పర్యటన రెండవ దశలో జూన్ 16 17తేదీలలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కెనడాలోని కననాస్కిస్‌లో జరుగనున్న జి7 సదస్సుకు కెనడా దేశ ప్రధానమంత్రి మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు హాజరుకానున్నారు. జి7సదస్సులో ప్రధానమంత్రులు పాల్గొనడం వరుసగా ఇది 6వసారి. ఈ జి7 సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జి7దేశాల నాయకులు, అక్కడకు చేరుకున్న ఇతర దేశాల నాయకులు, అంతర్జాతీయ సంస్థల అధిపతులతో కీలకమైన ప్రపంచ సమస్యల గురించి, ఇంధన భద్రత సహా సాంకేతికపరిజ్ఞానం, నవకల్పనలు, ప్రత్యేకించి ఏఐఎనర్జీ నెక్సస్, క్వాంటమ్ సంబంధిత సమస్యలపై చర్చించనున్నట్లు ఎంఇఎ తెలిపింది.ఈ శిఖరాగ్ర సదస్సులో భాగంగా ప్రధానమంత్రి అనేక ద్వైపాక్షిక చర్చలలో పాల్గొంటారని ఎంఇఎ ప్రకటన తెలియజేసింది. ఈ జి7దేశాలలో ప్రపంచంలో అభివృద్ధిచెందిన ఆర్థికవ్యవస్థలైన కెనడా, ఫ్రాన్స్, జర్మనీ,ఇటలీ,జపాన్, అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, యూరోపియన్ యూనియన్ ప్రాతినిథ్యం వహిస్తాయి.జస్టిన్ ట్రూడో అత్యున్నత పదవినుంచి నిష్క్రమించిన తర్వాత ఆర్థికవేత్త, రాజకీయాలలో నూతనంగా ప్రవేశించిన కార్నీ మార్చిలో కెనడా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ నెల ప్రారంభంలో కార్నీ ప్రధాని నరేంద్రమోదీకి ఫోన్‌కాల్ చేసి జి7దేశాల సమావేశానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భారత్‌కెనడా సంబంధాల గురించి వారు జరుపనున్న చర్చలు ఇరుదేశాల స్నేహాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లనుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ జూన్ 12న విలేకరులకు తెలిపారు. జూన్ 18న యురోపియన్ దేశ ప్రధానమంత్రి ఆండ్రెజ్ ప్లెన్‌కోవిక్ ఆహ్వానం మేరకు క్రోయేషియా సందర్శించనున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రధాని మినీస్ ప్లెన్కోవిక్ తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు. ఆ తర్వాత మోదీ క్రొయేషియా అధ్యక్షుడు జొరాన్ మిలనోవిక్‌తో కూడా భేటీకానున్నారు.

# మధ్యప్రదేశ్‌లో ఎదురుకాల్పులు

### ముగ్గురు మహిళా నక్సలైట్లు సహా నలుగురు మృతి



**బాలాఘాట్ (మధ్యప్రదేశ్) :** మధ్యప్రదేశ్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మహిళలతోసహా మొత్తం నలుగురు మావోయిస్టులు మరణించారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఎక్స్ వేదికగా ఈ విషయం చెప్పారు. బాలాఘాట్‌జిల్లాలోని అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు శనివారం జరిపిన కాల్పుల్లో నక్సలైట్లు మరణించారు. వారి నుండి ఒక గ్రెనేడ్ లాంచర్, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్, రెండు 315 బోర్ రైఫిల్స్, ఇతర ఆయుధాలు, ఆయుధ సామాగ్రిని కూడా ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుండి స్వాధీనం చేసుకున్నారు. 2026 మార్చినెల నాటికి మధ్యప్రదేశ్‌లో నక్సలైట్లను పూర్తిగా నిర్మూలించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీజీ, హోంమంత్రి అమిత్ షాజీ నిర్దేశించిన లక్ష్యం సాధించడంలో ఒక ప్రధాన విజయం సాధించామని మోహన్ యాదవ్ తన పోస్టింగ్‌లో పేర్కొన్నారు. హాక్ దళాలు, జిల్లా దళాలు, సిఆర్‌పిఎఫ్ దళ ఋులు పచ్‌మదార్, కతేఝిరియా అడవులలో ఉమ్మడిగా గాలింపు చర్యలు చేస్తున్న సమయంలో నక్సలైట్లు ఎదురుపడినట్లు పేర్కొన్నారు. పెద్దసంఖ్యలో పోలీసు ఉన్నతాధికారులు, జవానులు ఈ గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని పేర్కొంటూ మావోయిస్టులను నిర్మూలిస్తున్నందుకుగాను పోలీసు బలగాలకు ఆయన అభినందనలు తెలియజేశారు. "హృదయపూర్వక అభినందనలు. ఈ విజయం సాధించిన అజేయమైన, సాహసవంతులైన సైనికులకు, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సీనియర్ పోలీసు అధికారులకు అభినందనలు'' అని ముఖ్యమంత్రి ఆ పోస్టింగ్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలాఘాట్ జోన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సంజయ్ కుమార్ పిటిఐ వార్తాసంస్థతో ఫోన్ ద్వారా మాట్లాడుతూ, కాల్పుల్లో మరణించిన నక్సలైట్లకు చెందిన పూర్తి వివరాలు తెలుసుకునే పనిలో నిమగ్నమైనట్లు చెప్పారు. ఇంకా గాలింపు కొనసాగుతోందన్నారు. జిల్లా కేంద్రం నుండి 40 కి.మీ దూరంలో రూప్‌ఝూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక ప్రదేశం నుండి ఆయన ఫోన్‌ద్వారా మాట్లాడారు. బాటాఘాట్ జిల్లాలో మావోయిస్టులకు బలమైన కేంద్రంగా ఉంది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లకు సరిహద్దు రాష్ట్రం.

### నీట్-2025 ఫలితాల్లో...

# శ్రీచైతన్య విద్యాసంస్థల 'విజయదుందుభి'

### ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సహా టాప్-10లోపు 5 ర్యాంక్‌లు కైవసం
### శ్రీచైతన్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ అకడమిక్ డైరెక్టర్ 'సుష్మ' హర్షం



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** భారతదేశంలో అండర్ గ్రాడుయేట్ కోర్సులైన ఎంబిబిఎస్, బిడిఎస్ తదితర కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) నీట్20225 (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (అండర్‌గ్రాడ్యుయేట్)పేరుతో నిర్వహిస్తున్న ప్రవేశపరీక్షల ఫలితాలలో శ్రీచైతన్య విద్యాసంస్థలు ఆల్ ఇండియా టాప్ ర్యాంక్‌లు సాధించి విజయదుందుభి మోగించింది. శనివారం నాడు వెలువడిన నీట్ 2025 ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఆలిండియా మొదటి ర్యాంక్‌ను తమ విద్యార్థి కవిష్ (జెఇఎన్ ఇడబ్ల్యుఎస్) దక్కించుకున్నారన్న వార్త తెలిసి శ్రీచైతన్య విద్యా సంస్థల్లో విద్యార్థులు, యాజమాన్యం అంబరాన్ని అంటే సంబరాలు జరుపుకున్నారు.అంతేకాకుండా ఆల్ ఇండియా 5వ ర్యాంక్‌ను దివ్య (ఎస్‌సి), 6వ ర్యాంక్‌ను మహమ్మద్ సమీర్ (ఒబిసి) , 8వ ర్యాంక్‌ను బి.ధీరజ్ కుమార్ (ఎస్‌టి), 10వ ర్యాంక్‌ను మాంగారి వరుణ్ (ఒబిసిఎన్‌సిఎల్) దక్కించుకున్నారని తెలిసి విద్యార్థులు, తల్లిదండ్రులు, యాజమాన్యం ఆనందడోలికల్లో మునిగితేలింది. ఆల్ ఇండియా టాప్ 10లోపు 5 ర్యాంక్‌లు కైవసం చేసుకుని శ్రీ చైతన్య విద్యాసంస్థలు విజయదుందుభిని మోగించడం ఎంతో ఆనందంగా ఉందని శ్రీ చైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ ఫలితాలు వెలువడిన అనంతరం మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. దేశంలోనే టాప్ స్థాయిలో గణతికెక్కిన అత్యున్నత ప్రతిభావంతులు, అనుభవజ్ఞులైన టీచింగ్ ఫ్యాకల్టీ అవిశ్రాంత కృషి, బోధనా సమర్థత, అనితర సాధ్యమైన ప్రోగ్రామ్స్, మైక్రో షెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్ అమలు చేయడంలో రాజీపడని శ్రీచైతన్య విద్యాసంస్థలకు ఆల్ ఇండియా టాప్ 10లోపు 5 ర్యాంక్‌లు దక్కి శిఖరాగ్రాన నిలిచేందుకు దోహదపడ్డ అంశాలని సుష్మ వివరించారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 100లోపు అత్యధిక ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులే సాధించడం గర్వకారణమన్నారు. నీట్2026కు సరికొత్త ఏఐ టెక్నాలజీతో నీట్ మెడికల్ లాంగ్ టర్మ్ శిక్షణ ఇవ్వబోతున్నామని, అందువల్లే నీట్ ప్రవేశాల శిక్షణ కోసం దేశవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు శ్రీచైతన్య విద్యాసంస్థల కోచింగ్‌నే ఎంచుకుంటున్నారని శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధనలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిని సుష్మ అభినందించారు. అనంతరం ఆల్ ఇండియా టాప్ ర్యాంకర్లను ఆమె పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించారు.

## విరబూసిన బ్రహ్మకమలం



ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ : హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హుడా సాయి నగర్ కాలనీ నందు సూదం పద్మ సాగర్ ఇంట్లో ఆదివారం వారి బ్రహ్మకమలం పువ్వు విరబూసింది. దీంతో కాలనీలోని మహిళాలు బ్రహ్మకమలం పువ్వు చూడడానికి భారీ వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతియేట మా ఇంట్లో దాదాపు ఆరు బ్రహ్మకమలాలు పూస్తాయని వారు పేర్కొన్నారు.

## చేవెళ్లలో జాతీయ రహదారిని మరమ్మతులు చేయండి



ప్రజాపక్షం/షాబాద్ : చేవెళ్లలో జాతీయ రహదారి బెంగుళూర్, బీజాపూర్ హైవే ను మర్మత్తులు చేయాలని సిపిఐ జిల్లా నాయకులు ప్రభులింగం, రామస్వామిలు అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఉన్న గుంతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రోడ్లని గుంతల మైయంగా మారడంతో చాల మంది ప్రయాణికులు ప్రమాదాలకు గురి అవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, నాయకులు మక్బుల్, జిల్లా మహిళ నాయకురాలు వడ్ల మంజుల, పెంటయ్య తదితరులు ఉన్నారు.

## జిఒ నం.118 బాధిత కాలనీల సమస్యలను పరిష్కరించండి

సిఎం రేవంత్‌రెడ్డిని కోరిన మధుయాష్కీ గౌడ్



ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ : ఎల్‌బినగర్ నియోజకవర్గంలోని జిఒ నం.118 బాధిత కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్ సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని సిఎం రేవంత్‌రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్, నాగోల్ డివిజన్ తదితర ప్రాంతాల్లో 2007 నుంచి రిజిస్ట్రేషన్ల సమస్య ఉన్న విషయాన్ని వివరించారు. ఎంపిగా మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్య వహించిన రేవంత్‌రెడ్డి రిజిస్ట్రేషన్ల సమస్య తెలుసునని గుర్తు చేశారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికల్లో లబ్ధి కోసం హడావుడిగా స్వార్థపూరితంగా జిఒ 118ను తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కరించకపోగా.. కొత్త సమస్యలు తెచ్చిపెట్టారని వివరించారు. అప్పటి సిఎం ఫోటోతో పాటు కన్వీనియన్స్ డీడ్‌లను అందజేశారని.. వాటి వల్ల ఇళ్లకు బ్యాంక్ లోన్లు రాకపోగా, ఆ భవనాలకు విలువ లేకుండా పోయిందని తెలిపారు. ఆ భవనాలను విక్రయించే పరిస్థితి కూడా లేదని పేర్కొన్నారు. సమస్యను ఉన్నతాధికారులకు వివరించి.. పరిష్కరించేలా తగిన ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా సిఎంను మధుయాష్కీ గౌడ్ కోరారు. ఈ మేరకు జిఒ నం.118 సమస్యను వివరిస్తూ పరిష్కరించాలని లేఖను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కామినేనిలో రక్తదాన శిబిరం



ప్రజాపక్షం/సరూర్‌నగర్ : వరల్డ్ బ్లడ్ డోనర్ డే సందర్భంగా కామినేని తలసీమియా పిల్లల కోసం ఒక విస్తృతమైన రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని కామినేని హస్పిటల్స్ పిడియాట్రిక్ విభాగం హెడ్, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ నరసింహారావు, బ్లడ్ సెంటర్ హెడ్ డాక్టర్ వివేకానంద, మార్కెటింగ్ గ్రూప్ హెడ్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణలో శనివారం నిర్వహించిన శిబిరంలో సుమారు 200 మందికి పైగా యువతి యువకులతో పాటు ఆసుపత్రిలో పనిచేసే అనేక మంది డాక్టర్లు, నర్సులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆసుపత్రి సామాజిక బాధ్యత పట్ల ఉన్న నిబద్ధతను చాటుకున్నారని వెల్లడించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఆసుప్రతి యాజమాన్యం హృదయపూర్వక కృజతజ్ఞతలు తెలిపి ధ్రువపత్రాలను అందజేశారు. 100 సార్లకు పైగా రక్తదానం చేసిన దయాకర్‌రెడ్డిని ప్రత్యేకంగా సన్మానించారు.

## అక్రమంగా ప్లాట్ కబ్జా చేసిన వారిపై చర్యలు

ప్రజాపక్షం/ఎల్‌బినగర్ : హస్తినాపురం డివిజన్‌లోని ఖాళీగా ఉన్న ఇతరుల ప్లాట్‌ను కొంత మంది వ్యక్తులు ముఠాగా ఏర్పడి పాత డ్యాక్యూమెంట్ ప్రకారం, నకిలీ డ్యాక్యూమెంట్ తయారు చేసి వారికే అమ్మినట్లుగా తయారు చేస్తూ, ఖాళీ ఉన్న ప్లాట్‌కు కబ్జాలు చేసి ఇతరులకు అమ్మి రిజిస్ట్రేషన్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం శ్రీరమణ కాలనీ ఫేస్1 సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎల్‌బి నగర్ సబ్ రిజిస్ట్రషర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అదేవిధంగా మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసినట్లు కాలనీ సభ్యులు తెలిపారు. హస్తినాపురం జడ్‌పిరోడ్‌లో ఉన్న శ్రీరమణ కాలనీ ఫేస్1లో సర్వే నెం 60లో కొన్ని ప్లాట్‌లు ఖాళీగా ఉన్నాయని, వాటిని కొంత మంది వ్యక్తులు అక్రమంగా కబ్జాలు చేసి తిరిగి రిజిస్ట్రేషన్ చేస్తున్నారని వారు ఆరోపించారు. గతంలో దాదాపు 14 ప్లాట్‌లు కబ్జాలకు గురైందని కాలనీ వాసులు ఆరోపించారు. గత సబ్ రిజిస్ట్రర్ ఎలా పత్రాలు చూడకుండా రిజిస్ట్రేషన్ చేశారని గతంలో కాలనీ వాసులు ఆరోపించారు. ఈ మధ్య కాలంలో మరింత కొంత మంది ముఠాగా ఏర్పడి ఆదే దందా చేస్తున్నారని వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు.

## నీట్ 2025లో ఫలితాల్లో 'రెసోనెన్స్' మరోసారి అద్భుత విజయం



ప్రజాపక్షం/శేరిలింగంపల్లి: నీట్ 2025 ఫలితాల్లో రెసోనెన్స్ హైద్రాబాద్ మరోసారి తన విద్యా ప్రతిభను రుజువు చేసుకుందని మా రెసోనెన్స్ విద్యార్థులు దేశ వ్యాప్తంగా అత్యుత్తమ ర్యాంకులు సాధించి భారత వైద్య రంగ భవిష్యత్తులో తమ స్థానం గుర్తింప చేశారని సంతోషం వ్యక్తం చేశారు. నీట్ 2025 ఫలితాలలో హరిణి శ్రీరామ్ 72వ ర్యాంక్ సాధించి చారిత్రాత్మక ఘనత సాధించారని రెసోనెన్స్ జూనియర్ కళాశాలల డైరెక్టర్ పూర్ణచంద్ర రావు తెలిపారు. ప్రతి ముగ్గిరిలో ఒక విద్యార్థి మెడికల్ సీటు సాధించడం ఏంతో గర్వ కారణామని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైద్రాబాద్‌లోని వివిధ రెసోనెన్స్ క్యాంపస్ల నుండి రెండు సంవత్సరాల నుండి విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకునేందుకు చేసిన కృషి, పట్టుదలకు నిదర్శనమన్నారు. కష్టపడి చదివి పట్టుదలతో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పుణ్యక్షేత్రాలకు ఆర్టీసి బసును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/ ఇబ్రహీంపట్నం : నాలుగు పుణ్యక్షేత్రాలకు టిజిఎస్‌ఆర్‌టిసి బస్‌ను సదువ్వియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం ఆర్టీసి డిపో మేనేజర్ వెంకటనర్సప్ప భక్తులకు పిలుపునిచ్చారు. శనివారం ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వెంకటనర్సప్ప మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఆర్టీసి డిపో ఆధ్వర్యంలో ఒకే రోజు నాలుగు పుణ్య క్షేత్రాలకు అనగా కీసరగుట్ట,యాదగిరి గుట్ట, స్వర్ణగిరి, చెరువు గట్టు దేవస్థానాల విహార యాత్రలకు బయలు దేరే భక్తులకు ఆర్టీసి బస్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.ఆర్టీసి బస్‌లో ప్రయాణించే భక్తులకు ఒకే రోజు ఉదయం 6 గంటలకు ఇబ్రహీంపట్నం నుండి బస్‌లో బయలు దేరి నాలుగు పుణ్య క్షేత్రాలు పర్యటించి భక్తులను ధర్మనాలు చేయించుకొని తిరిగి రాత్రి 10గంటలకు ఇబ్రహీంపట్నంలో వదిలి వేయబడుతుందని అన్నారు. 30మంది భక్తులు ఒకే చోట ఉంటే ఆర్టీసి బస్‌ను నేరుగా వారి సమీపంలోనికే పంపిస్తామని తెలిపారు.ఈ అవకాశాన్ని భక్తులందరు సదుప్వియోగం చేసుకోవాలని సూచించారు.ఆసక్తి గల భక్తులు అసిస్టెంట్ మేనేజర్ ఫోన్ నెంబర్: 798174556ను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు.

# సమోసా తయారీ కేంద్రం సీజ్

ఆహార పదార్థాల నాణ్యతప్రమాణాలపై జిహెచ్‌ఎంసి అధికారులు దృష్టి



ప్రజాపక్షం/హైదరాబాద్ : మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) ఇటీవల ఆహార పదార్థాల నాణ్యతప్రమాణాలపై దృష్టిసారించిన విషయం తెలిసిందే. జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశాలతో నగరంలోని మిఠాయి దుకాణాలతో పాటు అన్ని ఆహారపదార్థాల తయారు కంపెనీలపై తనిఖీలు చేస్తున్నారు. అందులో భాగంగా శనివారం గోల్కొండ ఫోర్ట్ వద్ద ఎలాంటి ఫుడ్ లైసెన్స్ లేకుండా నాణ్యతప్రమాణాలు లేకుండా సమోసాలు తయారు చేస్తున్న కేంద్రాన్ని జిహెచ్‌ఎంసి అధికారులు సీజ్ చేశారు. ఫ్లోర్‌పైనే పిండి వేసి, కల్తీ ఫుడ్ ఇంగ్రీడియంట్స్ వాడుతూ సమోసాలు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. మురుగు నీటి కాలువ పక్కనే ఉన్న సమోసా తయారీ కేంద్రానికి కనీసం డోర్ కూడా లేదని అధికారులు గుర్తించారు. ఇక్కడి నుంచి చాలా ప్రాంతాలకు సమోసలు సప్లై అవుతున్నట్లు, సైకిల్స్‌తో పాటు కిరాణ దుకాణాలకు ఇక్కడి నుంచి సరఫరా జరుగుతున్నట్లు గుర్తించారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కేంద్రాన్ని అధికారులు సీజ్ చేశారు. ఇలాంటి వాటిలో తయారు చేసే సమోసాలు తింటే అనారోగ్య పాలు అవ్వడం ఖాయమని అధికారులు అంటున్నారు. ఈ సందర్భంగా జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ మూర్తి రాజు మీడియాతో మాట్లాడుతూ వానాకాలంలో కల్తీ ఫుడ్ తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం స్వీట్ షాపులలో కల్తీ పెరుగుతుందని, ఈ నేపథ్యంలో నగరవ్యాప్తంగా 69 స్వీట్ షాపులలో తనిఖీలు చేశామన్నారు. వీటిలో నిబంధనలు పాటించని పలు స్వీట్ షాపులను సీజ్ చేశామన్నారు. కమిషనర్ ఆదేశాలతో ఆకస్మిక తనిఖీలు చేశామని తెలిపారు. బెంగాలీ స్వీట్స్‌తో పాటు పలు స్వీట్స్ తయారు చేసిన 24 గంటల్లోనే తినాలని, కానీ వాటిని స్టోర్ చేసి వారం రోజుల పాటు అమ్ముతున్నట్లు గుర్తించామని చెప్పారు. స్వీట్ షాప్‌లో అమ్మే వస్తువులకు ఎలాంటి లేబుల్, ఎక్స్‌పైరి డేట్ లేనట్లు గుర్తించామని, ఇకపై లేబుల్ ఖచ్చితంగా పెట్టాలన్నారు. మరోవైపు ప్రైవేట్ హాస్టల్స్ కిచెన్స్‌పై దాడులు నిర్వహిస్తున్నామన్నారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా అపరిశుభ్రమైన వాతావరణంలో కిచెన్, మెస్‌లు నిర్వహిస్తున్నట్లు ఉంటే నోటీసులు ఇచ్చి సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

సిపిఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

ప్రజాపక్షం/యాచారం : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని సిపిఐ(ఎం) పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య విమర్శించారు. శనివారం యాచారం మండల పరిధిలోని తమ్మలోనిగూడ గేటు సమీపంలోని సత్యనారాయణ గార్డేన్ పార్టీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల ముందు, కాంగ్రేస్ ,బిజెపి పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సిపిఐఎం పార్టీ ముందుండి పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా రాష్ట్ర బాధ్యులు పిట్టల రవి,సిపిఐయం మండల కార్యదర్శి నర్సింహ్మా, జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య, పి.బ్రహ్మయ్యతదితరులు పాల్గోన్నారు.

## మావోయిస్టులతో శాంతి చర్చలు నిర్వహించాలి

సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



ప్రజాపక్షం/కొత్తూరు : మావోయిస్టులతో శాంతి చర్చలు నిర్వహించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. శనివారం కొత్తూరు మండ ల కేంద్రంలో సిపిఐ గ్రామశాఖ మహాసభకు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ నల్లగుట్ట ప్రాంతంలో పోలీసులు నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపి వేయడంతోపాటు మావోయిస్టులతో శాంతి చర్చలు నిర్వహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఆవిర్భావించి వంద ఏళ్లు పూర్తి చేస్తున్న నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఆవిర్భావ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. సిపిఐ ఉద్యమాలు, పోరాటాల వల్ల దేశం, రాష్ట్రంలో పేద ప్రజలకు న్యాయం జరిగిందని గుర్తు చేశారు. కమ్యూనిస్టులు లేకపోతే ఈ దేశంలో ప్రజలను అదుకునే నాధుడే లేడని వివరించారు. పెట్టుబడిదారులు, భూస్వాములు, దళారీలు, దోపిడి దారులు ప్రజలను అనునిత్యం దోచుకుంటున్నారని, పాలకవర్గాలు, దోపిడిదారుల పక్షాన నిలబడుతున్నారని మండిపడ్డారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ మాట్లాడుతూ పేద ప్రజల ఆర్థికాభివృద్ధి కోసమే సిపిఐ గత వందేళ్లుగా పోరాలు చేస్తుందని వివరించారు. కమ్యూనిస్టులకు అధికారం ఉన్నా.. లేకపోయిన నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉంటారని వివరించారు. కమ్యూనిస్టులు లేకపోతే ఈ సమాజానికి భవిష్యత్ ఉందా అని ప్రశ్నించారు. కమ్యూనిస్టులు ప్రజా ప్రయోజనాల కోసం, సమాజ అభివృద్ధి కోసం, ప్రాణాలను సైతం ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఈ మహాసభలో సిపిఐ కొత్తూరు మండల కార్యదర్శి ఎండి షకీల్, కొత్తూరు కార్యదర్శి సంజీవ్‌కుమార్, సహా కార్యదర్శి జంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు డి.ఎల్లయ్య, అజ్మత్ అలీ, పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లివ్వాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్దుల జంగయ్య



ప్రజాపక్షం/కొందుర్గు: అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్దుల జంగ య్య డిమాండ్ చేశారు. శనివారం జిల్లేడు చౌదరిగూడ మండల పరిధిలోని చెన్నారెడ్డిగూడ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శాఖ సమావేశాన్ని లింగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్దుల జంగ య్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతు న్న పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పేదలకు ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంతో పూర్తిగా విఫలమయ్యారని, 200యూనిట్ల విద్యుత్ కొందరికే అమలు అవుతుందని, 500గ్యాస్ సైతం కొందరికే వస్తుందని వివరించారు. రేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబాల్లో మహిళలకు రూ.2500ఇస్తామని చెప్పినా నేటికి అమలు చేయలేదని ఆరోపించారు. ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న, భూమిలేని నిరుపేదలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని చెప్పి నేటికి ఇవ్వలేదని మండిపడ్డారు. రైతులందరికి రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి నేటి వరకు ఎంతమందికి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు వచ్చిందని వివిధ దశల్లో ఉన్న ఇండ్లను కూల్చి బెస్‌మెంట్ వరకు నిర్మించి వదిలేశారని వివరించారు. సకాలంలో నిధులు మంజూరు చేసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. నాలుడు విడుతల్లో కాకుండా ఒకేసారి నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. సిపిఐ గ్రామశాఖ నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామ శాఖ కార్యదర్శిగా రే.లింగం, సహాయ కార్యదరిద్శ కురువ రాజు, కార్యవర్గ సభ్యులుగా కె.జంగయ్య, కె.చంద్రయ్య, రమేష్, కమిటి సభ్యులుగా భీమయ్య, బుచ్చయ్య, మల్లయ్య, మణేమ్మలు పాల్గొన్నారు.

## హైతాబాద్ ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు కూల్చివేత!

ప్రభుత్వ భూములను కాపాడటమే రెవెన్యూ అధికారుల లక్ష్యం

తహసీల్దార్ అన్వర్




ప్రజాపక్షం/షాబాద్ : ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఇండ్లు నిర్మిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని షాబాద్ తహశీల్దార్ అన్వర్ అన్నారు. శనివారం షాబాద్ మండల పరిదిలోని హైతాబాద్ ప్రభుత్వ భూమి సర్వే నెం.8లో 42 ఎకరాల భూమిని సాగు చేసుకోమని రైతులకు అప్పటి ప్రభుత్వం హక్కుల ప్రతం అందజేశారు. ప్రభుత్వ భూమిలో కొందరు అక్రమదారులు రైతుల దగ్గర నుండి భూమి లీజుకు తీసుకోని అక్రమంగా కమర్శియల్ కట్టడాలు నిర్మించారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు అక్రమ కట్టడాలను తోలగించాలని గత మూడు రోజులుగా ఎంత చెప్పిన వినకపోవడంతో శనివారం అక్రమ కట్టడాలని తోలగించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ అన్వర్ మాట్లాడుతూ.. షాబాద్ మండలంలోని హైతాబాద్, చందనవెళ్లి, పెద్దవేడు, మద్దూర్ తదితర గ్రామాల్లో ప్రభుత్వ భూమిలో ఎలాంటి అక్రమ కట్టడాలు చేస్తే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైతాబాద్‌లో చాల మంది అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇండ్లు నిర్మిస్తున్నారని త్వరలోనే వారికి నోటిసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఖాజ, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోతున్న బాధితులను అదుకునేందుకు కృషి

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ప్రజాపక్షం/షాద్‌నగర్ : రోడ్డు విస్తరణలో ఆస్తులు కొల్పోయిన బాధితులను అదుకునేందుకు ప్రభుత్వంతో చర్చించనున్నట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు పట్టణ వ్యాపార సంస్థల యాజమానులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. షాద్‌నగర్ ముఖ్యకూడలి నుండి మున్సిపల్ కార్యాలయం వరకు రోడ్డు విస్తరణ చేసేందుకు ఇటీవల కాలంలో మార్కింగ్ చేశారని, దాంతో సెంటర్ నుండి 75ఫీట్ల వరకు తీసుకుంటున్నారని వ్యాపారస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఇంత పెద్ద ఎత్తున తీసుకుంటే తాము ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని, ఆస్తులు కొల్పోతున్న వారికి నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేయాలని కోరారు. కొన్ని కుటుంబాలు వ్యాపారంపైనే ఆదారపడి జీవనం సాగిస్తున్నారని, ఆది కొల్పోతే వారి కుటుంబం రోడ్డున పడే పరిస్థితులు నెలకొంటాయని తెలిపారు. ఇందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ రోడ్డు విస్తరణలో ఆస్తులు కొల్పోతున్న బాధితులకు ఎలాంటి నష్టం లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు. నష్టపరిహారం విషయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి చర్చించనున్నట్లు తెలిపారు. రోడ్డు విస్తరణ పనులకు వ్యాపారస్తులు పూర్తి స్థాయిలో సహాకరించేందుకు కృషి చేయాలని కోరారు. రోడ్డు చిన్నగా ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఏర్పడుతుందని, దాంతో వాహనాదారులు, ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు పలబట్ల రాంమోహన్‌రావు, గజవాడ నర్సింలు, కోట్ల రఘు, రవి, గోపాల్‌చారి, నాగిళ్ల ప్రభాకర్, నాగిళ్ల ప్రకాష్, గందె సురేష్, కమ్మదనం సుధాకర్, ప్రవీణ్, పల్వాటి శ్రీనివాస్, నర్సింలు, యంసాని శ్రీనివాస్, జి.శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు బాబర్‌ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, లింగారెడ్డిగూడ అశోక్‌లు పాల్గొన్నారు.

## భారత్‌ను అభివృద్ధి చెందిన దేశం చేయాలన్నదే కేంద్రం లక్ష్యం

మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్‌రావు



ప్రజాపక్షం/షాద్‌నగర్: భారత్‌ను ఆర్థిక దేశంగా అభివృద్ధి చేయాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ప్రధాన మంత్రి నరేంద్రమోడి అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్‌రావు వివరించారు. శనివారం సాయంత్రం షాద్‌నగర్ పట్టణంలోని ఎబి కాంప్లెక్స్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన 11ఏళ్లల్లో భారతదేశాన్ని ప్రపంచంలోనే 4వ ఆర్థిక దేశంగా అభివృద్ధి చేశారని వివరించారు. దేశంలో ఉన్న పేదరిక నిర్మూలన కోసం ఎన్నో పథకాలను తీసుకువచ్చి అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ప్రధాన మంత్రి చేస్తున్న అభివృద్ధిని పక్కన పెట్టి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ అసత్య ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 11ఏళ్లల్లో దేశం కోసం చేసిన సేవలను ప్రజలకు వివరించేందుకే తాము జిల్లాల వారిగా పర్యటనలు చేస్తున్నట్లు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రమూకలను మట్టి కరిపించిన ఘనత నరేంద్రమోదీదేనన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. దళిత గిరిజనులతోపాటు బిసి మైనార్టీలకు, ఓబిసి వంటి అన్ని వర్గాలకు కేంద్ర మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాటలతోనే కాలం వెలదీస్తుందే తప్పా ప్రజా సంక్షేమానికి ఏమాత్రం పాటుపడటం లేదని ఆరోపించారు. ఓబిసి రిజర్వేషన్ తీసుకువచ్చిన ఘనత నరేంద్రమోదీదేనన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. 2040నాటికి వికసిత్ భారత్ అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. జమ్ముకాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన ఘనత నరేంద్రమోదీదేనని, మూడు నెలల రేషన్ సరుకులు ఒకేసారి ఇస్తున్నామంటే పేదలపై తమకున్న అభిమానం ఏమిటనే గ్రహించాలని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తాను గతంలోనే ప్రభుత్వానికి పదే పదే చెప్పానని, తన మాటలను ఎవరు పట్టించుకోలేదని అన్నారు. పాలమూరు ప్రాజెక్టు పనులు చేయడంలో కాంగ్రెస్ ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్ఎల్‌బిసి పనులు ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పాలని, మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడమే తప్పా చేసిందేమి లేదని మండిపడ్డారు. కమీషన్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమంపై ఉండాల్సిన అవసరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బొక్కా నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర స్థాయి నేతలు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, నేతలు కక్కునూరి వెంకటేష్ గుప్తా, లక్ష్మీ కాంత్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ముగిసిన జాతీయ లోక్ అదాలత్

ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్: కేసుల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన జాతీయ లోక్ ఆదాలత్ ముగిసింది. శనివారం షాద్‌నగర్ కోర్టు సముదాయంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్, అదనపు జిల్లా న్యాయమూర్తి పి.ఆంజనేయులు, సీనియర్ సివిల్ జడ్జి స్వాతిరెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవిల అధ్యక్షతన జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ లోక్ ఆదాలత్‌లో 656డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను పరిష్కరించగా రూ.11లక్షల 78వేల 500లు జరిమాన వసూలు చేశారు. 259క్రిమినల్ కేసులు, రెండు సివిల్ కేసులు, రెండు బ్యాంక్ కేసులు పరిష్కరించగా క్రిమినల్ కేసులకు సంబంధించి రూ.5లక్షల 98వేల జరిమానగా వసూళ్లు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని, జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమంలో ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రత్యేక కోర్టు జడ్జిగా రవీంద్రసింగ్‌ను నియమించినట్లు, వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, పిట్టి కేసులు, మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానుల కేసులు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారి కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కక్షదారులకు త్వరగా న్యాయం చేకూర్చే విధంగా ఏర్పాటు చేయబడిన లోక్ ఆదాలత్‌ను వినియోగించుకొని కేసులను పరిష్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, డివిజన్‌లోని ఆరు మండలాల పోలీసులు, కోర్టు సిబ్బంది, పాల్గొన్నారు.



## కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఉత్తమ మార్గం

రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కర్ణకుమార్



ప్రజాపక్షం/సరూర్‌నగర్ : కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఉత్తమ మార్గం అని రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కర్ణకుమార్ అన్నారు. శనివారం కొత్తపేటలోని రంగారెడ్డి జిల్లా ప్రాంగాణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లాలోని అన్ని కోర్టు ప్రాంగాణాల్లో లోక్ అదాలత్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ జాతీయ లోక అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని, సెటిల్ చేసుకోవటం ద్వారా తాము సిబిల్ కేసులలో చెల్లించిన కోర్టు ఫీస్ కూడా తిరిగి పొందొచ్చు అన్నారు. మధ్యవర్తిత్వం ఒక మంచి వేధిక అన్నారు. లోక్ అదాలత్‌లో కేసు రాజీ అవ్వడం ద్వారా ఇరు వర్గాలు గెలిచినట్టె అన్నారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యధర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ పి.శ్రీవాణి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో 22 లోక్ అదాలత్ బెంచులు ఏర్పాటు చేయడం జరిగినట్లు పెర్కొన్నారు. ఇందులో రాజీకి ఆమోదయోగ్యమైన క్రిమినల్, సివిల్, చెక్‌బౌన్స్, మోటారు వాహన ప్రమా ద, కస్ట్యూమర్ కోర్టు కేసులతో పాటు ఫ్రీ లిటిగేషన్ కేసులు సుమారు 2,05,000 పైచిలుకు పరిష్కారించుకున్నట్లు తెలిపారు. అలాగే రూ. 5,24,82,919 వరకు నష్టపరిహారాన్ని కక్షిదారులకు ఇప్పించడం జరిగిందన్నారు. ఈ లోక్ అదాలత్‌లో పోలీస్, ఇన్సురెన్స్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పానెల్ అడ్వొకేట్స్, డిఎల్ఎస్ఎ సిబ్బంది సహాయసహకారాన్ని అందించినట్లు వెల్లడించారు.



# స్థానికం
REGIONAL NEWS
మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్

## ప్రభుత్వ స్థలాలు పరిశీలించిన కలెక్టర్



**ప్రజాపక్షం/మహబూనగర్ ప్రతినిధిః** నవోదయ స్కూల్, బస్ టెర్మినల్, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్సియల్ పాఠశాల ఐఐఐటి ఏర్పాటు కోసం శనివారం కలెక్టర్ విజయేందిర బోయి జడ్చర్ల మండలం పెద్దాయి పల్లి, మహబూబ్‌నగర్ రూరల్ మండలం ప్రభుత్వ మెడికల్ కళాశాల తిరుమల హిల్స్, మహబూబ్‌నగర్ బై పాస్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ఆర్‌డిఓ నవీన్, బాలానగర్ తాహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ డిటి దేవేందర్ తదితరులు ఉన్నారు.

## పేదలపక్షాన నిలబడేది ఎర్రజెండా



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** ప్రజల సమస్యలపరిష్కారంకోసమే ఆవిర్భవించిన ఏకైకపార్టీ సిపిఐపార్టీ అని సిపిఐరాష్ట్ర సమితిసభ్యులు వార్ల వెంకటయ్య, ఏఐటియూసి జిల్లా ప్రధానకార్యదర్శి శివశంకర్‌లు అన్నారు. శనివారం తాడూరు సిపిఐగ్రామశాఖ మహాసభ ఎనుపోతుల స్వామి, కురుమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం నూతనగ్రామశాఖ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తాడూరు గ్రామశాఖ సిపిఐపార్టీ నూతన కార్యదర్శిగా ఎనుపోతులస్వామి కురుమూర్తి, తాడూరు గ్రామశాఖ సిపిఐపార్టీ సహయ కార్యదర్శిగా గొర్లసత్యం, కార్యవర్గసభ్యులుగా పెద్దకుర్మయ్య, గడ్డంరాములు, గొర్లరామచంద్రయ్య, రాంచరణ్, వస్పరిరాములు, రమేష్, బుచ్చయ్య, గ్రామకమిటి సభ్యులుగా యాదయ్య, ప్రసాద్, దేవయ్య, శ్రీను, వెంకటస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పేదల సొంతింటి కల సాకారం



**ప్రజాపక్షం/ ధన్వాడ :** ధన్వాడ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రెండవ రోజు ఒకటన రెండవ మూడవ వార్డులో గల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ముగ్గు వేసి భూమి పూజ నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టెం మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతింటి కల సహకారం అవుతుందని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూస్తామని పేదోడు సొంటింట్లో ఆత్మగౌరవంతో బతకాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ధన్వాడ పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుసు ప్రభుత్వ చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేస్తామన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రామచంద్రయ్య, జట్రం లక్ష్మయ్య, నీరటి అశోక్, రైమన్ ఖాన్, పూజారి నర్సింలు, మాజీ మండల కోఆప్షన్ నెంబర్ తాజావుద్దీన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తకోట దయాకర్‌రెడ్డికి నివాళి



**ప్రజాపక్షం/మక్తల్‌:** మాగనూర్ మండల కేంద్రంలో మాజీ శాసనసభ్యులు దివంగత నేత కొత్తకోట దయాకర్ రెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా దయాకర్ రెడ్డి అభిమానులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ మక్తల్, దేవరకద్ర నియోజకవర్గాలు రెండు కళ్లుగా భావించి ప్రజల్లో చేరగని ముద్ర వేసి దేశంలో ఒకే పార్టీలో ఒండి భార్యాభర్తలు శాసనసభకు వెళ్ళిన ఘనత కొత్తకోట దయాకర్ రెడ్డి దంపతులది. కార్యకర్త స్థాయి నుంచి నాయకులుగా తీర్చిదిద్దారు. ఆయన తయారుచేసిన నాయకుల్లో నేడు మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఒకరు అని అన్నారు. సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తిప్పయ్య, ఉపసర్పంచ్ సుధాంజనేయులు, యాకుబ్ అలీ, పూంజనూర్ మహాదేవ్, వేణుగోపాల్, బివియన్ నరేష్, తాయప్ప, వాకిటి వాబి, మారెప్ప, టి. రమేష్, రవి, సురేష్, మహేష్, కృష్ణ రెడ్డి, పి. నర్సింలు , ఆంజనేయులు గౌడ్, మహాదేవ్, రాజు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్లు

**ప్రజాపక్షం/మద్దూర్‌:** మద్దూర్ పట్టణ కేంద్రంలోని ఓపెన్ స్కూల్ నందు అడ్మిషన్లు పొందవచ్చునని కోఆర్డినేటర్ టి.దాసు తెలిపారు. పదవ తరగతి చదవకుండానే అర్ధాంతరంగా చదువు ఆపేసిన విద్యార్థులు ఇంటర్ చదవడం విలుకాక, చదువు ఆపేసిన వారు, గ్రామాల్లో పదవతరగతి పూర్తి చేయని వారు, చదవడం రాయడం వచ్చినవారు, అనివార్య కారణాల వల్ల చదువు మధ్యలో ఆపేసిన వారు, ఆర్థిక ఇబ్బందులతో చదువు ఆపేసిన వారు, చదవాలని ఆశ ఉన్న ప్రతి ఒక్కరికి ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం ఉంది. మరిన్ని వివరాలకు సంప్రదించాలన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/నారాయణపేట్‌:** మక్తల్ పెన్షనర్లసంఘం అధ్యక్షుడు బి.గోపాలం అధ్యక్షతన శనివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మక్తల్ ఆధ్యర్యంలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడు బి.గోపాలం మాట్లాడారు.గత సంవత్సరం నుండి రిటైర్ట్ అయిన పెన్షనర్స్ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం గ్రహించి వారికి రావాల్సిన బెనిఫిట్స్ వెంటనే అందజేయాలని అధ్యక్షుడు బి.గోపాలం డిమాండ్ చేశారు. అలాగే ఐదు డిఏలలో ఒక డీఎను ప్రకటించడం చాలా అన్యాయమని కొత్త పిఆర్సిని వెంటనే అమలు చేయాలని, రిటైర్డ్ అయినా ఎంప్లాయిస్ కు కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఉచిత వైద్యం అందించాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ డబ్బులు అందించకుండా చాలా ఇబ్బందుల పాలు చేస్తుందని, పెన్షనర్స్ దాచుకున్న డబ్బులను రిటైర్మెంట్ తర్వాత చెల్లించకుండా ఇది చాలా సహించరాన్ని అన్యాయమని ఆయన పేర్కొన్నారు. మక్తల్ పెన్షనర్స్ ఈ నెలలో జన్మించిన అరుణ, శ్రీనివాసులు, నారాయణరెడ్డి, మల్లికార్జున్ బసవరాజ్, సురేందర్ సభ్యులకు బి.గోపాలం, భాస్కర్ శాలువలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో బి.సంజన, రాష్ట్ర నిర్వాహ కార్యదర్శి సూర్యప్రకాష్, తులసప్ప, నాగిరెడ్డి, నారాయణరెడ్డి, అరుణ, సూజాత, నర్సమ్మ, దేవేంద్రప్ప, సురేందర్ రాములు, పాషా తిప్పన్న, కిష్టయ్య గౌడ్, జగదీష్, మల్లికార్జున్, సయ్యద్ మౌలానా, అశోక్, 50 మంది సభ్యులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# పదేళ్లల్లో బిఆర్ఎస్ ఒరగబెట్టిందేమీ లేదు..

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధిః** గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు ఇరగాబెట్టింది ఏమీ లేదని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ మండలంలోని కోడూరు గ్రామంలో మహబూబ్ నగర్ గ్రామీణ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ప్రొసిడింగ్స్ పత్రాలను కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను ఒక్కోటిగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. మనిషి తన జీవిత కాలంలో సొంత ఇల్లు కట్టుకోవాలని ఆశపడతాడని ఆ ఆశను ప్రజా ప్రభుత్వం నెరవేర్చుతుందని స్పష్టం చేశారు. ఇండ్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రజా ప్రభుత్వం మిత్తీలు కట్టు కుంటూనే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేరుస్తుందన్నారు. విడుదల వీరీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ళ దౌర్భాగ్యం చేత ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా పేదలకు నిర్మించి ఇవ్వలేదని బిఆర్ఎస్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం మహబూబ్ నగర్ నియోజకవర్గానికి 300 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. ఇల్లు రాలేదని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, మారేపల్లి సురేందర్‌రెడ్డి,నాయకులుసుధాకర్‌రెడ్డి, గోవింద్ యాదవ్, వెంకటాపూర్ శ్రీనివాస్‌యాదవ్ తదితరులున్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్లపై చర్యలు తీసుకోండి



**ప్రజాపక్షం/ జడ్చర్ల :** కొత్త తండా యందు గ్రామ కంఠ భూముల యందు అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి, ఆక్రమణకు గురైన భూములను పరిరక్షించాలని కొత్తతండా స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ తీరుపై జడ్చర్ల పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలిపారు. కొందరు అధికారులు అక్రమ రిజిస్ట్రేషన్లు చేయడంతో నిర్మాణాలను చేపట్టారన్నారు. ఈ నిర్మాణాలను అడ్డుకోవాలని గ్రామ పాలకవర్గం, గ్రామ సెక్రటరీ , సంబధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. కల్లబొల్లి కబుర్లు చెబుతూ పరోక్షంగా అక్రమ నిర్మాణాలకు సహకరించారని ఆరోపించారు. ఇప్పటికైనా గ్రామ కంఠ భూముల యందు అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి, ఆక్రమణకు గురి అయిన భూములను పరిరక్షించాలని డిమాండు చేశారు. నిరసన కార్యక్రమంలో వడ్యావత్ రమేష్ నాయక్, కొడవత్ ఉమ్ల నాయక్, మూడవత్ భద్రు నాయక్, వెంకటయ్య, నేనవత్ కిషన్ నాయక్, నేనవత్ చందర్ నాయక్, నేనవత్ శంకర్, నారాయణ, మంజునాథ్, నేనవత్ రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్, రమేష్ నాయక్, ఆనంద్, పాండు నాయక్, రవి కుమార్, హరీష్ నాయక్, రాజు నాయక్, విష్ణు, రాజేష్ నాయక్, అనిల్ నాయక్, వెంకటేష్, పన్ని బాయి, లచ్చి బాయి, రూప్లి బాయి, మానికి బాయి, దేవి బాయి, జమ్మా బాయి, సక్రి బాయి, ముత్యాలు, శాంతి, బుజ్జి, ఇమ్లి, వాలి, పీరి, కమల, మంగి, లలిత, శారద, రంగ బాయి, సోమని, అంజి, సువాలి, బుషీరా బేగం, సరోజ, స్వప్న, బుజ్జి, సునీత, హాస్లి, చంప్లి, శాంతి, లక్ష్మి , సోనాలి పాల్గొన్నారు.

## గర్భిణులకు మెడికల్ కిట్లు



**ప్రజాపక్షం/కల్వకుర్తిరూరల్ :** కల్వకుర్తి మండలంలోని కుర్మిద్ద తండాగ్రామంలో ఉప్పలచారిటబుల్‌ట్రస్టుచైర్మన్, తెలంగాణమిషన్‌భగీరథ మాజీవైస్‌చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు ఉప్పలవెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీస్త్రీలకు మెడికల్‌కిట్లని పంపిణీచేశారు. అదేవిధంగా మండలంలోని జంగారెడ్డిపల్లిగ్రామంలో గర్భిణీస్త్రీలకు మెడికల్‌కిట్లని పంపిణీచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ నాయకులు హన్మంతునాయక్, చింత ఆంజనేయులు, జంగయ్య, రవికుమార్, లక్ష్మిప్రసాద్, ఆశవర్కర్లు, రామునాయక్, లక్ష్మణ్‌నాయక్, సేవ్యనాయక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంపద కొల్లగొట్టడంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పోటీ

**ప్రజాపక్షం/ ధన్వాడః** ప్రభుత్వ సంపదను దోపిడీ చేయడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒక్కటేనని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాటి బీఆర్ఎస్ పాలనలో నారాయణపేట వ్యాప్తంగా ఇసుక మాఫియా , ప్రభుత్వ గుట్టల దోపిడీ యదేచ్ఛగా దోచుకున్నారని, నేటి కాంగ్రెస్ పాలనలో ఒండ్రు మట్టి, ఇసుక మాఫియా చెలరేగిపోతున్నారని మండిపడ్డారు. రెండు పార్టీల ఎజెండా ఒక్కటేనని కోట్లాది రూపాయలు, ప్రభుత్వ సంపదను దోపిడీ చేసి అదే సొమ్ముతో ఎన్నికల్లో పోటీ చేసి, ప్రజలను మోసం చేసి గెలుస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వాలు మారినా పాలించేది మాత్రం ఒకే సామాజికవర్గ దోపిడి దారులేనన్నారు. ఇలాంటి దోపిడీ పార్టీలను తరిమి కొట్టాల్సిందే అని, ప్రజలకు పిలుపునిచ్చారు.

## నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** పెద్దకొత్తపల్లి మండలపరిధిలోని కల్వకోల్ గ్రామంలో శనివారంసిపిఐశాఖ మహాసభ కల్వకోల్‌గ్రామంలో జరిగింది. ముఖ్యఅతిథులుగా సిపిఐజిల్లా కార్యవర్గసభ్యులు యేసయ్య, సిపిఐ మండలకార్యదర్శి బొల్లెద్దులశ్రీనివాసులు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి లక్ష్మి నారాయణ, సిపిఐగ్రామకార్యదర్శి కుర్మయ్య పాల్గొన్నారు. గ్రామకమిటిని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కృష్ణయ్య, సహాయ కార్యదర్శులుగా కర్తాలప్రకాష్, పూజారిశేఖర్, కోశాధికారి సంఘంబాలస్వామి, ఈకమిటికి సలహాదారు లక్ష్మి నారాయణ, గౌరవ సలహదారు చింతపల్లికుర్మయ్య,16మంది సభ్యులను ఎన్నుకున్నారు.

## లోక్ అదాలత్‌లతోనే సత్వర న్యాయ పరిష్కారం



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్‌ప్రతినిధిః** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లాలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా (24,713) కేసులు పరిష్కరించారు. ఈ కేసుల పరిష్కారం కోసం మహబూబ్‌నగర్ జిల్లా కోర్టులో 5 బెంచీలను, జడ్చర్ల కోర్టులో 2 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా జడ్జి కోర్టు లో మోటర్ వెహికిల్ యాక్సి డెంట్ కేసును నష్ట పరిహారం కోసం కక్షిదారులు దాఖలు చేశారు. ఈ కేసు నెం.457/2024లో నష్టపరిహారం రూ.50,00,000 గాను ప్రతివాది న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ వారి మధ్య అంగీకారం ప్రకారం రూ.33,00,000 రాజీ మార్గంలో పరిష్కరించడం జరిగింది. కక్షిదారుల న్యాయవాది అశోక్ గౌడ్ అవార్డును కక్షిదారులకు జిల్లా జడ్జి బి.పాపి రెడ్డి చేతుల మీదుల అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడవ అదనపు జిల్లా జడ్జి ఫ్యామిలీ కోర్టు ఆర్.శ్రీదేవి, జడ్జి పోక్సో కోర్టు టి.రాజా రాజేశ్వరి వి.ఈశ్వరయ్య, ఎఫ్ఎసి కార్యదర్శి, జిల్లా న్యాయ సేవా సంస్థ, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి జి.రాధిక, స్పెషల్ జైఎమ్ఎఫ్‌సి మొబైల్ కోర్ట్ జడ్జి మహమ్మద్ మునావర్ హుస్సేన్, ఎ.రవి శంకర్ స్పెషల్ జైఎమ్ఎఫ్‌సి ఎక్సయిజ్ కోర్ట్ జడ్జి, 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం ఎస్ కె,భావన, రెండవ క్లాస్ మేజిస్ట్రేట్ నిర్మల, శశిధర్, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పి.వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు పి.వి రమణ రెడ్డి, ఇన్సూరెన్స్ అడ్వకేట్స్, స్టాండింగ్ కౌన్సిల్స్, లోక్ అదాలత్ మెంబర్స్, కక్షిదారులు, అడ్వకేట్స్, పారా లీగల్ వాలంటీర్లు, అన్ని బ్యాంకులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టాస్కఫోర్స్ దాడుల్లో ఏడు టిప్పర్ల పట్టివేత



**ప్రజాపక్షం/ నారాయణపేట్ :** మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్రమంగా ఇసుక తరలిస్తుంటే టాస్క్ ఫోర్స్,మరికల్ పోలీసులు దాడులు నిర్వహించి 2 టిప్పర్ లను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మరికల్ ఎస్ఐ రాము తెలిపారు. అదేవి ధంగా ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు టిప్పర్లలో అక్రమంగా ఇసుక తరలిస్తేంటే టాస్క్ ఫోర్స్, ధన్వాడ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ముగ్గురు నిందితులపైనా, ఓనర్లపైరా ధన్వాడ ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను టాస్క్ ఫోర్స్, మాగనూరు పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేశామని మాగనూరు ఎస్ఐ అశోక్‌బాబు వివరించారు.

## నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి



**ప్రజాపక్షం/నారాయణపేట్‌:** నారాయణపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో డీఎస్పీ ఎన్ లింగయ్య డీఎస్పీ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షించారు.జిల్లాలో జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సీఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ మాట్లాడుతూ గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి. కేసులు చేధించాలి కేసుల్లో శిక్షల శాతం పెంచాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. అక్రమ ఇసుక రవాణా, గంజాయి. గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి. పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి చాలెంజిగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో సిఐ శివ శంకర్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, రాముడు, రాజు, మహేశ్వరి, స్టేషన్ రైటర్లు మొదలగువారు పాల్గొన్నారు.

## ఐదెకరాలకే రైతు భరోసా ఇవ్వాలి

**ప్రజాపక్షం/నారాయణపేట్‌:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చే రైతు భరోసా కేవలం ఐదు ఎకరాలు మాత్రమే ఇవ్వాలని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్ నర్సింహా విజ్ఞప్తి చేశారు. ఖరీఫ్, రబీ సీజన్ లో సరి అయిన సమయంలో రైతులకు వారివారి బ్యాంక్ ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేయాలని కోరారు. భూమి ఎన్ని ఎకరాలు ఉన్న కేవలం సాగు చేసిన ఐదు ఎకరాలకు మాత్రమే ఈ పథకం అమలు చేయడం వలన బీద రైతులకు న్యాయం జరుగుతుందని అలాగే ప్రభుత్వానికి కూడా ఆర్థిక భారం తగ్గుతుంది. తెలిపారు. ఫించన్లు, రైతు భరోసా, రేషన్ బియ్యం, ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించి అధికారుల పర్యవేక్షణలో ఉన్నతమైన విద్య, రాష్ట్రంలో ప్రజలందరికీ మంచి వైద్యం అందిస్తే చాలు ఈ ప్రభుత్వాలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోయారని గుర్తు చేశారు. అదేవిధంగా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# దేశంలో 11ఏళ్లలో జనరంజకమైన పాలన



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** దేశంలో భారతీయజనతాపార్టీ అధికారంలోకివచ్చి 11ఏళ్లు పూర్తయిన సందర్భంగా భారతీయజనతాపార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమం శనివారం కల్వకుర్తి మండలపరిధిలో బిజెపిపార్టీ కార్యాలయంలో కల్వకుర్తి బిజెపిమండల అధ్యక్షులు మట్టనరేష్‌గౌడ్ పార్టీపతాక ఆవిష్కరణ చేసి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్రనాయకులు మండికారిబాలాజి జ్యోతిప్రజ్వలనచేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈదేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి విశేషకృషివలన జిడిపిలో 4వస్థానానికి ఎగబాకడమేకాకుండా దేశంలోని 27కోట్ల మంది పేదప్రజలను పేదరికంనుంచి దూరంచేసి మధ్య తరగతి ప్రజలుగామార్చిన గొప్ప నాయకుడన్నారు. అంతేకాకుండా ప్రపంచదేశాలను ఉక్కిరిబిక్కిరిచేసిన కరోన రోగానికి వ్యాక్సిన్ అందించి ప్రపంచాన్ని కాపాడిన నాయకుడన్నారు. పహల్గామ్ తీవ్రవాదదాడిలో పాల్గొన్న ముష్కరమూకలకు , తీవ్రవాద అనుకూల పాకిస్తాన్‌కు సరైన బుద్ధిచెప్పి ప్రపంచానికి భారతదేశ యుద్ధశక్తిని తెలియజేశారని అన్నారు. కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా విమానప్రమాదంలో మరణించిన వారి కోసం మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం నూతనంగా ఎన్నికైనటువంటి పట్టణ కమిటి సభ్యులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి సూర్యకృష్ణగౌడ్, బిజెపి సీనియర్ నాయకులు బండలరామచంద్రారెడ్డి, జిల్లాకార్యదర్శి నారేడ్లశేఖర్‌రెడ్డి, మాజీ మండలఅధ్యక్షులు సురేందర్‌గౌడ్, మండల ప్రధానకార్యదర్శి శ్రీశైలం, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ శ్యాం సుందర్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు నోములరవీందర్‌రెడ్డి, బిజెవైఎం నాయకులు శివసేన, బూతు అధ్యక్షులు ఆనంద్, ఆంజనేయులు, విజయ్, సాయిబాబా, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రి, గద్వాల

## న్యాయవాది రామారావు మృతి బాధాకరం



**ప్రజాపక్షం/దేవరకొండ:** పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది వివి రామారావు మరణించడం బాధాకరం అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, సిపిఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డిలు అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని రామారావు స్వగృహంలో ఆయన పార్థివ దేహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, కృష్ణయ్య, దేవేందర్ తదితరులు ఉన్నారు.

## వాహన నియమ నిబంధనలు పాటించకపోతే చర్యలు

### సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె.నర్సింహ్మా

**ప్రజాపక్షం/సూర్యాపేట:** విద్యా సంస్థలు, పాఠశాలలు ప్రారంభమయ్యాయని పాఠశాలలకు విద్యార్థులు రవాణా చేసే వాహనాలు మంచి కండిషన్‌లో ఉండాలని, వాహనాల నిర్వహణలో నియమనిబంధనలు పాటించాలని, వాహనాల స్థితి గతులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని, లోపాలు సవరించుకోవాలని జిల్లా ఎస్‌పి కె.నర్సింహా అన్నారు. శనివారం జిల్లా ఎస్‌పి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యా సంస్థలకు విద్యార్థులను రవాణా చేస్తున్నటువంటి బస్సులు, వ్యానులు, ఆటోలు ఇతర రవాణ తరహాలో వాహనాలు ఏవైనా మంచి కండిషన్‌లో ఉంచాలని, వాటిని నడిపే డ్రైవర్లు మంచి నైపుణ్యం కలిగి క్రమశిక్షణతో వాహనాలు నడపాలని అన్నారు. వాహన సామర్థ్యానికి మంచి పిల్లలను రవాణా చేయవద్దని అన్నారు. వాహనాల్లో మ్యూజిక్ పరికరాలు ఉపయోగించవద్దని, అతివేగంగా వాహనాలు నడపవద్దని, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని, రోడ్డు క్రాసింగ్‌ల వద్ద అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థులను తీసుకొచ్చే క్రమంలో అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు పాటించాలన్నారు.

## పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దాలి

### మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలోనే మిర్యాలగూడ పట్టణాన్ని అత్యంత పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఉదయం 5గంటల సమయంలో మున్సిపాలిటీలో విధులు నిర్వహించే పారిశుద్ధ్య కార్మికుల పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత విషయంలో గతంలో మాదిరిగానే మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎప్పటికప్పుడు చెత్తను సేకరించి స్వచ్ఛ మిర్యాలగూడగా ఉంచాలన్నారు. పారిశుద్ధ్యం విషయంలో బాధ్యతగా పనిచేయలేని వారు విధుల నుంచి తప్పుకోవాలన్నారు. బాధ్యతగా పనిచేసే కార్మికులకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని, వారికి కావాల్సిన సదుపాయాలు కల్పిస్తానని హామి ఇచ్చారు. మిర్యాలగూడను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో హాస్టల్ భవన్‌పై నుండి పడిపోయిన విద్యార్థిని

### పరిస్థితి ఆందోళనకరం, చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలింపు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** అనుమానాస్పదస్థితిలో హాస్టల్ భవనం నుండి ఓ విద్యార్థిని పడిపోయిన సంఘటన శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కలకలం రేపుతోంది. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌కు తరలించారు. హాస్టల్ నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో ఉన్న నక్షత్ర లేడిస్ హాస్టల్‌లో మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన రెడ్డిమళ్ల జ్యోతి (18) ఓ ప్రైవేట్ కళాశాలలో డిప్లొమా ఫైనలీయర్ చదువుతూ 60 ఫీట్ రోడ్డులోని నక్షత్ర లేడిస్ హాస్టల్‌లో ఉంటుంది. ఈ విద్యార్థిని వారం రోజుల క్రితమే హాస్టల్‌లో జాయిన్ అయినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. హాస్టల్ భవనంలోని మూడవ అంతస్తుపైకి ఎక్కిన ఆమె ఫోన్ మాట్లాడుతూ భవనంపై నుండి జారిపడిందని చూసిన చుట్టుపక్కల వారు చెబుతున్నారు. జ్యోతి భవనంపై నుండి కాలు జారిపడిందా, లేకా కావాలనే దూకిందా అన్నది ఎవరికి అంతుచిక్కడంలేదు. ప్రమాదం జరిగిన వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చిన హాస్టల్ నిర్వాహకులు చికిత్స కోసం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి ఆమెను తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ తరలించారు. ఆమె చికిత్స పొందుతూ కోలుకుంటే తప్ప ఏ విషయమనేది తెలిసే అవకాశాలున్నాయి.

## కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కని మార్గం

**ప్రజాపక్షం/కోదాడ:** దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి మార్గమని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లోక్ అదాలత్‌తో కక్షిదారులకు డబ్బు, సమయం ఆదా అవుతాయన్నారు. రాజీమార్గమే రాజమార్గమని, కక్షలు, పట్టింపులకు పోయి కక్షిదారులు నష్టపోవద్దని సూచించారు. ఈ సందర్భంగా సివిల్, క్రిమినల్ కేసులతో పాటు రాజీ పడదగిన అన్ని కేసులు పరిష్కారం చూపారు. కోదాడలోని అన్ని కోర్టులలో క్రిమినల్ కేసులు 354, సివిల్ కేసులు 5, నేరం ఒప్పుకున్న కేసులు 45, బ్యాంకు కేసులు 65 ద్వారా 56 లక్షల జరిమాన ద్వారా 1లక్షా 90వేల నగదు, ఎస్‌టిసి కేసులు 764 ద్వారా 25వేల రూపాయల వసూలు అయినట్లు తెలిపారు. ఇలా వివిధ రకాల కేసులు మొత్తం 1233 కేసులు ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మెజిస్టేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కొడూరి వెంకటేశ్వరరావు, యడ్లపల్లి వెంకటేశ్వర్లు, హుస్సేన్, కానుగు మురళి, ఎపిపి సిలివేరు వెంకటేశ్వర్లు, లోక్ అదాలత్ సభ్యులు అర్వపల్లి పవన్‌కుమార్, ఆవుల మల్లిఖార్జున్‌రావు, సామ నవీన్‌కుమార్, గంధం కోదండపాణి, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# తవ్వీనాకొద్దీ మైనింగ్ అధికారుల అక్రమాలు

### ఇసుకట్రాక్టర్ల ఆన్‌లైన్‌లో కూడా చేతివాటం
### ఒక్క వాహనానికి రూ.రెండువేలు అక్రమ వసూళ్లు
### చేతికి మట్టి అంటకుండా కంప్యూటర్ ఆపరేటర్ల తోనే అంతా

**మైనింగ్ అధికారుల అక్రమాలు తవ్వీన కొద్ది బయటపడుతున్నాయి. సిమెంట్ పరిశ్రమలు మొదలు క్వారీలు, క్రషర్ మిల్లు, ఇసుక, మట్టి తరలింపు ఇటుక బట్టీల వ్యాపారుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న అధికారులు చివరకు ఇసుక తరలింపు కోసం ట్రాక్టర్ల ఆన్‌లైన్‌లో అనుమతుల్లో కూడా తమచేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నారు. ఒక్క వాహనానికి రూ.రెండువేలు ముట్టజెప్పితే తప్ప వాహన నెంబర్ ఆన్‌లైన్ చేయని పరిస్థితి. అధికారులు తమ చేతికి మట్టి అంటకుండా కంప్యూటర్ ఆపరేటర్లతోనే మైనింగ్ అధికారులు అక్రమదందాను కొనసాగిస్తున్నారు.**



**ప్రజాపక్షం/సూర్యాపేటప్రతినిధి:** ఇసుక అక్రమ తరలింపును అడ్డుకుని ప్రభుత్వం ఖజానకు ఆదాయం సమకూర్చుకునేందుకు రేవంత్ సర్కార్ సూర్యాపేట జిల్లాలో నూతనంగా ఇసుక రవాణా పాలసీని తీసుకవచ్చింది. జిల్లాలోని జాజిరెడ్డిగూడెంలోని మూసి పరివహక ప్రాంతం, నాగారం మండలంలోని బేరబోయినగూడెంలోని మూసివాగు, తిరుమలగిరి మండలంలోని బిక్కేరు వాగు, నూతన్‌కల్, మద్దిరాల సమీపంలోని పాలేరు వాగు, కోదాడలోని (కీసర)రామాపురం వాగు, అనంతగిరి మండలంలోని పాలేరువాగు, నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి మూసివాగు అధికారికంగా ఇసుక తరలింపుకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. ఇసుక అవసరం ఉన్న వారు ఆన్‌లైన్‌లో మైనింగ్ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే, వాహనాల ద్వారా వారికి అసరమైన ఇసుకను సరఫరా చేయడం జరుగుతుంది. ఇసుక తరలించేందుకు ఆయా ప్రాంతాలలోని ట్యాక్సీప్లేటు ఉన్న ట్రాక్టర్ డ్రైవర్ల నుండి దరఖాస్తులను ఆహ్వానించింది. ఇసుక రవాణ చేసే వారు రూ.20వేలు చలాన్ చెల్లించి మైనింగ్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. ఇలా దరఖాస్తు చేసుకున్న వాహనాల నెంబర్లను ఆన్‌లైన్ చేసి ఇసుక అవసరం ఉన్నవారికి ఇసుకను రవాణ చేయాలంటూ అధికారులు మైనింగ్ కార్యాలయం నుండి సమాచారం ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం కిలో మీటర్ల చొప్పున ఛార్జీ వేస్తూ ఇసుకను సరఫరా చేయడం జరుగుతుంది. ఇసుకను రవాణా చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 350 మంది పైగా వాహనదారులు ఇసుక రవాణా కోసం మైనింగ్ అధికారులకు దరఖాస్తు చేసుకోగా ఇప్పటికే అనుమతులు ఇవ్వడం జరిగింది. వీరే కాకుండా అనేక మంది వాహనదారులు ఇసుక రవాణా చేసేందుకు మైనింగ్ అధికారులకు దరఖాస్తులు చేసుకుంటూనే ఉన్నారు.

ఇసుక రవాణా కోసం దరఖాస్తు చేసుకున్న ట్రాక్టర్ డ్రైవర్లు అనుమతుల కోసం మైనింగ్ కార్యాలయం చుట్టు రోజుల తరబడి కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతి కోసం రూ.20వేల చలాన్ చెల్లించి దరఖాస్తు చేసుకున్న వారికి వాహనాల నెంబర్లను ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారు. రూ.రెండువేల రూపాయలు ఇస్తే తప్ప వాహన రిజిస్ట్రేషన్ చేయడంలేదని వాహనదారులు వాపోతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే నిబంధనల పేరుతో మరింత జాప్యం చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని వాపోతున్నారు.

మైనింగ్ అధికారులు తమ చేతికి మట్టి అంటకుండ కార్యాలయంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లతోనే అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇసుక రవాణా కోసం దరఖాస్తు చేసుకున్న ట్రాక్టర్ యాజమానులు మైనింగ్ కార్యాలయం చుట్టు రోజుల తరబడి తిరుగుతున్నా డబ్బులు ఇస్తే తప్ప ఆన్‌లైన్ చేయని పరిస్థితి. ఇదేమని ప్రశ్నిస్తే తమ పై అధికారులను అడగమని, తమకు ఇందులో ఎలాంటి సంబంధం లేదంటూ ఆపరేటర్లు చెప్పుకొస్తున్నారని దరఖాస్తు దారులు వాపోతున్నారు.

### వాహనాల రిజిస్ట్రేషన్‌కు డబ్బులు వసూలు చేయడంలేదు
### జిల్లా మైనింగ్ అధికారి విజయరామారాజు

ఇసుక రవాణకు దరఖాస్తు చేసుకున్న వాహనదారులకు వెంటనే అనుమతులు ఇస్తున్నామని, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు తాము ఎలాంటి డబ్బులు వసూలు చేయడంలేదని జిల్లా మైనింగ్ అధికారి విజయరామారాజు తెలిపారు.వాహనాల నెంబర్ ఆన్‌లైన్ చేసేందుకు అక్రమ వసూళ్లకు చేస్తున్నారన్న ఆరోపణలపై ప్రజాపక్షం వివరణ కోరగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తాము ఎలాంటి డబ్బులు వసూలు చేయడంలేదని, అంతా ఉచితంగానే చేస్తున్నామని చెప్పారు. కంప్యూటర్ ఆపరేటర్ డబ్బులు వాహనదారుల నుండి డబ్బులు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి రాలేదన్నారు. తనకు నేరుగా ఫిర్యాదు చేస్తే అక్రమ వసూళ్లకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పా

## డిగ్రీ ప్రవేశాలకు గోడ ప్రతిక ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల,చర్లపల్లి, నల్లగొండ కళాశాల యందు 2025/26 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ ప్రవేశాలు ప్రారంభం కావడం జరిగింది. ఇందుకు సంబంధించిన గోడ ప్రతిని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆవిష్కరించారు. అర్హులైన మహిళా విద్యార్థులు జూన్ 23 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న కోర్సులు బిఎస్‌సి (బిజెడ్సి,ఎంజెడ్సి, ఎంపీసీ,ఎంపీసీఎస్, ఎంఎస్సీఎస్, ఏఎంఎస్డిఎస్), బికాం (బిఏ, సీఏ), బిఏ( హెచ్‌ఈపి).దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పదవతరగతి, ఇంటర్మీడియట్ మార్కుల మెమో, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ,5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటుగా జనవరి 2025 తర్వాత పొందిన తాజా ఆదాయ ధృవీకరణ పత్రంతో ఈ దరఖాస్తులను జత చేసి నేరుగా జూన్ 23 లోపు కళాశాలలో అందజేయాలని కలెక్టర్ తెలిపారు. గోడ ప్రతి ఆవిష్కరణలో హౌసింగ్‌ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్ కుమార్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పవిత్ర వాణికర్ష, కళాశాల అడ్మిషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### రైతు నేస్తంను వీక్షించేందుకు ఏర్పాట్లు చేయాలి

ఆధునిక పంటల సాగు, పంటల యాజమాన్య పద్ధతులు, నూతన సాంకేతికత ద్వారా వ్యవసాయ సాగు, తదితర అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు ఎప్పటికప్పుడు అందించే సూచనలు, సలహాలు ,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలపై రైతులకు తెలియజేసేందుకు గాను ఈనెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రొఫసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న రైతు నేస్తం కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులందరూ వీక్షించి సద్వినియోగం చేసుకునే విధంగా రైతు వేదికలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## నీట్ ఫలితాల్లో 100వ ర్యాంక్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నీట్ ఫలితాల్లో నల్లగొండ పట్టణం చర్లపల్లిలోని ఎస్ఆర్ కళాశాల విద్యార్థిని బచ్చు ప్రియాంక ఆలిండియా స్థాయిలో 100వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల జోనల్ ఇన్‌చార్జి దోనాల శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థినిని సన్మానించి మాట్లాడుతూ ఏ పోటీ పరీక్షలు అయినా ఎస్ఆర్ విద్యాసంస్థల నల్లగొండ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సదిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా నల్లగొండ బ్రాంచ్ లో నీట్ చదివిన 22 మంది లో 10 మంది మెడికల్ సీట్లు సాధించినట్లు తెలిపారు. ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఏనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోశ్‌రెడ్డి, సీఈఓ సురేందర్‌రెడ్డి, నల్లగొండ బ్రాంచ్ అసిస్టెంట్ జోనల్ సతీశ్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు మనోజు రెడ్డి, డీన్ కిషోర్ బాబు,ఏఓ సరితా రెడ్డి,అధ్యాపకులు వర్ధన్,ప్రసన్న,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గౌతమి విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నీట్ ప్రకటించిన ఫలితాలలో గౌతమి కళాశాలకు చెందిన యండి. ఉజైర్ కు 519 మార్కులు, సిరందాసు పావని 472 మార్కులు, యాస్మీన్ 467 మార్కులు, పసుపులేటి లేఖనకు 428 మార్కులు, శైలా అలీ ఖాన్ కు 397 మార్కులు, మలియా తస్నీమ్ కు 385 మార్కులు, హీబా మైరుఖ్ కు 347 మార్కులు సాదించారు. ర్యాంకులు సాదించిన విద్యార్థులకు గౌతమీ కళాశాల యాజమాన్యం కానర్ల వెంకట్ రెడ్డి, చల్లా వెంకటరమణ, కొమ్మిడి రఘుపాల్ రెడ్డి, పుట్ట వెంకటరమణా రెడ్డి లు విద్యార్థులకు అభినందనలు తెలియచేశారు.

## బిసిల ఆత్మగౌరవం కోసం రాజకీయ రాజ్యాధికారమే మార్గం

### రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** బిసిల ఆత్మగౌరవం కోసం రాజకీయ రాద్యాధికారమే ధ్యేయంగా బిసిలంతా ఏకమై నవ సమాజాన్ని నిర్మించుకోవాలని బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరమ్ చైర్మన్,రిటైర్డ్ ఐఏఎస్ టీ చిరంజీవులు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని టిఎన్‌జిఓ భవన్‌లో బిసి ఇంటెలెక్చువల్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బిసిలు పార్టీల జెండాలను మోయడానికి వినియోగిస్తున్నారు తప్ప బిసిలకు ఆత్మగౌరవం దక్కడం లేదన్నారు. బిసిలకు అనేక హామీ లు ఇస్తూ కాగితాలకే పరిమితం అవుతున్నారు తప్ప బిసి జనాభా ప్రకారం ఖర్చు చేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కామారెడ్డిలో డిక్లరేషన్ చేసి ఇంతవరకు దానిపై చర్చించడం లేదన్నారు. కేవలం 10 శాతం ఉన్న అగ్రవర్ణాలు రాజ్యపాలన కొనసాగిస్తున్నారని బిసిలకు రాజ్యాధికారం రావాలంటే బీసీలంతా ఐకమత్యంతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలలోకి వెళ్లాలని రాబోయే రోజుల్లో బిసిలకు సబ్ ప్లాన్ ను ఏర్పాటు చేసి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించి బిసి నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. అదేవిధంగా బిసిలకు నామినేటెడ్ పోస్టులు ఇచ్చి బీసీ కమిషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. రిటైర్డ్ ఐపీఎస్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో బిసిలు అధిక శాతం ఉన్నప్పటికీ 10 శాతం ఉన్న అగ్రకులాలు మాత్రమే రాజ్యమేలుతున్నారని వారికే ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయని బిసిలంతా ఏకమై తమిళనాడులో బిసిల కోసం ఉద్యమించిన పెరియారు ను స్ఫూర్తిగా తీసుకొని బిసి రాజ్యము బిసిల చేతుల్లోనే అనే నిదానంతో ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్. బిసి నాయకులు అశోక్. పరమేష్, కె.వి గౌడ్, చక్రహరి రామరాజు. వైద్యుల సత్యనారాయణ, నల్ల సోమల్లయ్య, శంకర్, పందుల సైదులు, చెన్న శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ తీర్పే అంతిమ తీర్పు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** లోక్ అదాలతో రాజీ పడిన కేసులలో అఫీలు ఉండదని అదాలత్ తీర్పే అంతిమ తీర్పు అని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా జడ్జి ఎం నాగరాజు అన్నారు. శనివారం నల్లగొండలోని న్యాయ సేవ సదాన్ లో ఏర్పాటుచేసి న జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా జడ్జి ప్రారంభించి మాట్లాడుతూ లోక్ అదాలతో రాజీ పడినచో కక్షిదారులకు సమయము ధనము ఆదా అవుతుందని కక్షదారుల సమ్మతి మేరకు అన్ని రకాల సివిల్ కేసులు , క్రిమినల్ కేసులు బ్యాంకు కేసులు మోటార్ వాహనాల ప్రమాదాల కు గురైన కేసులు ఈ లోక్ అదాలతో పరిష్కారం అవుతాయని అన్నారు.ఈ లోక్ అదాలత్ కొరకు జిల్లా వ్యాప్తంగా 12 లోక్ అదాలత్ బెంచిలను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ లోక్ అదాలత్ లో 38సివిలు, 15837క్రిమినలు, 85మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు, 28బాంక్ కేసులు, 25సైబర్ క్రైమ్ కేసులు, 80ట్రాన్స్కో, 5567ట్రాఫిక్ చాలాన్ కేసులు, మొత్తం 21660 (పెండింగ్, బాంక్ కేసులలో రుణ పరిహారం ఇప్పించడము మరియు సైబర్ క్రైమ్ కేసులో రికవరీ డబ్బులు రూ. 2.03లక్షలు యిప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు సంపూర్ణనంద, రోజా రమణి, దుర్గాప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, కార్యదర్శి మంద నాగేష్, న్యాయవాదులు దిలీప్, కులకర్ణి, ప్రమీల జైన్, శిరీష, సౌందర్య, డిఫన్స్ కౌన్సిల్లు ఎన్ భీమ అర్జున్ రెడ్డి, ఎం లెనిన్ బాబు, టీవీ ప్రసాద్, న్యాయవాదులు జి శ్రీనివాస్, చక్రవర్తి, సత్తయ్య వెంకటరెడ్డి, తదితరులుపాల్గొన్నారు.

## సిపిఐ దామరచర్ల మండల 8వ మహాసభ కరపత్రం విడుదల



**ప్రజాపక్షం/నల్లగొండ (దామచర్ల ):** భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల నుండి పేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతుందని జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు అన్నారు.దామచర్ల మండల కేంద్రంలో సిపిఐ 8వ మండల మహాసభ కరపత్రంను విడుదల చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడవసారి అధికారులకు వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు అరికట్టడంలో ఘోరంగా విఫలమైందన్నారు. పేద ప్రజల సమస్యలు విస్మరించి రైతు వ్యతిరేక చట్టాలను కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొని వచ్చి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పనిచేసే ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి అని ఆరోపించారు. ఈ వ్యతిరేక చట్టాల మీద రైతులకు కార్మికులను సమీకరణ చేసి సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు.మండల కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు కబ్జాలో ఉన్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలన్నారు. స్థానిక ఫ్యాక్టరీలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలన్నిటిమీద సిపిఐ ఈనెల 8న జరిగే మండల మహాసభలు చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించుకొని ప్రజలను కలుపుకొని ప్రజా పోరాటాలు చేస్తామన్నారు. ఈ కరపత్రం విడుదల చేసిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ధనావత్ శాంతి,మండల సమితి సభ్యులు పోలేపల్లి ఉదయ్,పేరు పొంగు లక్ష్మయ్య,వెంకటయ్య,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అస్థవ్యస్తంగా గ్రామ పంచాయతీలు

**ప్రజాపక్షం/గుండాల:** గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌ల పాలన ముగిసి నెలల గడుస్తున్నా నేటికి ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామ పంచాయితీలలో నిర్వహణ లేక అస్తవ్యస్తంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌ల పాలన ముగిసిన వెంటనే ప్రతి పంచాయితీకి స్పెషల్ అధికారులను నియమించిన నేపథ్యంలో పంచాయతీలలో నిధులు లేక ఎలాంటి పనులు ముందుకు సాగకపోవడంతో పాలన ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్న చందంగా మారింది. గ్రామాలలో పారిశుద్ధ్యం పనులు పడకేశాయి. వీధి దీపాల నిర్వహణ, మంచి నీటి సరఫరా వంటి ఇతర పనులు ముందుకు సాగకపోవడంతో గ్రామాలలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన పంచాయతీ ఎన్నికలు నిర్వహించి గ్రామాల సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# క్రీడ

## టీమిండియాకు ఊహించని ఓటమి!

యూరప్ గడ్డపై భారత జట్టుకు మరో ఓటమి. ఇప్పటికే హాకీ ప్రో లీగ్‌లో నాలుగు పరాజయాలు మూటగట్టుకున్న టీమిండియా శనివారం ఆస్ట్రేలియా చేతిలో కంగుతిన్నది. తొలిఅర్ధ భాగంలో 2 గోల్స్‌తో ఆధిక్యంలో ఉన్న భారత్.. ఆఖర్లో పట్టు సడలించింది. ప్రత్యర్థి ఆటగాళ్లు పెనాల్టీ కార్నర్లను సద్వినియోగం చేసుకున్నారు. దాంతో, ఫార్వర్డ్ ప్లేయర్ అభిషేక్ రెండు గోల్స్‌తో మెరిసినప్పటికీ కంగారూల చేతిలో 2–3తో మ్యాచ్ చేజారింది. హాకీ ప్రో లీగ్‌లో భారత జట్టును వరుస ఓటములు వెంటాడుతున్నాయి. నెదర్లాండ్స్ చేతిలో రెండుసార్లు, అర్జెంటీనాతో ఒక మ్యాచ్‌లో పరాజయం పాలైన టీమిండియా శనివారం కూడా విజయాన్ని అందుకోలేకపోయింది. తొలి అర్ధ భాగంలోనే ఫార్వర్డ్ అభిషేక్ 8వ నిమిషంలో, 35వ నిమిషంలో గోల్ చేయడంతో భారత్ 2–0తో



ఆధిక్యంలోకి వెళ్లింది. దాంతో, విజయం కాయం అనిపించింది. కానీ, ఆ తర్వాత పుంజుకున్న ఆసీస్ నాథన్ ఎఫ్రామ్స్ 42వ నిమిషంలో గోల్‌తో ఖాతా తెరిచింది. అనంతరం 56వ నిమిషంలో జోయెల్ రింటాలా, 60వ నిమిషంలో టామ్ క్రెయిగ్ పెనాల్టీ కార్నర్లను గోల్ పోస్ట్‌లోకి పంపారు. దాంతో, 2–3తో టీమిండియాకు ఊహించని ఓటమి ఎదురైంది. అర్జెంటీనాతో జరిగిన మ్యాచ్‌లో భారత డ్రాగ్ ఫ్లికర్ జుగ్‌రాజ్ ఆఖరి నిమిషంలో గోల్ చేసినా హర్మన్‌ప్రీత్ సింగ్ సేనకు విజయం దక్కలేదు. కానీ, ఈసారి ఆసీస్ ఆటగాళ్లు చివరి నిమిషంలో వరుస గోల్స్ చేసి జట్టును గెలిపించడంతో భారత బృందం, అభిమానులకు షాక్‌లో ఉండిపోయారు.

## గద దక్షిణాఫ్రికాదే

27 ఏళ్ల కల సాకారం



అంతర్జాతీయ క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలైంది. 27 ఏళ్లుగా కళ్లలో వొత్తులు వేసుకొని ఐసిసి ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్న దక్షిణాఫ్రికా కల ఎట్టకేలకు సాకారం అయింది. ఆస్ట్రేలియా గోడను బద్ధలు కొడుతూ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో సఫారీ జట్టు విజేతగా అవతరించింది. లార్డ్స్ మైదానంలో వేలాది ప్రేక్షకుల సమక్షంలో టెస్టు గదను మురిపెంగా గుండెలకు హత్తుకుంది. ఆసీస్ నిర్దేశించిన 282 పరుగుల లక్ష్య ఛేదనలో ఎడెన్ మర్క్‌రమ్ (136) చిరస్మరణీయ సెంచరీతో కదం తొక్కాడు. కెప్టెన్ తెంబ బవుమా (66) అద్భుత బ్యాటింగ్‌తో అలరించగా.. డేవిడ్ బెడింగమ్ (21 నాటౌట్) జతగా మర్క్‌రమ్ జట్టును గెలుపు వాకిట నిలిపాడు. అయితే.. విజయానికి 6 పరుగులకు ముందు అతడు ఔటైనా.. కైల్ వెర్రిన్నే (7 నాటౌట్), బెడింగమ్ లాంఛనం పూర్తి చేయగా.. 5 వికెట్ల తేడాతో సఫారీ టీమ్ గెలుపొందింది. అంతే.. డబ్ల్యూటీసీలో కొత్త ఛాంపియన్ ఆవిర్భవించింది. తొలి రెండు సీజన్లలో న్యూజిలాండ్ ఆస్ట్రేలియా విజేతగా నిలవగా.. ఈసారి తమ వంతు అని సఫారీ జట్టు టెస్టు గదను తన్నుకుపోయింది.

### మర్క్‌రమ్ అద్భుత సెంచరీ

ఐసిసి ట్రోఫీని ముద్దాడాలనే దక్షిణాఫ్రికా కల నిజమైంది. లార్డ్స్‌లో తొలి రోజు నుంచి రసవత్తరంగా సాగుతూ.. ఆధిపత్యం చేతులు మారిన్న డబ్ల్యుటిసి ఫైనల్లో ఆ జట్టు జయకేతనం ఎగురవేసింది. ఏళ్లుగా తమను ఊరిస్తున్న ఐసీసీ టైటిల్‌ను ట్రోఫీని ఒడిసిపట్టింది. కగిసో రబడ (459), లుంగి ఎంగిడి (338)ల విజృంభణతో రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాను 207కే ఆలౌట్ చేసిన సఫారీ జట్టు.. 282 పరుగుల ఛేదనలో అదరగొట్టింది. ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్ (136) చిరస్మరణీయ సెంచరీతో కదం తొక్కగా.. చీలమండ గాయంతో బాధపడుతూనే సారథి తెంబ బవుమా(66) ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడాడు.

మూడో రోజు టీ సెషన్ తర్వాత ఆసీస్ బౌలర్లను విసిగిస్తూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారిద్దరూ. చకచకా సింగిల్స్, డబుల్స్ తీస్తూ లక్ష్యాన్ని కరిగించిందీ జోడీ. మరికాసేపట్లో మూడో రోజు ఆట ముగుస్తుందనగా హేజిల్‌వుడ్ ఓవర్లో బౌండరీతో మర్క్‌రమ్ శతకం సాధించాడు. దాంతో, 214 పరుగులతో రోజును ముగించింది సఫారీ జట్టు. నాలుగో రోజు విజయానికి 69 పరుగులు అవసరం కాగా.. తొలి సెషన్‌లో మ్యాచ్ ముగించాలనుకున్నారు మర్క్‌రమ్, బవుమా.

### 6 పరుగుల దూరంలో..

కానీ.. రెండో రోజు 6 వికెట్లతో నిప్పులు చెరిగిన కమిన్స్.. తన రెండో ఓవర్లోనే బవుమాను ఔట్ చేసి దక్షిణాఫ్రికాకు షాకిచ్చాడు. ఆ కాసేపటికే ట్రిస్టన్ స్టబ్స్(8)ను స్టార్క్ బౌల్డ్ చేసినా మర్క్‌రమ్, డేవిడ్ బెడింగమ్ (21 నాటౌట్) ద్వయం కంగారూ పడలేదు. హేజిల్‌వుడ్ ఓవర్లో మిడ్‌వికెట్ దిశగా మర్క్‌రమ్ రెండు ఫోర్లు బాదాడు. అయితే.. చరిత్రాత్మక విజయానికి 6 పరుగులు అవసరం కాగా హేజిల్‌వుడ్ ఓవర్లో పెద్ద షాట్ ఆడబోయిన మర్క్‌రమ్.. హెడ్ చేతికి చిక్కాడు. ఆ తర్వాత కైల్ వెర్రిన్నే (7 నాటౌట్) స్టార్క్ బౌలింగ్‌లో బౌండరీ బాదగా .. బవుమా బృందం 5 వికెట్ల తేడాతో విజయం సాధించి ఛాంపియన్ ట్యాగ్ సొంతం చేసుకుంది.

## తెండూల్కర్- అండర్సన్ ట్రోఫీ ప్రారంభోత్సవం వాయిదా



గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గురువారం విమాన ప్రమాదం జరిగిన నేపథ్యంలో తెండూల్కర్–అండర్సన్ ట్రోఫీ ప్రారంభోత్సవం వాయిదా పడింది. ట్రోఫీ నామకరణ కార్యక్రమాన్ని మొదట జూన్ 14న (శనివారం) లార్డ్స్ వేదికగా నిర్వహించాలనుకున్నారు. అయితే ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డ్, బిసిసిఐ ఆధ్వర్యంలో సంయుక్తంగా జరగాల్సిన కార్యక్రమం వాయిదా పడింది. కొత్త తేదీని త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. తేదీ విషయమై ఇప్పటికైతే ఈసీబీ, బిసిసిఐ అధికారులు ఇంకా ఏ నిర్ణయమూ తీసుకోలేదు!

## ఫోకస్

## స్పోర్ట్స్

కనో నిర్మాణం సంప్రదాయమైనది. కయాకింగ్ ఎక్కువగా అడ్వెంచర్ స్పోర్ట్ రూపంలో ఉంటుంది.. స్లాలామ్, వేగదారుల్లో ప్రయాణం, సముద్రాల్లో ప్రయాణం వంటి వాటికే ఉపయోగిస్తారు..




## ప్లాట్లింగ్‌లో కనోయియా రేస్

జర్మనీలోని ప్లాట్లింగ్‌లో ఈనెల 16వ తేదీ సోమవారం నుంచి 21వ తేదీ శనివారం వరకూ జరగనున్న కనోయియా ఫ్రీస్టయిల్ రేసింగ్ అభిమానులకు కనువిందు చేయనుంది. అంతర్జాతీయ కనోయియా సమాఖ్య (ఐసిఎఫ్) ఆధ్వర్యంలో జరిగే ఈ చాంపియన్‌షిప్ పోటీదారుల శారీరక శక్తి మాత్రమేగాక, దిశా జ్ఞానం, సమతుల్యత, ఒత్తిడిని ఎదుర్కొనగల సామర్థ్యాన్ని కూడా నిరూపిస్తాయి. కనోయింగ్, కయాకింగ్ అనేవి జంటపదాలుగా కనిపిస్తాయి. ఈ రెండూ ఒకటే అని పొరపాడడం సహజం. ఎందుకంటే, వీటి మధ్య తేడా చాలా స్వల్పం. కనోయింగ్ రేసింగ్ అనేది నీటిలో జరిగే ఓ వాటర్ స్పోర్ట్. ఇందులో క్రీడాకారులు ప్రత్యేకమైన పడవలు అయిన కనోస్ (Canoes) లేదా కయాక్స్ (Kayaks)ను ఉపయోగించి నిర్దిష్ట దూరాన్ని వేగంగా ప్రయాణించి గమ్యస్థానానికి చేరుకోవాలి. ఒలింపిక్స్‌లోనూ ఈ క్రీడ ఉంది. కనోయింగ్ రేసింగ్ ప్రధానంగా రెండు విధాలుగా ఉంటుంది. మొదటికి స్ప్రింట్ కనోయింగ్‌కాగా, రెండోది స్లాలామ్ కనోయింగ్. మొదటి స్థిరంగా ఉండే నీటిపై జరుగతుంది. క్రీడాకారులుఉ నేరుగా ముందుకు వెళ్లే ట్రాక్‌లో పోటీపడతారు. సాధారణంగా, 200 మీటర్లు, 500 మీటర్లు, 1000 మీటర్ల విభాగాల్లో రేసులు ఉంటాయి. దీనిని వేగానికి పరీక్షగా పరిగణిస్తారు. స్థిర జలాలకు భిన్నంగా, నదీ ప్రవాహపు నీటిలో జరిగే రేస స్లాలామ్ కనోయింగ్. క్రీడాకారులు ప్రవాహాన్ని ఎదుర్కొంటూ గేట్‌ల మధ్యగా పడవ నడపాలి. ఇది క్రీడాకారుల నైపుణ్యం, సమయ నియంత్రణను పరీక్షకు గురి చేస్తుంది. ప్రపంచ కనోయియా ఫ్రీస్టయిల్ చాంపియన్‌షిప్ నిర్దిష్టమైన జలాల్లో జరుగుతుంది. జర్మన్ కనోయియా అసోసియేషన్ ఇప్పటికే ఈ చాంపియన్‌షిప్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

### కనోయింగ్ Vs కయాకింగ్

కేవలం పోటీల సమయంలోనేకాదు... క్రీడలను ప్రస్తావించినప్పుడు కూడా కనోయింగ్, కయాకింగ్ పేర్లు ఒకేచోట వినిపిస్తుంటాయి. ఒకటి లేకుండా మరోదాని ఉనికి లేదన్న అభిప్రాయాన్ని కలిగిస్తుంటాయి. రెంటి మధ్య తేడా చాలా స్వల్పం కాబట్టి, పొరబడడంలో తప్పులేదు. కయాకింగ్‌లో ఆటగాడు కుర్చీలో కూర్చున్నట్లు నేరుగా కూర్చుంటాడు. కానీ, కనోయింగ్‌లో ఆటగాడు మోకాళ్లపై కూర్చుంటాడు లేదా ఒక మోకాలిపై నిలబడినట్లు ఉంటుంది. కయాకింగ్ కాస్త విశ్రాంతమైన శరీర భంగిమను కలిగి ఉండగా, కనోయింగ్ కాస్త తట్టుకొనాల్సిన శరీర స్థితిని కలిగి ఉంటుంది. కయాకింగ్‌లో ఆటగాడు రెండు వైపులా బ్లేడ్‌లు ఉన్నతెడ్డు (పెడల్)ను ఉపయోగిస్తాడు. అది ఒకసారి ఒక వైపు, ఒకసారి మరో వైపు వేసుకుంటూ పడవ నడిపిస్తాడు. కనోయింగ్‌లో మాత్రం తెడ్డుకు ఒక్క వైపు మాత్రమే బ్లేడ్ ఉంటుంది. ఆటగాడు ఒకే వైపు తెడ్డు వేస్తూ పడవను ముందుకు తీసుకెళ్లాలి, దిశ మార్చడానికి ఎక్కువ శ్రమ అవసరం. కయాక్ పడవ మూతపెట్టినట్లుగా ఉంటుంది. అంటే ఆటగాడు పడవలో కింద వరకు కూర్చుంటాడు, పైన కవర్ కూడా ఉంటుంది. ఇది నీరు లోపలకు రాకుండా కాపాడుతుంది. కనో మాత్రం తెరిచి ఉంటుంది. అందులోకి నీరు లోపలికి రావచ్చు. కనో నిర్మాణం సంప్రదాయమైనది. కయాకింగ్ ఎక్కువగా అడ్వెంచర్ స్పోర్ట్ రూపంలో ఉంటుంది. స్లాలామ్, వేగదారుల్లో ప్రయాణం, సముద్రాల్లో ప్రయాణం వంటి వాటికే ఉపయోగిస్తారు. కనోయింగ్ ఎక్కువగా సరదాగా నీటిలో ప్రయాణించడానికి, సరళమైన రేసుల కోసం, లేదా సంప్రదాయ ప్రయాణాల కోసం ఉపయోగిస్తారు. కయాకింగ్ వేగంగా సాగిపోవడానికి అనుకూలం. క్రీడాకారుడు రెండు వైపులా పెడల్ వేయగలిగే కాబట్టి దిశ నియంత్రణ బాగా ఉంటుంది. కనోయింగ్‌లో పెడల్‌కు ఒకవైపు మాత్రమే బ్లేడ్ ఉండడం వల్ల దిశ మార్చేందుకు మరింత నైపుణ్యం అవసరం. కానీ ఇది చాలా శాంతంగా సాగిపోతుంది, ఒక భిన్నమైన అనుభూతిని ఇస్తుంది.

## 36 గంటల గోల్ఫ్!





ఒకటికాదు.. రెండు కాదు... ఏకంగా 36 గంటలు గోల్ఫ్ ఆడి, రికార్డు సృష్టించాడు కలెచి ఇజిహి. నైజీరియాకు చెందిన కలెచి అమెరికాలోని లాంగ్ ఐలాండ్‌లో ఉంటున్నాడు. తన దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచేందుకు 24 గంటల గోల్ఫ్ మారథాన్‌ను ఎంచుకున్నాడు. హంటింగ్టన్ క్రిస్టల్ క్లబ్‌లో తన ప్రయత్నాన్ని ప్రారంభించిన అతను, సుమారు 12 గంటల తర్వాత, గోల్ఫ్ మారథాన్‌ను మరింత ఎక్కువ సేపు కొనసాగించాలని నిర్ణయించుకున్నాడు. అనంతరం ఈ వ్యవధిని 32 గంటలుగా ఖరారు చేశాడు. కానీ, ఆ సమయం గడిచిన తర్వాత కూడా, అదే ఉత్సాహంతో 36 గంటలు పూర్తి చేశాడు. గోల్ఫ్ మారథాన్‌లో ఇది ఒక రికార్డు. గిన్నిస్ యాజమాన్యం ఈ రికార్డును అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# ప్రపంచంపై యుద్ధ మేఘాలు

● పెరుగుతున్న పరస్పర దాడులు ● ప్రమాదకరంగా మోడీ విధానాలు
● హామీల అమలుపై ప్రజల్లో నిరాశ : బాగం హేమంతరావు



ప్రజాపక్షం/ఖమ్మం : ప్రపంచంపై యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయని వివిధ దేశాల మధ్య జరుగుతున్న పరస్పర దాడులతో నిత్యావసర వస్తువుల ధరలు ముఖ్యంగా క్రూడాయిల్ ధరలు పెరిగి ప్రజలపై పెనుభారం పడే అవకాశం ఉందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు స్పష్టం చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం మధిరలోని రిక్రియేషన్ క్లబ్‌లో శనివారం బెజవాడ రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ ట్రంప్ సామ్రాజ్యవాద విధానాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రతిబంధకంగా మారాయని దేశాల మధ్య దాడులు, ఉద్రిక్త పరిస్థితులు పేద, మధ్యతరగతి ప్రజలపై పెను ప్రభావం చూపుతాయని ఆయన తెలిపారు. భారత దేశంలో మోడీ విధానాలు అత్యంత ప్రమాదకరంగా మారాయని మోడీ ప్రధానిగా కాగా సంపన్న వర్గాల ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని హేమంతరావు ఆరోపించారు. కార్పొరేట్లకు దేశ సంపదను దోచి పెడుతున్నారని సామాన్యమైన కోటీశ్వరులుగా ఉన్న అదానీ మోడీ 11 ఏళ్ల పాలనలో ప్రపంచ కోటీశ్వరులలోనే 10వ స్థానాన్ని ఆక్రమించాడని ఆయన తెలిపారు. రైతాంగ రుణాలను మాఫీ చేయడానికి మోడీ మనస్కరించడం లేదని కానీ రూ.15 లక్షల కోట్ల పారిశ్రామిక వేత్తల సొమ్మును రద్దు చేసేందుకు మాత్రం వెనుకాడలేదన్నారు. మోడీ విధానాలు పేద, మధ్యతరగతి ప్రజలకు శాపంగా మారాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు ఆ హామీలను విస్మరించి పాలన సాగిస్తుందని హేమంతరావు తెలిపారు. హామీల అమలుకు సంబంధించి ప్రజల్లో తీవ్ర నిరాశ నిస్పృహలు ఉన్నాయని ప్రజల ఆశలకు అనుగుణంగా పని చేయక పోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. హామీల అమలుకు ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వం పని చేయాలని హేమంతరావు సూచించారు. వ్యవసాయ రంగానికి ఊతమిస్తేనే రైతాంగం ముందుకు సాగుతుంది తప్ప లేకపోతే వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలపై చర్చించుకుని భవిష్యత్తు కార్యాచరణ రూ పొందించుకునేందుకు మహాసభలను నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దం డి సురేష్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టగా రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు మాట్లాడారు. ప్రజా సంఘాల మహాసభల ను జిల్లా మహాసభల లోపు నిర్వహించాలని అన్ని మండల మహాసభలను సకాలంలో పూర్తి చేయాలని సమావేశం తీర్మానించింది.

# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

వామపక్ష పార్టీల డిమాండ్



ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి : మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గంగుల దయాకర్ సిపిఎం జిల్లా నాయకులు వలదాసు దుర్గయ్య, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి యాదగిరి, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నున్న అప్పారావు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు మోడెం మల్లేశం, పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు రమేష్ చందర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ హనుమకొండ వరంగల్ జిల్లా అధ్యక్షులు జనగాం కుమార స్వామి, భారత్ బచావో జిల్లా నాయకులు ప్రవీణ్, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు జన్ను కుమార స్వామిలు అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాల రాజు అధ్యక్షతన మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం వరంగల్ ఓంకార్ భవన్‌లో ఆ పార్టీల జిల్లా నాయకులు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ, అమిత్ షా ప్రభుత్వం మధ్య భారతంలో మావోయిస్టుల అణచివేత పేరున వందల మంది మావోయిస్టులు ఆదివాసీలను చంపి వేస్తున్నదని, రాజ్యాంగ ప్రకారం నడవాల్సిన బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక శక్తిగా పనిచేస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యం పట్ల మోదీకి గౌరవం లేదని, బడా కార్పొరేట్ శక్తులు అయిన అంబానీ, ఆదానిలకు అనుకూలంగా పరిపాలన సాగిస్తుందని ధ్వజమెత్తారు. మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించినా మోడీ ప్రభుత్వం హత్యాకాండ ఆగలేదని వారన్నారు. మోదీ ప్రభుత్వం చర్చలకు తావు లేకుండా నిరంకుశ విధానాలను అమలు చేస్తున్నదన్నారు. మావోయిస్టుల ఆదివాసుల హత్యఖండను ఆపివేసి వారితో చర్చలు జరపాలని వెంటనే కాల్పుల విరమణ ప్రకటించాలని, ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### ర్యాలీని అడ్డుకున్న పోలీసులు...

ఆయా పార్టీ, ప్రజాసంఘాల నాయకులు ఓంకార్ భవన్ నుండి వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ వరకు ర్యాలీ తీయడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. కొంతసేపు పోలీసులకు నాయకులకు మధ్య వాగ్వాదం జరిగింది. అయినప్పటికీ ర్యాలీ జరగనివ్వమని పోలీసులుతేల్చి చెప్పారు. రోడ్డు పైకి వచ్చిన నాయకులు అక్కడే మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, నగర కార్యదర్శి బాషుమియా, ఎంసిపిఐ(యు) నగర కార్యదర్శి సుంచు జగదీష్, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎలకంటి రాజేందర్ , భారత్ బచావో నాయకులు వెంగల్ రెడ్డి, ఓం బ్రహ్మం, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యను వ్యాపారంగా మార్చిన శ్రీ చైతన్య పాఠశాలలు

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల పేరుతో పుస్తకాలు అమ్ము తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు. శ్రీ చైతన్య పాఠశాలలు విజ్ఞాన కేంద్రాలుగా కాకుండా వ్యాపార కేంద్రాలుగా మారాయని, నిబంధనలు పాటించకపోతే ఆ పాఠశాలలపై ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భౌతిక దాడులు చేసామని, అధిక ఫీజులు వసూలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శనివారం ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండ ల కేంద్రంలో శ్రీ చైతన్య పాఠశాల విద్యాసంస్థ పేరుతో అధిక ధరలకు పుస్తకాలు అమ్మడాన్ని నిరసిస్తూ పాఠశాల పుస్తక స్టోర్స్ సెంటర్ ముందు ధర్నా చేసి సం బంధిత స్టోర్‌ను సీజ్ చేయించారు. ఈ సందర్భంగా మణికంఠరెడ్డి మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలు విద్యాశాఖ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పుస్తకాలను అధిక ధరలకు అమ్ముతూ తల్లిదండ్రుల వద్ద వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని, తమ పాఠశాల స్టోర్‌లోనే పుస్తకా లు కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులను బెదిరిస్తున్నారన్నారు. చేస్తూ ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండా అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తున్నారని, అందుకు విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య పాఠశాలలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధిక ఫీజులు వసూలు చేస్తే భౌతికదాడులకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శ మామిడిపల్లి హేమంత్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మునావత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన పోరాడే ఏకైక పార్టీ సిపిఐ

సిపిఐ మండల మహాసభలో సాబీర్ పాషా

ప్రజాపక్షం/ అశ్వారావుపేట : పేదల పక్షాన పోరాడే ఏకైక కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని, వందేళ్ల చరిత్ర కలిగిన సిపిఐ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక అలుపెరగని పోరాటాలు చేసిందని భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్‌పాషా అన్నారు. సిపిఐ అశ్వారావుపేట మండల సమితి ఆధ్వర్యంలో శనివారం 16మండల మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర ఉన్న పార్టీ బూర్జువ పార్టీలకు వ్యతిరేకంగా ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో ఉద్యమాలను చేసిన ఘనత సిపిఐకి ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నాయని, వారికి త్వరలోనే గుణపాఠం చెబుతామని, దేశవ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టులు అందరూ ఏకమై కులమతబేధాలు లేకుండా ఎటువంటి వ్యత్యాసాలు చూడకుండా ప్రజాభీష్టం మేరకు ప్రజల కోసం పనిచేసే ప్రభుతాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ప్రజల ఓట్లతో నెగ్గిన ప్రభుత్వాలు వారి ప్రయోజనాల కోసం పనిచేయాలని, అలా కాకుండా ఈ ప్రభుత్వాలు ప్రజలను దోచుకునే విధంగా పనిచేస్తున్నాయన్నారు. ముందుగా 49 సభ్యులతో కూడిన మండల కౌన్సిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అశ్వారావుపేట సిపిఐ మండల ఇన్‌చార్జిగా గన్నిన రామకృష్ణ, మండల కార్యదర్శిగా వగెల అర్జున్‌రావును, సహాయ కార్యదర్శులుగా చిన్నయ్య, కోర్స తిరుపతిరావు, ముక్కంటిలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ మండల కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతిఒక్క సభ్యుడు మండలంలో పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేయాలన్నారు.రాబోయే పంచాయతీ ఎన్నికల్లో వీలైనన్ని స్థానాల్లో గెలిచే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, డివిజన్ కమిటీ సభ్యులు జోగిరాజు, జాయింట్ సెక్రటరీలు సయ్యద్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు సిపిఐ నగర మహాసభ

సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : సిపిఐ రామగుండం నగర నాలుగో మహాసభలు ఆదివారం ఖనిలోని భాస్కర భవన్‌లో నిర్వహిస్తున్నామని అట్టి మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. శనివారం స్థానిక భాస్కరరావు భవన్‌కు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ భారతదేశంలో వంద సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాటాలు చేస్తుందని సిపిఐకి ప్రజలందరూ అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ మహాసభలకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డీ ఎల్లా గౌడ్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేస్తారని తెలిపారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సిపిఐ అనేక పోరాటాలు నిర్వహించిందని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ అన్ని డివిజన్‌లలో పోటీ చేస్తుందని తెలిపారు. నగర మహాసభల అనంతరం వివిధ డివిజన్లలో బూతు స్థాయి కమిటీలను వేయడం జరుగుతుందని అనేక డివిజన్‌లో సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రతిష్టమైన క్యాడర్ కలిగి ఉందని సిపిఐ ఎఐటియుసి ప్రజాసంఘాలు పూర్తిస్థాయిలో నిమగ్నమై కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటాలని ఆయన సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గోసిక మోహన్,పూర్వ కార్యదర్శి కామ్రేడ్ గౌతం గోవర్ధన్,నగర కార్యదర్శి కామ్రేడ్ కె కనకరాజ్, సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్ళ పెల్లి మల్లయ్య కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ మాటేటి శంకర్,శనిగరపు చంద్రశేఖర్, మర్కా పూరి సూర్య, సిరిసిల్ల మల్లేష్, పడాల కనకరాజు, అసల రమ, అబ్దుల్ కరీం,నవీన్,సురేష్,నాని, ఎం ఏ గౌస్,గని తదితరులు పాల్గొన్నారు.

## బూటకపు ఎన్‌కౌంటర్‌లు ఆపాలి

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలని, బూటకపు ఎన్‌కౌంటర్లను ఆపాలని, నక్సలైట్లతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి, మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, ఇతర పార్టీల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించకుండా పోరాటాలను, ప్రజా ఉద్యమాలను పక్కతోవ పట్టించే విధంగా వ్యవహరిస్తూ భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తూ ప్రజాస్వామ్యాన్ని హరిస్తూ దేశంలో పాలన కొనసాగిస్తుందన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్ నాయకులను, అమాయకపు గిరిజనులను ఎన్‌కౌంటర్ పేరుతో చంపేస్తూ నరమేధం సృష్టించిందన్నారు. దీన్ని వెంటనే ఆపాలని నాయకులు డిమాండ్ చేశారు. దేశ ప్రజలలో ఉన్న అసంతృప్తి తిరుగుబాటుగా మారకముందే ప్రజా సమస్యలను పరిష్కరించి ఆపరేషన్ కగార్‌ను ఆపేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ పూర్వ అధ్యక్షులు నర్సింహారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నరసింహం తదితరులు పాల్గొన్నారు.



# రీల్

## శ్రీలీలకు బర్త్ డే స్పెషల్

ఉస్తాద్ భగత్ సింగ్ పోస్టర్




తెలుగు తెరపై అతి తక్కువ సమయంలో టాప్ స్టార్‌గా ఎదిగిన తెలుగు అమ్మాయి శ్రీలీల. బాలకృష్ణ, మహేష్ బాబు వంటి స్టార్స్‌తో సినిమాలు చేసిన శ్రీలీల ప్రస్తుతం పవన్ కళ్యాణ్ సరసన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. శ్రీలీల బర్త్ డే సందర్భంగా శనివారం ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలోని పోస్టర్‌ను విడుదల చేశారు. ఉస్తాద్ భగత్ సింగ్ టీం ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఓ పోస్టర్‌ను మీడియాకు రిలీజ్ చేశారు. పవన్ కళ్యాణ్‌తో సూపర్ డూపర్ హిట్ కొట్టిన హరీష్ శంకర్ తాజాగా ఉస్తాద్ భగత్ సింగ్‌ను తెరకెక్కిస్తున్నారు దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. ఇటీవలే ఈ సినిమా షూటింగ్‌లో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుగుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ సినిమా నిర్మిస్తోంది.

# అంగరంగ వైభవంగా టిజిఎఫ్ఎ అవార్డు వేడుక







తెలంగాణ గద్దర్ ఫిలిమ్ అవార్డుల వేడుక శనివారం హైటెక్స్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అవార్డులను అందజేశారు. ఆరు జాతీయ అవార్డులతో పాటు 2014 నుంచి 2023 వరకు ఒక్కో ఏడాదికి మూడు సినిమాలకు గాను అవార్డులు ఇచ్చారు. 2024వ ఏడాదికి సంబంధించి వ్యక్తి గత అవార్డులను ప్రదానం చేశారు. ఉత్తమ దర్శకుడిగా సింగిరెడ్డి నాగ్ అశ్విన్ (కల్కి), ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ (పుష్ప2), ఉత్తమ నటిగా నివేత థామస్ (35 చిన్న కథ కాదు) గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డులను గెలుచుకున్నారు. ఉత్తమ సహాయ నటుడిగా ఎస్ జె సూర్య (సరిపోదా శనివారం), ఉత్తమ సహాయ నటిగా శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ఉత్తమ సంగీత దర్శకుడిగా భీమ్స్ సిసిరోలియో (రజాకార్), ఉత్తమ గాయకుడిగా సిద్ శ్రీరామ్ ఊరు పేరు భైరవ కోన సినిమాలోని 'నిజమేనే చెవుతున్న జానే జానా' పాటకు అవార్డు దక్కించుకున్నారు. పుష్ప2 సినిమాలోని 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి ఉంటాడే నా సామీ' పాటకు ఉత్తమ గాయనిగా శ్రేయ గోషాల్ పురస్కారం లభించింది. అయితే అవార్డు అందుకోడానికి ఆమె రాలేదు. ఉత్తమ హాస్య నటుడిగా 'మత్తువదలరా2' సినిమాలో నటించిన వెన్నెల కిషోర్, సత్య ఇద్దరికీ కలిపి ఉత్తమ హాస్య నటుడి అవార్డు అందుకున్నారు. ఫరియా అబ్దుల్లాను జ్యూరీ ప్రత్యేక అవార్డు అందుకున్నారు. అలాగే ఉత్తమ బాల నటుల అవార్డును కూడా ఇద్దరికీ ఇచ్చారు. '35 చిన్న కథ కాదు' సినిమాలో నటించిన అనుదేవ్ పోతుల, 'మెర్సీ కిల్లింగ్' సినిమాలో నటించిన బేబీ హారికకు ఉత్తమ బాల నటుల అవార్డు అందుకున్నారు. ఉత్తమ కథ రచయితగా శివ పాలడుగు (మ్యూజిక్ షాప్ మూర్తి), ఉత్తమ స్క్రీన్ ప్లే రచయితగా వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్), ఉత్తమ గేయ రచయిత చంద్ర బోస్ 'రాజు యాదవ్' ఉత్తమ సినిమాటోగ్రాఫర్‌గా విశ్వనాథ్ రెడ్డి (గామి), ఉత్తమ ఎడిటర్‌గా నవీన్ నూలి (లక్కీ భాస్కర్), ఉత్తమ ఆడియోగ్రాఫర్ గా అరవింద్ మీనన్ (గామి), ఉత్తమ నృత్య దర్శకుడిగా గణేష్ ఆచార్య 'దేవర' సినిమాలోని ఆయుధ పూజ పాటకు గణేష్ ఆచార్య ముంబాయి నుంచి వచ్చి అందుకున్నారు. ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్‌గా అదినితిన్ జిహాని చౌదరి(కల్కి), ఉత్తమ యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా చంద్ర శేఖర్ రాథోడ్ (గ్యాంగ్ స్టార్), ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్‌గా నల్ల శ్రీను (రజాకర్), ఉత్తమ కాస్ట్యూమ్స్ కొరకు అర్చన రావు, అజయ్ కుమార్ అవార్డు అందుకున్నారు.

### జ్యూరీ అవార్డు

పొట్టేల్ సినిమాలో నటించిన హీరోయిన్ అనన్య నాగళ్ళ, 'క' సినిమా దర్శకులు సుజిత్ అండ్ సందీప్, రాజు యాదవ్, మత్తువదలరా2 సినిమాలో హీరోయిన్‌గా నటించి ర్యాప్ సాంగ్ రాసుకుని పాడిన ఫరియా అబ్దుల్లా అవార్డులను అందుకున్నారు. 2024 జ్యూరీ మెంబర్స్‌ను కూడా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఘనంగా సన్మానించారు. చైర్మన్ జయసుధ, సభ్యులు మసాదే లక్ష్మి నారాయణ, కాసర్ల శ్యాం, శ్రీనాథ్, వివిన్ ఆదిత్యా, శివ నాగేశ్వరరావు, విజయ్ కుమార్, డాక్టర్ గౌతం, ఏడిద రాజాలను సన్మానించారు. కాగా, ఎన్టీఆర్ జాతీయ అవార్డు ను బాలకృష్ణ, పైడి జయరాజ్ అవార్డును మణిరత్నం, బిఎన్ రెడ్డి ఫిలిం అవార్డు ను సుకుమార్, నాగిరెడ్డి చక్రపాణి ఫిలిం అవార్డు అట్లూరి పూర్ణ చంద్రరావు, కాంతారావు ఫిలిం అవార్డును, విజయ్ దేవరకొండ, రఘుపతి వెంకయ్య అవార్డును యండమూరి వీరేంద్రనాథ్, ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్నారు.

## నటుడు గోపాలరావు మృతి




ప్రముఖ సినీ టీవీ నటులు అల్లం గోపాలరావు కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడుతున్న గోపాల్ రావు శనివారం ఉదయం తన నివాసంలో మృతి చెందారు. ఆయన వయసు 75 సంవత్సరాలు. ఆయనకు భార్య విమల, ఇద్దరు కుమారులు అనిల్, సునీల్ ఉన్నారు. పెద్దబాయ్ అనిల్ సీరియల్స్‌తో పాటు సినిమాల్లో కూడా నటిస్తున్నారు. గోపాలరావు అంత్యక్రియలు సాయంత్రం మహాప్రస్థానంలో జరగాయి. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పలువురు సినీ ప్రముఖులు నివాళులు అర్పించారు. అలాగే ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ మేనేజ్మెంట్ కమిటీ గోపాలరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. పాతతరం నాటి చాలా సీరియల్స్‌లో గోపాల్ రావు పాటించారు.

## సామాజిక ఇతివృత్తంతో దండోరా




ఆవకాయ బిర్యాని సినిమాతో హీరోయిన్‌గా పాపులర్ అయిన బిందు మాధవి చాలా రోజుల తర్వాత దండోరా అనే సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. అందం, అభినయం మిళితమైన తెలుగు అమ్మాయి బిందు మాధవి బర్త్ డే సందర్భంగా దండోరా సినిమా నుంచి ఆమె పోస్టర్ విడుదల చేశారు. దండోరా సినిమాలో శ్రీలత క్యారెక్టర్‌లో కనిపించనుంది. ఈ సినిమాకు మురళీ దర్శకత్వం వహిస్తున్నారు. సామాజిక సమస్యలను ఇతివృత్తంగా తీసుకుని ఈ సినిమాను రూపొందించారు. ఇతర పాత్రల్లో శివాజీ, నందు, రవికిషన్, రేఖా భోగారపు తదితరులు నటించారు.










Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com